ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 30, 2025 | సంపుటి - 21 | సంచిక 345 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బీఆర్ఎస్ అనాసక్తి

### ఎన్నికకు దూరంగా ఉండాలనేయోచనలో పార్టీ?



2

హైదరాబాద్, నినాదం:

ఉప రా ష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండిరటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం.

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

### ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్



న్యూఢిల్లీ, నినాదం:

జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. ▸▸తరువాయి2లో..





## ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

### సరూర్‌నగర్‌లో మరో భర్త హంతకురాలు



ఈ మధ్యకాలంలో ప్రియుడితో కలిసి భర్తలను హతమారుస్తున్న భార్యల కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా అలాంటి ఘటన మరోటి చోటుచేసుకుంది.

2

## ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

### ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్, నినాదం:

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పదోవ పట్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్రం ప్రతి నెలా రూ.7,000 కోట్ల రుణ వడ్డీ చెల్లిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తప్పడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

- కాళేశ్వరం, బీసీ రిజర్వేషన్లపై చర్చ
- ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్

హైదరాబాద్,ఆగస్ట్29(నినాదం):

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు.



## రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టం

### నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి



- జీఎస్టీ రేట్ రేషనలైజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్
- జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి
- రాష్ట్రాలు ఆదాయం దెబ్బతినకుండా చూడాలి
- కౌన్సిల్ భేటీలో పలువురు ఆర్థికమంత్రుల డిమాండ్

రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాల్రకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాలకు ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

న్యూఢిల్లీ, ఆగస్ట్29 (నినాదం):

రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తి తో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్టాన్రికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరపున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, ▸▸తరువాయి2లో..



## కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

### 1నుంచి ఆందోళన చేస్తామన్న రేషన్ డీలర్లు

2

హైదరాబాద్, నినాదం:

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు- గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు.



2

## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

- అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్
- విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష

పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు.



## జంటజలాశయాలకు పోటెత్తిన వరద

### గేట్లు ఎత్తడంతో మూసీలోకి భారీగా వరదనీరు

### పలు మార్గాల్లో రాకపోకలు నిలిపివేత

2

హైదరాబాద్, నినాదం:

తెలంగాణ రాష్ట్రంలో.. కురుస్తున్న వర్షా లకు నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్ 8 గేట్లు- ఎత్తి 4100 క్యూసెక్కుల నీటిని, హిమాయత్ సాగర్ 3 గేట్లు- ఎత్తి 2300 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేసినట్లు- అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో బాపుఘాట్, అత్తాపూర్, పురానాపూల్, చాదర్ఘాట్, మూసారంబాగ్ వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డుపై భారీగా వరద నీరు చేరింది.

- మూసీనదికి పెరిగిన వరద
- మంచిరేవ్ల వద్ద బ్రిడ్జిపై నుంచి ప్రవాహం
- ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేత

4

## విద్యుత్ కార్యాలయాల చుట్టూ రైతులు తిరగక్కర్లేదు

- డీడీ కట్టిన 60 రోజుల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్
- గత పాలనలో రూ.8 లక్షల కోట్లు అప్పులు
- వాటికి నెలకు రూ. 6500 వడ్డీలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు
- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 29(నినాదం):

కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సుడిగాలి పర్యటన చేశారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉదయం నుంచి సాయంత్రం దాకా విస్త తంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరగక్కర్లేదని, డీడీలు కడితే సరిపోతుందని, విద్యుత్ స్తంభాలు, వైర్లు మోయాల్సిన అవసరం లేదని పర్యాటక, సాంస్క తిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి క ష్ణారావు అన్నారు. డీ.డీ. కట్టిన 60 రోజుల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఇవ్వాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందని చెప్పారు. శుక్రవారం వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పానగల్, చిన్నంబావి మండలాల్లో మంత్రి జూపల్లి పలు అభివ ద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ▸▸తరువాయి2లో..

## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని, (నినాదం)

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో రావుల చెరువు కట్ట గణపతి హోమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో సీఎం అఫ్ ఆర్ ఎఫ్ కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు



11

## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

- వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన సుప్రీం.. కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు



2

లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు.

## తీరనున్న యూరియా కష్టాలు

2

### ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

**హైదరాబాద్, నినాదం:** యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయన్నారు.

## ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

### విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి

### ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో చంద్రబాబు





5

ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు- కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు.

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

### చంద్రయాన్ మిషన్ కోసం కలసి పరిశోధనలు

### ప్రధాని పర్యటన సందర్భంగా రెండు దేశాల అంగీకారం



2

న్యూఢిల్లీ, నినాదం:

అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు.

# సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

మొదటిపేజీ తరువాయి

2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జిల సీనియారిటీ-జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ-తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు- జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు- దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.

# నగరంలో జంటజలాశయాలకు పోటెత్తిన వరద

మొదటిపేజీ తరువాయి

దీంతో రోడ్డును అధికారులు మూసివేశారు. జియాగూడ పురానాపూల్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో పురానాపూల్ నుంచి హైకోర్టుకు వెళ్లే వాహనాలను కార్వాన్ నుంచి దారి మళ్లించారు. కాగా, మూసారాంబాగ్ బ్రిడ్జ్‌పై కూడా.. మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జిని మూసివేశారు. వరద ధాటికి బ్రిడ్జ్ పిల్లర్లు పూర్తిగా డ్యామేజ్ అయినట్లు- అధికారులు తెలుపుతున్నారు. అంబర్‌పేట్, దిల్‌షుక్‌నగర్ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మంచిరేవుల వద్ద కూడా మూసీ ఉధృతితో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసి వేశారు. దీంతో ఈ ప్రాంతంలో వహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

**న్యూఢిల్లీ, నినాదం:**

లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటీషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాలీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జె కె మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

# ప్రియుడితో కలసి భర్తను చంపిన భార్య

**హైదరాబద్, నినాదం:**

ఈ మధ్యకాలంలో ప్రియుడితో కలిసి భర్తలను హతమారుస్తున్న భార్యల కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా అలాంటి ఘటన మరోటి చోటుచేసుకుంది. కొందరు పెళ్లికి ముందు ప్రేమ వ్యవహారం కారణంగా భర్తలను హత్య చేస్తుంటే.. మరికొందరు పెళ్లి తర్వాత వివాహేత సంబంధం పెట్టుకొని భర్తలను కడతేరుస్తున్నారు. తాజాగా నగరంలోని సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇలాంటి దారుణమే చోటు-చేసుకుంది. కోదండరామ్‌నగర్‌లో ప్రియుడు హరీశ్‌తో కలిసి భార్య.. భర్తను చంపేసింది. నాగర్‌కర్నూల్‌కు చెందిన శేఖర్, చిట్టిలకు 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం వీరిద్దరు హైదరాబాద్.. సరూర్‌నగర్‌కు వలస వచ్చి జీవిస్తున్నారు. శేఖర్ ప్రైవేటు- డ్రైవర్ కాగా.. చిట్టి ఇళ్లలో పని చేసేది. తాజాగా భర్త శేఖర్ వివాహేతర సంబంధం గురించి చిట్టిని నిలదీయడంతో అతన్ని హత్య చేయాలని కుట్ర పన్నింది. అర్ధరాత్రి ప్రియుడు హరీశ్‌ని ఇంటికి పిలిపించి నిద్రలో ఉన్న భర్తను హత్య చేసింది. ఆ తర్వాత 100కు ఫోన్ చేసి నిద్రలోనే భర్త చనిపోయాడని భార్య చెప్పింది. అయితే పోలీసులకు భార్యపై అనుమానం రావడంతో తమదైన శైలిలో ప్రశ్నించారు. దీంతో విచారణలో భార్య చిట్టి నేరం అంగీకరించింది. దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న చిట్టి ప్రియుడు హరీశ్ గురించి పోలీసులు గాలిస్తున్నారు.

# జిల్లాలో వరదల్లో కృషి చేసిన సహాయక బృందాలు

775 మందిని కాపాడిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్‌లు

నిజామాబాద్ : భారీ వర్షాలతో పలుచోట్ల చిక్కుకు పోయిన వారిని రెండు ఎన్డీఆర్ఎఫ్, ఆరు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. జిల్లాలో 14 ఆపరేషన్లు నిర్వహించి 775 మందిని కాపాడాయి. రాజంపేట మండల కేంద్రానికి చెందిన ఇప్పకాయల వినయ్‌కుమార్(28) ఇంటి గోడ కూలి మృతిచెందారు. అతను గుండారంపల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. తన ఇంట్లోకి నీళ్లు రావడంతో.. రంధ్రం చేస్తుండగా గోడకూలి పైన పడటంతో అక్కడికక్కడే మృతిచెందారు. బీబీపేట జనగామ గ్రామానికి చెందిన కప్పెర రాజిరెడ్డి(60) బుధవారం సాయంత్రం ఎడ్లకట్టవాగులో గల్లంతయ్యారు. గురువారం ఆయన మృతదేహాన్ని ఎన్డీఆర్ఎఫ్ బృందం వెలికితీశారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలోని ఎడ్లకట్ట వాగులో ఓ వ్యక్తి గల్లంతయ్యారు. ఇదే వాగులో కారులో వెళ్తున్న తండ్రీకొడుకులు వరదలో చిక్కుకున్నారు. వారిని కాపాడటానికి ప్రయత్నిస్తుండగా మధ్యలోనే కొట్టుకుపోయారు. కొద్దిదూరం వెళ్లాక చెట్టును పట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. జిల్లావ్యాప్తంగా 50కి పైగా పశువులు మృత్యువాతపడ్డాయి. కుండపోత వర్షాలతో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా కేంద్రాల్లోని పలు కాలనీలు ముంపునకు గురయ్యాయిప్రధాన వాణిజ్య ప్రాంతమైన శివాజీచౌక్‌లో భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలను పోలీసులు దారిమళ్లించారు.

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు



మొదటిపేజీ తరువాయి

ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని..

కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యారంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు-బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు- విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అసెంబ్లీ

శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- ఛైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

# విద్యుత్ కార్యాలయాల చుట్టూ రైతులు తిరగక్కర్లేదు



మొదటిపేజీ తరువాయి

పానగల్ మండలం దావాజిపల్లి గ్రామంలో రూ. 1.96 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. అదేవిధంగా చిన్నంబావి మండలం అయ్యవారి పల్లి గ్రామ పరిధిలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ను శంఖుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ సైతం చేశారు. అయ్యవారి పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 23 మంది మహిళా లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సి.యం. రిలీఫ్ ఫండ్ చెక్కులను సైతం అందజేసారు. అర్హులైనప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోతే వారికి ప్రత్యేకంగా ఇండ్లు కేటాయిస్తామని భరోసానిచ్చారు వ్యవసాయ బోరు బావికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ శాఖ ద్వారా ట్రాన్స్ఫార్మర్, సరిపడ విద్యుత్ స్తంభాలు, కాసారాలు, ఇతర సామాగ్రిని కాంట్రాక్టర్లకు ఇచ్చి పని చేసినందుకు డబ్బులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని కానీ క్షేత్ర స్థాయిలో చూస్తే రైతు స్తంభాలు, వైర్లు, ఇతర పనిముట్లు కొని స్తంబాలు సైతం మోస్తున్నారని అన్నారు. ఇక నుండి ఇలా జరగడానికి వీల్లేదని రైతు డి.డి కట్టి దరఖాస్తు చేసుకుంటే నిర్ణిత గడువు 60 రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ బిగించి కనెక్షన్ ఇచ్చే బాధ్యత విద్యుత్ శాఖదే అని కరాఖండిగా తేల్చిచెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే మంజూరు చేయాలని ,అనర్హులకు ఇండ్లను మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభిని ఆదేశించారు. ఇల్లు కట్టుకోలేని నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల నుండి బ్యాంకు రుణం ఇప్పించి బిల్లు పాస్ అయ్యాక తిరిగి వాటిని చెల్లించే విధంగా చూస్తామని చెప్పారు. దావాజిపల్లి నుండి పుల్గర్ చర్ల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 37 కోట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, కాల్వలు తెగిపోవడం కానీ, పంటనష్టం జరిగినట్లైతే.. అధికారులతో సమీక్ష నిర్వహించి, క్షేత్రస్థాయిలో నివేదిక తెప్పించుకుని, సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. గత పదేండ్ల పాలనలో రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేశారని, వాటికి నెలకు రూ. 6500 వడ్డీలు కడుతున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, పేదలకు సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు రూ. 500 బోనస్, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఆలయ అభివ ద్ధి పనులకు శంకుస్థాపన, వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ మల్టి కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి మంత్రి జూపల్లి క ష్ణారావు శంకుస్థాపన చేశారు.ముందు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ... తాను పుట్టి పెరిగిన ఊరికి మంచి వైభవం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో పెద్దదగడ గ్రామ పంచాయతీలోని శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ. ఒక కోటి, మల్టీ కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి రూ. 3.00 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. నెలరోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి ఆరు నెలల్లో ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్లు బాగు చేయించడం, డబుల్ రోడ్లు వేయడానికి రూ.200 కోట్లు మంజూరు చేశామని, అందులో భాగంగా చిన్నంబావి మండలంలో సైతం అన్ని రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు చేయిస్తామని వివరించారు. శుక్రవారం వనపర్తి జిల్లా పానగల్, చిన్నంబావి మండలాల పర్యటన సందర్భంగా మధ్యాహ్నం చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. వర్షం పడిన ప్రతిసారీ పాఠశాల భవనం కురుస్తుందని, భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్తగా మంజూరు అయి నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా మంత్రి దష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాల నిర్మాణానికి రూ.96 లక్షలు మంజూరు చేస్తే గత నాలుగు సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టును వెంటనే రద్దు చేసి కొత్తగా టెండర్ పిలవాలని పంచాయతీ రాజ్ ఎస్. ఈ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఇప్పటికే మంజూరు అయిన రూ.96 లక్షల నిధులను అదనంగా మరో రూ. 50 లక్షలు ఇప్పుడే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో కలెక్టర్ ఆదర్శ్ సురభి, డి.సి.సి.బి ఛైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖరం, డి. ఈ శ్రీనివాసులు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జల్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, తహసిల్దార్ లు సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ గోవింద రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం కొండూర్ గ్రామంలో రూ. 2.70 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, ఇందిరమ్మ ఇండ్లు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి, కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి జూపల్లి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా కోడేరు మండలం యేతం ఎక్స రోడ్డులో కల్వకోలె నుండి మైలారం వరకు %ాబౌణ% రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

# ఆర్థిక పరిస్థితిపై తప్పుదోవ పట్టిస్తున్న ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

అయితే, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ వాదన తప్పు అని తేల్చిందని స్పష్టం చేశారు. వాస్తవానికి, గత నాలుగు నెలల్లో సగటు- నెలవారీ వడ్డీ చెల్లింపు కేవలం రూ.2,300 కోట్లు- మాత్రమేనని (4 నెలల్లో రూ.9,355 కోట్లు-) పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్ర రుణభారాన్ని ఎక్కువ చేసి చూపిస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే ఈ దుష్ప్రచారాన్ని వెంటనే ఆపాలని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రజల జీవనం స్తంభించిపోయిందని కెటిఆర్ అన్నారు. ఈ వర్షాల వల్ల పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని, ప్రజలు సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా, విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రూ.3,50,000 కోట్ల 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1,50,000 కోట్ల మూసీ సుందరీకరణ, రూ. 225 కోట్ల హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్ అండ్ కో దృష్టి పెట్టిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా వ్యవహరిస్తుందని, ఇది ప్రజా పాలన కాదని ట్వీట్ చేశారు. కష్టాలను అధిగమించి మనకు స్ఫూర్తినిచ్చిన అద్భుతమైన క్రీడాకారులను మనం గౌరవించుకోవాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్ చంద్ జయంతిని గుర్తు చేసుకుంటూ కెటిఆర్ టీ-`వట్ చేశారు. ఆటలు మనకు సహకారం, పోరాట స్ఫూర్తిని నేర్పిస్తాయని అన్నారు. 'మనం కిందపడితే అది ముఖ్యం కాదు, మళ్లీ ఎలా పైకి లేచామన్నదే ముఖ్యం' అని పేర్కొన్నారు.

# జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి

రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్-5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలాఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడిరచారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

# తీరనున్న యూరియా కష్టాలు

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, ధామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు.

# రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టం

మొదటిపేజీ తరువాయి

కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్,ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

**జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి**

కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ.1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు-నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ-కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి. సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయంప్రతిపత్తికూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జిఎస్‌టి ఆదాయంలో 15-20శాతం నష్టపోతున్నట్లు-అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయనష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు. జిఎస్‌టి అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11శాతానికి తగ్గింది. జిఎస్‌టి రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు- 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేటు నిర్మాణ సవరణకు తాము అంగీకరి స్తున్నామని, అయితే రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్యమంత్రి రాజేష్ ధర్మాని పేర్కొన్నారు. రేటు- నిర్మాణ సవరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా, లాభాలను గుర్తించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పంజాబ్ ఆర్థికమంత్రి హర్పాల్ సింగ్ చీమ డిమాండ్ చేశారు.





# కాంగ్రెస్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

**మహిళా సాధికారతకు మహిళా సంఘాల్లో చేరాలి**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి, (నినాదం):** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యమని, గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 234 లక్షలతో సీసీ రోడ్ల పనులు, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులు చేపట్టడం జరుగు తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చెక్ డ్యాముల నిర్మాణ పనులతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా పశువులకు మీరు లభ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలందరూ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా నిలుస్తూ 60 సంవత్సరాలు దాటిన మహిళలు సైతం సంఘాలలో చేరడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ గ్రూపుల అందరికీ ప్రభుత్వం వడ్డీ రుణాలను చెల్లించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేసుకుంటున్న నిరుపేదలకు స్త్రీ శక్తి ద్వారా లక్ష రూపాయల రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వివరించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాను పుట్టి పెరిగిన ఊరికి మంచి వైభవం తీసుకొస్తా

**రాష్ట్ర ఆబ్కారీ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం) :** తాను పుట్టి పెరిగిన ఊరికి మంచి వైభవం తీసుకోస్తానని, ఆ ఉద్దేశ్యంతోనే పెద్ద దగడ గ్రామ పంచాయతీలోని పురాతన దేవాలయం శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ.1కోటి, మల్టీలేవల్ కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మంత్రి వనపర్తి జిల్లా పానగల్, చిన్నంబావి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వంత గ్రామం అయిన పెద్ద దగడలో పురాతన రాజుల కాలం నాటి శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ అభివృద్ధికి రూ.4 కోట్లు మంజూరు చేసిన ఉత్తర్వు కాపీలను దేవాలయ కమిటీకి అప్పగించారు. గ్రామంలో వివాహాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు మల్టీలేవల్ కల్చరల్ ఆడిటోరియం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నెలరోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి ఆరు నెలల్లో ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్లు బాగు చేయించడం, డబుల్ రోడ్లు వేయడానికి రూ.200 కోట్లు మంజూరు చేయించుకోవడం జరిగిందని, అందులో భాగంగ చిన్నంబావి మండలంలో అన్ని రోడ్లు వేయించడం జరుగుతుందని తెలియజేశారు. అంతకు ముందు మంత్రి స్వామి వారిని దర్శించుకోగా దేవాలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు రాని వారికి ప్రత్యేకంగా అదనంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించుకొని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు


## సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

CIN NO. L18100TG2007PLC053831

రిజిస్టర్డ్ ఆఫీస్: 1వ అంతస్తు, సూర్యటవర్స్, 105, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్ టిజి 500 003 కార్పొరేట్ ఆఫీస్: ఎ-101, కన్నా అపార్ట్‌మెంట్, 128, చావోని, కటోల్ రోడ్, నాగ్‌పూర్ 440 013, మహారాష్ట్ర ఫోన్ నంబర్: 040 27813360, 0712-2591072 ఇ-మెయిల్: samba.ngp@gmail.com, వెబ్‌సైట్: www.suryaamba.com

**18వ వార్షిక సాధారణ సమావేశం, ఇ-ఓటింగ్ మరియు బుక్ క్లోజర్ నోటీసు**

సూర్యంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల పద్దెనిమిదవ (18వ) వార్షిక సాధారణ సమావేశం ('AGM') సెప్టెంబర్ 20, 2025 శనివారం మధ్యాహ్నం 12 గంటలకు (IST) వీడియో కాన్ఫరెన్సింగ్ ("VC") సౌకర్యం / ఇతర ఆడియో విజువల్ విధానాలు ('OAVM') ద్వారా మాత్రమే జరగనుందని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. కంపెనీల చట్టం, 2013 ("చట్టం") నియమాల యొక్క వర్తించే అన్ని నిబంధనలకు మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 ("SEBI లిస్టింగ్ రెగ్యులేషన్స్") ఏప్రిల్ 08, 2020 నాటి సర్క్యులర్ నంబర్ 14/2020, ఏప్రిల్ నాటి సర్క్యులర్ నంబర్ 17/2020తో చదవబడిన అన్ని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ యొక్క 18వ AGMని సమావేశపరిచే నోటీసులో పేర్కొన్న విధంగా వ్యాపార(లు) లావాదేవీలు జరపడానికి 13, 2020 తర్వాత మే 05, 2020 నాటి సర్క్యులర్ నెం. 20/2020, జనవరి 13, 2021 నాటి సర్క్యులర్ నెం. 02/2021, మే 05, 2022 నాటి సర్క్యులర్ నెం. 02/2022, డిసెంబర్ 28, 2022 నాటి సర్క్యులర్ నెం. 10/2022, సెప్టెంబర్ 25, 2023 నాటి సర్క్యులర్ నెం. 9/2023 మరియు సెప్టెంబర్ 19,2024 నాటి సర్క్యులర్ నెం. 9/2024 మరియు కాలానుగుణంగా జారీ చేయబడిన అన్ని ఇతర సంబంధిత సర్క్యులర్లు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("MCA") వారిచే జారీ చేసిన ఇతర వర్తించే సర్క్యులర్లు మరియు జనవరి 5, 2023 నాటి సర్క్యులర్ నెం. SEBI/HO/PoD-2/P/CIR/2023/4 మరియు అక్టోబర్ 7, 2023 తేదీల సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సమిష్టిగా "సంబంధిత సర్క్యులర్లు" అని పిలుస్తారు) జారీ చేసిన అక్టోబర్ 3, 2024 నాటి సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133 ప్రకారం, 18వ AGMవేదికకు సభ్యుల భౌతిక హాజరు అవసరం లేదు మరియు సాధారణ సమావేశం VC లేదా OAVM ద్వారా నిర్వహించబడుతుంది. అందువల్ల, సభ్యులు VC/OAVM ద్వారా తదుపరి 18వ AGMకి హాజరు కావచ్చును మరియు పాల్గొనవచ్చు. సమావేశం జరిగే వేదిక "మొదటి అంతస్తు, సూర్య టవర్స్, 105, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ -500003" వద్ద ఉన్న కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంగా పరిగణించబడుతుంది. AGM నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ అంటే www.suryaamba.com లో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అంటే BSE లిమిటెడ్: www.bseindia.com లో మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ NSDL వెబ్‌సైట్ www.evoting.nsdl.com.లో కూడా అందుబాటులో ఉంటాయి.

**రిమోట్ ఇ-ఓటింగ్:**

కంపెనీ తన సభ్యులకు AGMలో లావాదేవీలు జరపాల్సిన వ్యాపారానికి సంబంధించి AGM ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని మరియు AGM సమయంలో ఓటు వేసే సౌకర్యాన్ని అందిస్తోంది మరియు ఈ ప్రయోజనం కొరకు ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా ఓటింగ్‌ను సులభతరం చేయడానికి కంపెనీ NSDLని నియమించింది. రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు వివరణాత్మక సూచనలు AGM నోటీసులో ఇవ్వబడ్డాయి. సభ్యులు ఈ క్రింది వాటిని గమనించాలని కోరబడుతున్నారు.

ఎ. రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం కింది కాలంలో అందుబాటులో ఉంటుంది:

| | |
|---|---|
| రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం: | బుధవారం, సెప్టెంబర్ 17, 2025 ఉదయం 09.00 గంటల నుండి (IST) |
| రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు: | శుక్రవారం, సెప్టెంబర్ 19, 2025 సా.05.00 గం.ల వరకు (IST) |

ఆ తర్వాత NSDL ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్‌ను ఓటు వేయడానికి నిలిపివేస్తుంది మరియు ఆ తేదీ మరియు సమయం దాటి సభ్యులు ఎలక్ట్రానిక్‌గా ఓటు వేయడానికి అనుమతించబడరు.

బి. AGM కి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు కూడా సమావేశానికి హాజరు కావచ్చు కానీ వారు మళ్ళీ ఓటు వేయడానికి అర్హులు కారు. ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా లేదా AGM లో ఓటు వేయడానికి సభ్యుల అర్హతను నిర్ణయించడానికి కటాఫ్ తేదీ శుక్రవారం, సెప్టెంబర్ 12, 2025. కటాఫ్ తేదీ నాటికి సభ్యుడు కాని వ్యక్తి ఈ నోటీసును సమాచార ప్రయోజనాల కొరకు మాత్రమే పరిగణించవలెను.

సి. కంపెనీ వాటాలను పొంది, నోటీసు పంపిన తర్వాత కంపెనీ సభ్యుడిగా మారి, కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగి ఉన్న ఏ వ్యక్తి అయినా, evoting@nsdl.co.in కి అభ్యర్థన పంపడం ద్వారా లేదా NSDL అందించిన టోల్ ఫ్రీ నంబర్ 1800-222-990లో రిమోట్ ఇ-ఓటింగ్ కోసం లాగిన్-ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.

**ఈ-మెయిల్ చిరునామాల నమోదు & బ్యాంక్ ఖాతా వివరాల నవీకరణ:** తమ ఈ-మెయిల్ చిరునామాలను ఇంకా నమోదు చేసుకోని సభ్యులు, సెప్టెంబర్ 12, 2025 శుక్రవారం సాయంత్రం 5:00 గంటలకు (IST) ముందు, AGM మరియు వార్షిక నివేదిక 2024-25 ఎలక్ట్రానిక్ నోటీసును స్వీకరించడానికి మరియు రిమోట్ ఈ-ఓటింగ్ కోసం లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను స్వీకరించడానికి మరియు డివిడెండ్‌లను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలలో స్వీకరించడానికి వారి బ్యాంక్ ఖాతా వివరాలను నవీకరించడానికి క్రింద పేర్కొన్న ప్రక్రియను అనుసరించాలని కోరబడుతున్నారు.

**భౌతిక వాటాలు కలిగి ఉన్న:**

కంపెనీ రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు, KFin టెక్నాలజీస్ లిమిటెడ్‌కు einward.ris@kfintech.com / raghu.veedha@kfintech.com ద్వారా cs@suryaamba.com కు కాపీ గుర్తుతో అభ్యర్థన పంపండి, దీనికి ఫోలియో నంబర్, వాటాదారుడి పేరు, షేర్ సర్టిఫికేట్ స్కాన్ చేసిన కాపీ (ముందు మరియు వెనుక), పాన్ (స్వీయ-ధృవీకరించబడిన పాన్ కార్డ్ స్కాన్ చేసిన కాపీ), ఆధార్ (ఆధార్ కార్డ్ స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ) అందించాలి.

బ్యాంక్ ఖాతా వివరాలను నవీకరించేటప్పుడు ఈ క్రింది అదనపు వివరాలను అందించాలి:

ఎ) మీరు డివిడెండ్ పొందాలనుకుంటున్న బ్యాంక్ పేరు మరియు బ్రాంచ్,

బి) బ్యాంక్ ఖాతా రకం,

సి) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ అమలు తర్వాత వారి బ్యాంకులు కేటాయించిన బ్యాంక్ ఖాతా నంబర్

డి) 9 అంకెల MICR కోడ్ నంబర్, మరియు

ఇ) 11 అంకెల IFSC కోడ్ మొదటి వాటాదారుడి పేరును కలిగి ఉన్న రద్దు చేయబడిన చెక్కు యొక్క స్కాన్ చేసిన కాపీ

**డీమ్యాట్ కలిగి ఉన్న:**

మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ (DP) ని సంప్రదించి, మీ DP సూచించిన ప్రక్రియ ప్రకారం మీ ఇమెయిల్ చిరునామా మరియు బ్యాంక్ ఖాతా వివరాలను మీ డీమ్యాట్ ఖాతాలో నమోదు చేసుకోండి.

రిమోట్ ఇ-ఓటింగ్/ఇ-ఏజిఎంకు సంబంధించిన ఏవైనా ప్రశ్నలు / ఫిర్యాదుల విషయంలో, మీరు www.evoting.nsdl.com లోని 'డౌన్‌లోడ్‌లు' సెక్షన్‌లో అందుబాటులో ఉన్న సభ్యుల కొరకు తరచుగా అడిగే ప్రశ్నలు మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను చూడవచ్చును లేదా evoting@nsdl.co.in లేదా టోల్ ఫ్రీ నంబర్: 1800-222-990 వద్ద సంప్రదించవచ్చును.

**బుక్ క్లోజర్ మరియు డివిడెండ్:**

కంపెనీ సభ్యుల రిజిస్టర్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకాలు సెప్టెంబర్ 13, 2025 శనివారం నుండి సెప్టెంబర్ 20, 2025 శనివారం వరకు మూసివేయబడతాయి, AGM మరియు డివిడెండ్ ప్రయోజనం కొరకు రెండు రోజులుతో కలుపుకొని.

సూర్యంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరఫున
సం/-
వీరేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00013314)

తేదీ : 29.08.2025
ప్రదేశం: సికింద్రాబాద్



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.
జోనల్ కార్యాలయ చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ తేది: 30.11.2022న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారులు/చట్టబద్ధవారసుల పేరు | ఎన్‌పిఎ తేది: | డిమాండ్ నోటీసు తేది: |
|---|---|---|
| (1) **రామసహాయం మాధవి రెడ్డి, భర్త: రామసహాయం జయంత్ రెడ్డి,** వయస్సు: 58 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 1-117, పాలైర్, మెయిన్ రోడ్, కూసుమంచి (మం॥), పాలైర్, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507157 ....**రుణగ్రహీత నెం. 1. (2) ఆర్. శ్రీ రంగనాథ్ రెడ్డి, తండ్రి: ఆర్. జయంత్ రెడ్డి,** వయస్సు: 36 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 1-117, పాలైర్, మెయిన్ రోడ్, కూసుమంచి (మం॥), పాలైర్, ఖమ్మం (జిల్లా), పిన్ కోడ్: 507157, సెల్ నెం. 7893039970 ...**సహ-రుణగ్రహీత/ హామీదారు నెం. 1. (3) దండుగుల మల్లేష్, తండ్రి: నర్సయ్య,** వయస్సు: 23 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 3-83/8, పాలైర్, ఖమ్మం (జిల్లా), పిన్‌కోడ్: 507157, సెల్ నెం: 9652702107 ....**సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 2.** | 09.03.2025 | 07.08.2025 |
| | రావలసిన బకాయి మొత్తం రూ. 45,21,723/- | రుణము మొత్తం రూ. 25,00,000/- |

**KHMAMTF2407010003 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: డాక్యుమెంట్ నెం. 3401/2024తో రామసహాయం మాధవి రెడ్డి,** ఎస్ఆర్ఓ కూసుమంచి & ఖమ్మం జిల్లా, కూసుమంచి మం॥, పాలైర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 2ఎఎ1/2లో 2350.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 1964.83 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఎసి షీట్ రూఫ్ ఇంటి నిర్మాణం ఫ్లింత్ ఏరియా 363.00 చ॥అ॥లు, ఎలక్ట్రికల్ మరియు శానిటరీ మరియు అన్ని ఫిక్చర్లు కలుపుకొని గల ఖాళీ స్థలం ఇంటి నెం. 1-117 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25 గ్రామపంచాయతీ రోడ్డు, **పడమర:** ఖమ్మం నుండి సూర్యాపేట ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం:** రామసహాయం జయంత్ రెడ్డి యొక్క ఇల్లు మరియు ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** బండారు శ్రీహరి & యుగేంధర్‌ల యొక్క ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 29.08.2025,
ప్రదేశం: ఖమ్మం

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.
జోనల్ కార్యాలయ చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ తేది: 30.11.2022న శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారులు/చట్టబద్ధవారసుల పేరు | ఎన్‌పిఎ తేది: | డిమాండ్ నోటీసు తేది: |
|---|---|---|
| (1) **వనమ వెంకటేశ్వర రావ్, తండ్రి: నాగేశ్వరరావు,** వయస్సు: 39 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 5-26, తుమ్మూరి రామారావు వీధి, సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా), పిన్ కోడ్: 507303, సెల్ నెం. 96669666850 ....**రుణగ్రహీత నెం. 1. (2) వనమ వెంకట నాగసాయి దుర్గా భవాని, భర్త: వెంకటేశ్వర రావ్,** వయస్సు: 28 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 5-26, తుమ్మూరి రామారావు వీధి, సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా), పిన్ కోడ్: 507303 ....**సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 1. (3) వనమ రాజ్య లక్ష్మి, భర్త: నాగేశ్వర రావ్,** వయస్సు: 61 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 5-26, తుమ్మూరి రామారావు వీధి, సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా), పిన్ కోడ్: 507303 ...**సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 2. (4) రాతికంటి రమేష్, తండ్రి: కృష్ణమూర్తి,** వయస్సు: 56 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 2-37, కాకర్లపల్లి రోడ్డు, సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, పిన్ కోడ్: 507303 ....**సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 3.** | 09.03.2025 | 07.08.2025 |
| | రావలసిన బకాయి మొత్తం రూ. 34,37,115/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**STPLITF2405290007 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: డాక్యుమెంట్ నెం. 1002/2024తో వనమ రాజ్యలక్ష్మి,** ఎస్ఆర్ఓ సత్తుపల్లి, ఖమ్మం జిల్లా, సత్తుపల్లి టౌన్ & మం॥ వద్ద సర్వే నెం. 148/ఆర్‌యులో 213.00 చ॥గ॥లు దానికి సమానమైన 178.09 చ॥మీ॥ల విస్తీర్ణములో ఎసిసి షీట్ రూఫ్ నిర్మాణం ఫ్లింత్ ఏరియా: 609 చ॥అ॥లు, ఎసిసి రూఫ్ టాయిలెట్ల నిర్మాణం ఫ్లింత్ ఏరియా: 42.00 చ॥అ॥లు, ఎలక్ట్రికల్ కనెక్షన్ నెం. 01005, వాటర్ ట్యాప్, ఎలక్ట్రికల్ ఫిట్టింగులు మరియు అన్ని ఫిక్చర్లు కలుపుకొని ఖాళీ స్థలం ఇంటి నెం. 5-25 (అసెస్‌మెంట్ నెం. 1129004421) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇబ్రహీం ఇల్లు & రోడ్డు, 54.9 అడుగులు, **పడమర:** వెలిశాల జామాలయ్య ఇల్లు, 57.6 అడుగులు, **ఉత్తరం:** సుగుణ ఇల్లు, 34.6 అడుగులు, **దక్షిణం:** పసుమర్తి శ్రీనివాస రావ్ ఇల్లు, 34 అడుగులు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 29.08.2025,
ప్రదేశం: ఖమ్మం

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## HDB FINANCIAL SERVICES హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**వేలం అమ్మకం ప్రకటన మరియు ఇ.-వేలం అమ్మకం ప్రకటన**

**(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకముకు) (SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడే రూల్ 8(6) క్రింద)**

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ తెలిపిన రుణ ఖాతాలో బకాయిలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఎలా ఉన్నది అది అలా"** ప్రాతిపదికన దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

**దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) న్యూ జ్యోతి చికెన్ సెంటర్,** ఇంటి నెం. 5-5-507, అనంత రెడ్డి కాంప్లెక్స్, అభ్యుదయ నగర్, చింతల్కుంట, సరూర్‌నగర్, హైదరాబాద్-500074, తెలంగాణ, **2) న్యూ జ్యోతి చికెన్ సెంటర్,** ఫ్లాట్ నెం. 202, 2వ అంతస్తు, శ్రీ రామ టవర్స్, డోర్ నెం. 8-12-96/ఎస్/435 & 451/ఎస్ఆర్‌టి/202, ప్లాట్ నెం. 435 & 451 పడమటి భాగము, సర్వే నెం. 60, హైదరాబాద్-500074, **3. హరి ప్రసాద్ గారాలపాటి,** ప్లాట్ నెం. 435 మరియు 451 ఇడబ్ల్యుపి, ఎఫ్ నెం. 202, 2వ అంతస్తు, శ్రీరమణ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్-500079, తెలంగాణ, **4. గారాలపాటి అనురాధ,** ప్లాట్ నెం. 435 మరియు 451 ఇడబ్ల్యుపి, ఎఫ్ నెం. 202, 2వ అంతస్తు, శ్రీరమణ కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్-500079. **రుణ ఖాతా నెం. 53186313, మొత్తం రావలసిన బకాయి: 12.02.2025 నాటికి రూ. 70,11,847/-** (రూపాయలు డెబ్బై లక్షల పదకొండు వేల ఎనిమిది వందల నలభై ఏడు మాత్రమే) తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/పూర్తి చెల్లింపు తేదీ వరకు వ్యయాలతో కలిపి.

**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: --- లేవు.**

**స్థిరాస్తుల వివరాలు: సెక్యూరిటీల షెడ్యూలు 1:** సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎల్‌బి నగర్ వద్ద రిజిస్ట్రేషన్, ఎల్‌బి నగర్ సర్కిల్, జిహెచ్‌ఎంసి క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, ఖర్మన్‌ఘాట్ గ్రా॥, శ్రీ రమణ కాలనీ వద్ద బ్లాక్ నెం. 3, వార్డు నెం. 8 క్రింద, సర్వే నెం. 60లోని ప్లాట్ నెం. 435 మరియు 451 పడమటి భాగములో మొత్తం భూమి విస్తీర్ణము 475 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 397.15 చ॥మీ॥లలో 47.5 చ॥గ॥లు లేదా 39.71 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటాతోపాటు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌లతో కలుపుకొని) 1500 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన శ్రీ రామ టవర్స్‌లోని 2వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 202 గల మున్సిపల్ డోర్ నెం. 8-12-96/ఎస్/435 మరియు 451/ఎస్ఆర్‌టి/202 (పిటిఐ నెం. 045502350) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెంలు. 436 మరియు 450, దక్షిణం: ఫ్లాట్ నెంలు. 434 మరియు 452, తూర్పు: ఫ్లాట్ నెంలు. 451 తూర్పు భాగము, పడమర: 40' వెడల్పు రోడ్డు.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేది & సమయం | బయానా ఆఖరి తేది & సమయం |
|---|---|---|---|---|
| రూ. 78,56,250/- | రూ. 7,85,625/- | రూ. 1,00,000/- | 07/10/2025న ఉ. 11.00 గం॥ల నుండి మ. 12.00 గం॥ల వరకు | 06/10/2025న సా. 06.00 గం॥ల వరకు |

**టెండరు-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు**

1. వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో "ఆన్‌లైన్" ఇ-వేలం బిడ్డింగ్ ఉంటుంది.
2. ఆసక్తి గల పాటదారులు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www.bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్" పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయవలసిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https//www.bankeauctions.com నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం.
3. ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను** సంప్రదించవచ్చును.
4. కాగోరు పాటదారులు వేలం కోసం స్వయంగా హాజరై, స్వయంగా పాల్గొని అతను/ఆమె తానకు తానే/ఆమెకు ఆమె బిడ్డింగ్ చేస్తామని వ్రాత పూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు.
5. కాగోరు పాటదారులు టెండరు ఫారాలను మేనేజర్, **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, వేలం ప్రదేశం: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016** నుంచి టెండరు ఫారాలను పొందవచ్చును.
6. కాగోరు పాటదారులు తమ బిడ్లను సీల్డ్ ఎన్వలప్‌లలో నిర్ణీత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్డ్ ఆఫీసర్ **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు** రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్"** పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన **06.10.2025న లేదా ఆలోగా సా. 06.00** గం॥ల వరకు దాఖలు చేయాలి.
7. ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు **మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, అధీకృత అధికారి, ఎ. నర్సింగ్ రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. ఆస్తి/లు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏముందో అదే" పద్ధతి మీద విక్రయించబడుతుంది.**
8. సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన **07.10.2025న ఉ. 11.00 గం॥లకు** తెరవబడతాయి. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం హెచ్చుపాట పాడే వ్యక్తికి ఇవ్వబడుతుంది. అమ్మకం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ధృవీకరణకు లోబడి ఉంటుంది.
9. విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించి కాకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. కృతార్థుడైన పాటదారు పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి కృతార్థుడైన పాటదారు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు.
10. అమ్మకం సర్టిఫికేట్ నిర్ణీత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది.
11. విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వేయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి.
12. విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి.
13. అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందసు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 30.08.2025
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్


# టీవీఆర్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం సుభాష్ నగర్ డివిజన్ లోని టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో " జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టి వి ఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ ఎస్ ఆర్ నాయక్ నగర్ లలో నిర్వహిం చారు. ప్రముఖ హాకీ మాంత్రికుడు గా పేరొందిన "మేజర్ ధ్యాన్ చంద్ " జన్మదినం రోజున జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాను సారం నాటి నుండి ఆనవాయితీగా ఆయన జన్మదినం రోజున జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఆనవాయితీగా జరుపుకుం టున్నాం. భారతదేశానికి మూడుసార్లు బంగారు పథకాలను సాధించిన ఘనత మన హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ దే అంటు టివిఆర్ మోడల్ హై స్కూల్ సత్యవాణి విద్యా నికేతన్ పాఠశాలల స్కూల్ క్యాబినెట్ , ప్రిఫెక్ట్ టీం, 8వ, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. స్పోర్ట్స్ మెన్ ప్రత్యేకతను చరిత్రలో నిలిచిపోయిన స్పోర్ట్స్, అథ్లెటిక్ విభాగాలలో భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన వారిని స్మరిస్తూ నినాదాలు చేస్తూ వాడవాడలు హోరెత్తాయి. భారత దేశ ఔన్నత్యాన్ని చాటే క్రీడాకారుల జీవితాలను స్థానిక ప్రజానీకానికి, యువతకు, నేతలకు తెలియచేలా చేయడమే ఈ ర్యాలీ ప్రత్యేకతగా పలువురు క్రీడాభిమానులు పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం వేడుకల్లో భాగంగా నినాదాలు ఇస్తూ క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహించి పాఠశాలల్లో క్రీడాజ్యోతిని వెలిగించి " స్పోర్ట్స్ ఫ్లాగ్"ఎగరవేశారు. ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూ స్పోర్ట్స్, అథ్లెటిక్ లలో దేశ గొప్పతనాన్ని ప్రపంచ నలుదిశలా చాటే మేజర్ ధ్యాన్చంద్ లాంటి గొప్ప క్రీడాకారులను స్మరించుకోవడం, చరిత్రను తెలుసుకోవడం, యువత కు, విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కీర్తి రెడ్డి జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ జయరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ద్వితీయ ఆవిర్భావ వేడుకలు






**హైదరాబాద్, ఆగస్టు 29 (నినాదం) :** ఉస్మానియా విశ్వవిద్యాలయ వేదికగా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ రెండో ఆవిర్భావ దినోత్సవం జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటు వంటి తెలంగాణ ఎడ్యుకేషన్ మేంబర్ చారకొండ వెంకటేష్, చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చెందర్ రెడ్డి, స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి, కో చైర్మన్ కాటం సునీల్ అడ్వైజర్ ప్రొఫెసర్ రాజే ష అంత ర్జాతీయ టైక్వాండో క్రీడాకారుడు రాష్ట్ర ఒలం పిక్ సంఘ కన్వీనర్ బాబూలాల్, స్పోర్ట్స్ స్టూడెంట్ ప్రెసి డెంట్ శగంటి రాజేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నాగ రాజు గౌడ్ , జనరల్ సెక్రెటరీ శలికంటి వినోద్ ,స్పోక్స్ పర్సన్ జుక్కుల వెంకటేష్ యాదవ్, హైదరాబాద్ ప్రెసి డెంట్ అన్వేష్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసి డెంట్ మీసాల రాజు, ట్రెజరర్ వెంకటేష్, ఉమె న్ వింగ్ అధ్యక్షురాలు మనస్విని యాదవ్, ఫిసికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ విద్యార్థులు క్రీడా కారులు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చారకొండ వెంకటేష్ విద్యా కమిషనర్ మెంబర్, జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్ద పీట వేస్తుందని, ప్రతి పాఠశాలలో క్రీడా పాలసీని తూచా తప్పకుండా అమలు చేస్తారని, క్రీడలకు పెద్దపీటవేస్తా మని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి వ్యాయామ ఉపాధ్యాయ ఖాళీలను గురించి ఇప్పటికే తెలంగాణ ఎడ్యుకేషన్ కమిటీ తరపున సమాచారం ఇచ్చామని, రాబోయే రోజుల్లో క్రీడాకారులకి క్రీడాకారులు తయారు చేసే వ్యాయామ ఉపాధ్యాయులకు పెద్దపీట వేసే విధంగా నిర్ణయాలు ఆచరణాత్మకంలో ఉంటాయన్నారు. స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఒక ప్రతిష్టాత్మక ఫెడరేషన్ అని ఈ భారత దేశ చరిత్రలోనే క్రీడాకారుల హక్కుల కోసం క్రీడా రిజర్వేషన్ల కోసం ఒక క్రీడా సాంస్కృతిక ఉద్యమాన్ని చేస్తుందని స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ యొక్క కార్యక్రమాలు చాలా స్ఫూర్తిదాయకమైనవని కొనియాడారు. చామల ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ వచ్చేనెల ఉప్పల్ స్టేడియం లో నిర్వహించే చారిటీ క్రికెట్ టోర్నమెంట్లో తెలంగాణలో జాతీయ అంతర్జాతీయ పేద క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించి స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ కి ఎప్పుడు మద్దతు లభిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి , స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ యొక్క వెబ్సైట్ మరియు మ్యాగజైన్ ని ఆవిష్కరించారు

# జలదిగ్భంద ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం) :** ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద తాకిడికి గురైన ప్రాంతాలలో సహాయక చర్యలను ముమ్మరం చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ కారణంగా జల దిగ్బంధంలో చిక్కుకున్న కొప్పర్గ - హంగర్గ, సాలూర - ఖాజాపూర్ గ్రామాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వరద తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపునకు గురైన గ్రామాల ప్రజలను బోట్ లు, ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో పునరావాస శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస శిబిరాలలో ఆశ్రయం ఉంటున్న వారికి భోజనం, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని, ముంపు గ్రామాలలో ఎవరు కూడా చిక్కుబడిపోకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది అందరూ వరద బాధితులకు సహాయంగా నిలుస్తూ, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని, ప్రభుత్వ యంత్రాంగం యావత్తూ వారి వెంటే ఉందన్న భరోసాను కల్పించాలని హితవు పలికారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన వరి, సోయా, పత్తి, కంది తదితర పంటలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటి ఉధృతి తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతామని బాధిత రైతులకు తెలిపారు. ప్రస్తుతం ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగించడంపై దృష్టిని కేంద్రీకరించామని అన్నారు. శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తడం వల్ల బ్యాక్ వాటర్ కారణంగా ఆయా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ద్వారా 5 లక్షల క్యూసెక్కుల పైచిలుకు వరద జలాలను ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి వదులుతున్నామని తెలిపారు.దీనివల్ల ముంపుగ్రామాల్లో బ్యాక్ వాటర్ తగ్గి, శుక్రవారం సాయంత్రం నాటికి జలదిగ్బంధం నుండి బయటకు వస్తాయని కలెక్టర్ తెలిపారు.ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు,7వ బెటాలి యన్ పోలీసు బృందాలు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయని, వరద తగ్గిన వెంటనే దెబ్బ తిన్న రోడ్లు,విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సదుపాయాలు పునరుద్ధరిస్తామని అన్నారు.వరదఉధృతి కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండా లని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహాతో, ఏసీపీ రామారావు తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా

## రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి

## నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 29 ( నినాదం):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లాలోని 460 గ్రామ పంచాయతీల వారిగా ఫోటోలతో కూడిన ఓటర్ జాబితాను సిద్ధం చేసి 4102 వార్డుల వారీగా గురువారం ప్రచురించడం జరిగిందని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకుసహకారం అందించాలని నాగర్ కర్నూ లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీ య పార్టీల ప్రతినిధులను కోరారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా షెడ్యూల్ అంశాలపై సమావేశం నిర్వహించారు.

కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రఎన్నికలసంఘం విడుదల చేసిన షెడ్యూ ల్ను కలెక్టర్ వివరిస్తూఈనెల 29నజిల్లా స్థాయి రాజకీయ పార్టీ నేతలతో భేటీ, 30న మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో MPD%ల భేటీ, ఈనెల 28నుంచి 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 2నతుదిఓటర్ జాబితా విడుదల చేయ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయం లోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిములు, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకొని అం దుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించిం దన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు చు రుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాలు ఏమైనా ఉంటే వాటిని సమా వేశంలో తెలియజేయాలన్నారు. ఎన్నికల సమయంలో హడావుడి చేయ కుండా ముందుగానే ఓటర్ల జాబితా అభ్యంతరాలను నేటి నుంచి 31 వరకు అభ్యంత రాలు ఉంటే తెలి యచేయాలన్నారు. ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో రాష్ట్ర వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందనీ ప్రతి ఓటర్ తన ఓటు హక్కును జాబితాలో ఉందో లేదో తెలుసుకునే అవకాశం రాష్ట్రఎన్నికల సంఘం కల్పించిందనికలెక్టర్ తెలిపారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు, 4102వార్డులు, 4102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితాప్రకారం 6,47,342 ఓటరు ఉన్నారని, అందులో 3,23,015 మంది పురుషులు, 3,24316 మంది మహిళా ఓటర్లు,11 మంది ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ రెండో తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ సందర్భంగా తెలిపారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

## అదనపు కలెక్టర్ డా. శ్రీజ



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ,మండల పరిషత్ కార్యాల యాల్లో ఈనెల 28న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు.అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్‌పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈనెల30లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు.ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31న పరిష్కరించి, సెప్టెంబర్ 2 న వార్డులవారిగా గ్రామ పంచాయతీతుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5వేల 214 వార్డులు ఉన్నట్లు,8 లక్షల 2వేల 690ఓటర్లకు 5వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 30న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించను న్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్, బిజెపి నుండి జి. విద్యాసాగర్ రావు, వై. రాఘవ రావు, సిపిఐ (ఎం) నుండి బండి రావెలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ. గోపాల్‌రావు, ఎస్.రాజయ్య, భారత రాష్ట్ర సమితి నుండి బి.తిరుమలరావు, బెల్లం వేణుగోపాల్, బంక మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నుండి కె. కరుణాకర్, ఎం. లహరి, సీపీఐ నుండి ఎం. శ్రీనివాసరావు, ఎస్. నరసింహ రావు, సిపిఐ (ఎంఎల్) ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమేజాన్‌కు ఎంపికైన యస్‌బిఐటి విద్యార్థిని



**ఖమ్మం,ఆగస్టు 29(నినాదం):** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్ కు తమ కళాశాల విద్యార్థిని షేక్. పర్వీన్ తభస్సుమ్ ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. లేఆఫ్స్ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కూడా ఉద్యోగం సాధించడం తమ కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని అందుకు పర్వీన్ తభస్సుమ్ ఒక ఉదాహరణ అని తెలిపారు.కొలాబెరా డిజిటల్ సంస్థకు క్లైంట్గా ఉన్న అమెజాన్కు క్యాటలాగ్ స్పెషలిస్ట్గా తమ విద్యార్థిని ఎంపికవడం గర్వించదగ్గ విషయంగ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే ట్రైనింగ్స్ అందించడం వల్ల ఇది సాధ్యమైందని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక పర్యవేక్షణ కలిగి ఉంటామని అందువల్లనే ప్లేస్మెంట్స్ విషయంలో హైదరాబాద్కు ధీటుగా పోటీపడగలుగుతున్నామని తెలిపారు.క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ వంటి వివిధ అంశాలపై ట్రైనింగ్ అందించడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. క్యాట్లాగ్ స్పెషలిస్ట్ తొలుత 3.50 లక్షలు వార్షిక ఆధాయంగ అందుకుంటుందని తెలిపారు. కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాల కొంత కంటే కొత్త ఉద్యోగాలుసృష్టింపబడతాయని అభిప్రాయపడ్డారు. ఎంపికైన పర్వీన్ తభస్సుమ్‌ను కళాశాల యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్.సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు..

## కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి తుమ్మల



**ఖమ్మంప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం):** భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ పాటిల్‌కు అలాగే మున్నేరు వరద ఉధృతికి అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ అనుదీప్‌కు ఆదేశించారు. భద్రాచలం వద్ద గోదావరి నదివరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరివాహక ప్రాంతాలలో గల లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని, రైతులు పశువుల కాపరులు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని అందుకోసం పోలీస్ సిబ్బంది సేవలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను సూచించారు. తాలిపేరు కిన్నెరసాని ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో గల లోతట్టు గ్రామాల్లో వరద నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వరదలతో పూర్తిగా నిండిన చెరువుల కట్టలు తెగి ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణ ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం వద్ద గల కరకట్ట స్లూయిస్ లీకేజ్ కాకుండా, పట్టణంలో వర్షపు నీరు కరకట్ట వద్ద నిలకుండా ఎప్పటికప్పుడు మోటార్లు సిద్ధంగా ఉంచాలని, అత్యవసర వైద్య సేవల విషయంలో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. ఖమ్మం వద్ద మున్నేరు కు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని,జిల్లా వ్యాప్తంగా [illegible] ఉండాలని కలెక్టర్‌కు మంత్రి తుమ్మల ఆదేశించారు. కొణిజర్లమండలంలో వాగులు ఉధృతంగా ప్రవహించే మార్గాల్లో వాహనాలను నిలిపివేయాలని కట్టలేరు ఉప్పొంగి పలు చోట్ల రహదారులు పై వరద నీరు పోటెత్తడంతో ఆ రహదారుల్లో ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. జిల్లాలో పాలేరు మున్నేరు వైరా కట్టలేరు ఉప నదులుతోపాటు వాగులు పొంగి ప్రవహిస్తున్నందున ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని,అందుకోసం జిల్లా యంత్రాంగం సన్నదంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్‌ను మంత్రి తుమ్మల ఆదేశించారు.

# లక్ష కోట్లు ఖర్చు పెట్టినా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వీర్యమైంది

## రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం) :** కాళేశ్వరం ప్రాజెక్టు అతి పెద్ద స్కాండల్ అని, సుమారు లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టు నిర్వీర్యమయిందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. [illegible]

# వైరా ఇండోర్ స్టేడియంలో షటిల్ క్రీడలు



**వైరా,ఆగస్టు29(నినాదం):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వైరా ఇండోర్ స్టేడియంలో షటిల్ క్రీడలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలు కోచ్ అంజాద్ పాషా మార్గదర్శకత్వంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు మరియు మెడల్స్‌ను ముఖ్య అతిథులైన డాక్టర్ కాపా మురళీకృష్ణ, మరియు ఐటీ ఆఫీసర్ శేషుకుమార్ ప్రదానం చేశారు. ఈ సందర్భంలో ప్రియాంత్, సాయికృష్ణ, గోపాల్, సతీష్, నిఖిల్ తదితరులు నిర్వాహకులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి డా.కాపా మురళీకృష్ణ తనసందేశంలో ఒక ముఖ్య మైన అంశాన్ని ప్రస్తావించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం గెలుపు, ఓటములకే పరిమితం కావు. క్రీడలు మనకు క్రమశిక్షణ, సహకారం, నాయకత్వం, ఓర్పు వంటి విలువలను నేర్పిస్తాయి. శరీరం ఆరోగ్యంగా ఉండడం వల్ల మనసు సైతం బలంగా ఉంటుంది. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తేనే భవిష్యత్తు తరాలు సంపూర్ణ అభివృద్ధిని సాధిస్తాయి అని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులలో క్రీడా ఆత్మను రగిలించింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వధువరూలను ఆశీర్వదించిన పువ్వాడ



**ఖమ్మం, ఆగస్టు 29(నినాదం):** ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ నందు టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రా రెడ్డి సోదరుడు విజయ్ భాస్కర్ రెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి-హిమజా రెడ్డి వివాహ రిసెప్షన్ కు హాజరై వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,సతీమణి వసంత లక్ష్మి దంపతులుఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్‌జెసి కృష్ణ,జిల్లా మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, సీనియర్ నాయకులు అమరగాని వెంకన్న,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ మెంటం రామారావు, చెరుకూరి ప్రదీప్,పిన్ని కోటేశ్వరరావు,నాయకులు తాత వెంకటేశ్వర్లు,షకీనా, మాటేటి కిరణ్,సత్యవర్ధన్ రెడ్డి,దయాకర్,ఉస్మాన్, ఆరెంపుల వీరభద్రం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ కుటుంబానికి ఆర్థికసాయం



**ఖమ్మం, ఆగస్టు 29 (నినాదం):** ఖమ్మం జిల్లా విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సీనియర్ సభ్యులు, విశ్రాంత ఏఎస్ఐ దుగ్గి వెంకట రామయ్య వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామంలో అకాల మరణం చెందినారని తెలిసి విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి,రుద్ర వెంకటనారాయణలు,కార్యవర్గ సభ్యులు మొద్దుల గూడెం గ్రామం వెళ్లి దివంగత వెంకట రామయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన సతీమణి అనసూయకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం నిధి నుండి రూ.25,000ల ఆర్థిక సహాయం పంపిణీ చేసినారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చినారు.కార్యక్రమంలో విశ్రాంత ఇన్స్పెక్టర్ జన్నారెడ్డి నరసింహారెడ్డి, విశ్రాంత ఎస్సైలు కే. సోమయ్య, పి. రామకృ ష్ణారావు, ఆర్. జయకర్ బాబు, రామచంద్ర రాజు బీడీకే. రత్నం లు పాల్గొన్నారు.

# 20 వేల కోట్ల గ్రాంట్‌ను విడుదల చేయాలి

## బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత డిమాండ్

**నిజామాబాద్ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం) :** అకాల వర్షా లతో 20 వేలఎకరాల్లో పంటలు నష్టపోయి రైతాంగాన్ని,ఇళ్లు, వాహనాలు, ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉత్తర తెలంగాణ ప్రజలను ఆదుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు సబ్బని డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రకృతి వైపరీత్యం వల్ల అకాల వర్షాలతో కామారెడ్డి,మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ తదితర ఉత్తర తెలంగాణ జిల్లాల పరిదిలో దాదాపు 20 వేల ఎకరాల్లో పంటలు నష్టపోయిరైతాంగాన్ని,ఇళ్లు,వాహనాలు,ఆస్తులు కోల్పోయిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే 20 వేల కోట్ల రూపాయల గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.భారీ వర్షాలతో ఉత్తర తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, మం చినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ లైన్లు యుద్ధ ప్రాతిపదికన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని ఆమె రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# 6 డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతి రావు



**ఖమ్మం, ఆగస్టు 29(నినాదం):** ఖమ్మం నగర పరిధిలోని ఆరో డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖానాపూర్ హవేలీ 6వ డివిజన్ ప్రశాంతి నగర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది రోడ్లు డ్రైనేజీలో అస్తవ్యస్తంగా ఉన్నాయి అట్లాగే నిన్న మొన్నటి వర్షాలకి ఇండ్లలోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది . ఈ సమస్య పరిష్కారం కోసం డిప్యూటీ కమిషన్ గారు వచ్చి పరిశీలన చేసి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల అమరావతి గాలి వెంకటాద్రి నాయకులు కారుమంచి పవన్ జట్ల ఆనందరావు తిప్పర్తి నరసింహ గాలి అంజయ్య వేదగిరి మురారి ఎంద్రపల్లి కిరణ్ పిన్నింటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

## బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు



**ఖమ్మం, ఆగస్టు 29(నినాదం):** బిఆర్ఎస్ కార్య కర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవ స్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్‌పార్టీ జిల్లా కార్యాల యం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48వ డివిజన్‌లోకి నీళ్ళు వస్తే జేసీబీ లతో కార్పొ రేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు.అభివృద్ధికి ఒకటి కాదు 10జేసీబీలు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయపడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు, లక్షకు అమ్ముకుంటు న్నారని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. తోట రామా రావు మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధ మా అని సవాల్ విసిరారు. వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది, వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్నుపట్టుకొని తోట రామారావు ఖబద్దార్ అని, అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు, దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు,మీరు కాదయ్య మేము, మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో, ముగ్గు పోసే సమయంలో కాని స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మాపైన అక్రమ కేసులు పెట్టడం కాదు, మమ్మల్ని ఇబ్బందికి గురిచేసిన వారిపైకేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిఆర్ఎస్ జిల్లానాయకులు, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, మాటేటి నాగేశ్వర రావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, పొన్నం వెంకటేశ్వర్లు,ఎర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, వంగల వెంకట్, చేతి కృష్ణ, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలను ఆకస్మిక తనిఖీలు చేస్తాను

పారిశుధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

ప్రతి గ్రామంలో శుభ్రత, మంచినీటి సౌకర్యం అందుబాటులో ఉండాలి

బోర్లు, నీటి ట్యాంకులు శుభ్రపరచి క్లోరినేషన్ చేయించడం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,గ్రామాల్లో పారిశుధ్య పనులు, మంచినీటి సౌకర్యం, ప్రజలకు వచ్చే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మలేరియా నివారణా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.భారీ వర్షాలు, త్రాగునీటి నిర్వహణ,మొక్కల పెంపకం, వన మహోత్సవం,గ్రామ పంచాయతి, ఆర్థిక నిర్వాహణ,ఇందిరమ్మ ఇండ్లు ప్రోగ్రెస్ రిపోర్ట్,గ్రామ పంచాయతిల 2వ సాధారణ ఎన్నికలు ముందస్తు ఏర్పాట్లు పైడివిజనల్ పంచాయతి అధికారులు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతి అధికారులు, గ్రామ పంచాయతిలకార్యదర్శులతో కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావే శాన్నినిర్వహించారు.గ్రామాల్లో పారిశుధ్య పనులు, మంచినీటి సౌకర్యం, ప్రజలకు వచ్చే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మలేరియా నివారణా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో అత్యంత జవాబుదారీతనంగా పనిచేయవలసిన బాధ్యత ప్రతి పంచాయతీ కార్యదర్శుల పైనే ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టంచేశారు. ప్రతిగ్రామంలోశుభ్రతా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి చెత్తను సక్రమంగా పాంవేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకో వాలని, బోర్లు, నీటి ట్యాంకులు శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలని సూచించారు. మలేరియా నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దోమల పెంపకం జరగకుండా నీటి నిల్వలను తొలగించడం, గ్రామాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ముఖ్యంగా గ్రామాల్లో కూలిపోయే స్థితిలో ఉండే ఇండ్లను గుర్తించి అలాంటి ఇండ్లలో ఎవరిని నివాసము ఉండకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వారిని గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో లేదా పాఠశాలలో ఏదైనా ఇతర ప్రదేశాల్లో తరలించాలని ఎక్కడ జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా తమ విధులను నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా గ్రామాల్లోని చెరువులను నిత్యం పరిశీలిస్తుండాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని,అందుకు అనుగుణంగా గ్రామాల్లో పకడ్బందీగా పరిశుద్ధ కార్యక్రమాలు ప్రతినిత్యం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం చేపట్టనున్నశానిటేషన్ పనులను విధిగాయాప్‌లో తప్పనిసరిగా నమోదు కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.రానున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను పంచాయతీ కార్యదర్శులుపూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామపంచాయతీలను ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందుబాటులో లేకుంటే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీల్లో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను విరివిగా నిర్వహిం చాలని గ్రామాల్లో అవసరమైన మొక్కల పెంపకాలను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధికార్యక్రమాలను పర్యవేక్షించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తిఅయ్యేలాపర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీల ఆదాయ వనరులపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన టాక్సీ వాసులను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ రాయలు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# కొండాయిగూడెం గోదావరి పుష్కర్ ఘాటు వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు



**మణుగూరు ఆగస్టు 29 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో నెలకొల్పిన గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను స్థానిక తాసిల్దారు అద్దంకి నరేష్ ఎంపీడీవో శ్రీనివాసరావు సీఐ నాగబాబు తదితర అధికారులు శుక్రవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండల పరిధిలో కొండాయిగూడెం గోదావరి నది పరివాహక ప్రాంతమైన పుష్కర్ ఘాట్ ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు తగు ఏర్పాటును చేస్తూ ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని గజ ఈతగాళ్లను నిమజ్జన ప్రాంతంలో ఉండేవిధంగా ఏర్పాట్లు పరిశీలించారు. గోదావరి నది పుష్కర్ ఘాట్ వద్ద నదిలో భారీ క్యాడర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. నిమజ్జన సమయంలో భారీ క్యాడర్లను దాటకుండా ఉండే విధంగా భారీ బందోబస్తు కూడా ఏర్పా టు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. నిమజ్జన సమ యంలో 24 గంటలు విద్యుత్ ఉండే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణ మధ్యలో గోదావరిలో నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని వారు పేర్కొన్నారు. నిమజ్జనం సమయంలో యువకులు శాంతియుతంగా ఉంటూ నిమజ్జన కార్య క్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వారు పేర్కొన్నారు. గోదావరి నది ప్రవాహము ప్రమాదకరంగా ఉండటంతో ముందస్తు జాగ్ర త్తలు చేపట్టడం జరిగిందని అధికారులు పేర్కొ న్నారు. పుష్కర్ ఘాట్ వద్ద బందోబస్తు నిర్వహి స్తున్న సిబ్బంది సూచనలు మేరకే గణేష్ విగ్ర హాన్ని నీటిలో వదిలేందుకు వెళ్లాలని నిబంధనలను ఉల్లంఘిస్తే ప్రమాదం పొంచి ఉంటుందని వారు హెచ్చరికలు జారీ చేశారు.

# మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ పట్టణం

### విశాఖ బీచ్ రోడ్డులో డబుల్ డెక్కర్లు జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం, ఆగస్టు29(నినాదం):** విశాఖపట్నాన్ని రాజధాని చేస్తామని గత పాలకులు చెబితే అవసరం లేదని మీరు తీర్పుద్వారా ప్రజలనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రహదారులపై గుంతలు పెట్టిన పాలకులు.. వాటిల్లోనే కొట్టుకు పోయారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఈ క్రమంలో నాడు విశాఖపట్నంలో ఏపీ టూరిజం ఆధ్వర్యంలో డబుల్ డెక్కర్ బస్సులను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. భారత్‌కు టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం నగరం ఎదుగుతోందన్నారు. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో డేటా సెంటర్, సీ కేబుల్ వేస్తామని.. ఈ కేబుల్ ద్వారా ఈ నగరంతో మిగతా ప్రపంచం అనుసంధానం అవుతుందని తెలిపారు. అలాగే మహిళలకు సురక్షితమైన నగరంగా విశాఖపట్నం ఎంపికైందని గుర్తు చేశారు. ఈ విశాఖ నగరం.. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై నగరాలతో పోటీ-పడుతోందని వివరించారు. మహిళలకు విశాఖ సురక్షిత చిరునామాగా మారిందని.. ఇది మనమంతా గర్వపడే అంశమని ఆయన పేర్కొన్నారు. ఇక ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో ప్రయాణించే పర్యాటకుల సౌలభ్యం కోసం సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రూ.250కి 24 గంటలపాటు- ఈ టికెట్టు- వర్తించేలా ఆదేశాలు ఇస్తున్నామని చెప్పారు. పర్యాటకులంతా పర్యావరణహితంగా వ్యవహరించాలని, మన తీరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించేలా ఈ బీచ్‌ల నిర్వహించేందుకు సహకరించాలంటూ పౌరులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కాగా, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ డబుల్ డెక్కర్ బస్సులు నడవనున్నాయి. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు బీచ్ రోడ్డులో ఈ బస్సులు తిరగనున్నాయి. మొత్తం 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణించనున్నాయి. 24 గంటల పాటు- ప్రయాణించేలా టికెట్ ఛార్జీని రూ.500గా నిర్ణయించారు. అయితే పర్యాటకుల సౌలభ్యం కోసం అందులో సగం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ - హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్ లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటు-లోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటల పాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ చాట్రగడ్డ శ్రీనివాసరావు (రుణగ్రహీత), 2. శ్రీమతి చట్రగడ్డ ప్రమీల (...1వ సహ-రుణగ్రహీత) 3. శ్రీ పగడాల స్టానికబాబు (...2వ సహ రుణగ్రహీత). అందరి నివాసం: 7-3-23, నిడుబ్రోలు, పొన్నూరు, మెయిన్ రోడ్, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, భారతదేశం -522124.. రుణ ఖాతా నంబర్లు AP/GNT/GNTR/A000000567. | 14-05-2025 Rs. 17,47,851/- | 26-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: షెడ్యూల్: గుంటూరు జిల్లా, పొన్నూరు ఉప జిల్లా, పొన్నూరు మునిసిపాలిటీ ప్రాంతంలో, నిడుబ్రోలు గ్రామంలో, సర్వే నంబర్ 242/42, 243/1ఎలో, 135 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి దాబాతో పాటు 690 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: డోర్ నంబర్ 8-13-4. తూర్పు: పాములపాటి హనుమంతరావు ఆస్తి 44 1/2 లింకులు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు 65 1/2 లింకులు, పశ్చిమం: మున్సిపల్ రోడ్డు 42 లింకులు, ఉత్తరం: చెందోలు సుబ్బులు ఆస్తి 61 3/4 లింకులు | | |
| 2 | 1. శ్రీ పిట్టు విజయ్‌కుమార్ రెడ్డి (రుణగ్రహీత), 2. శ్రీమతి పిట్టు హరి లీలా కుమార (...1వ సహ-రుణగ్రహీత), 1. శ్రీ పిట్టు సాయి కృష్ణ రెడ్డి (...2వ సహ-రుణగ్రహీత). అందరి నివాసం: డి.నం:17-231, పిట్టువారిపాలెం, పిట్టలవారిపాలెం మండలం, బాపట్ల జిల్లా, రామాలయము దేవాలయం దగ్గర, ఆంధ్రప్రదేశ్-522329.. రుణ ఖాతా నెం.లు AP/GNT/GNTR/A000000298. | 14-05-2025 Rs. 8,77,261/- | 28-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: బాపట్ల జిల్లా - ఎం.వి.పాలెం ఎస్ఆర్ఓ- పిట్టలవాని పాలెం మండలం -పిట్టువారిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం & గ్రామం, హెచ్/ఓ పిట్టువారిపాలెం డి.సం. 404/20 - ఎ.0.20 సెంట్లలో పిట్టువారిపాలెం డోర్ నం. 17-231- అసెస్‌మెంట్ నం. 151 - ఆ స్థలంలో 217.8 చదరపు గజాలుగల ఆర్‌సిసి ఇల్లు ఉన్న స్థలం మరియు దానిపై అన్ని స్థాపనలు మరియు ఫిట్టింగ్‌లతో కలుపుకొని యావదాస్తి. సరిహద్దులు: (ఆర్‌సిసి ఇల్లు 400 చదరపు అడుగులు, బాత్రూమ్ 30 చదరపు అడుగులు) తూర్పు: మేదూరి లక్ష్మి నారాయణ స్థలం, దక్షిణం: పంచాయతీ సి.సి. రోడ్డు, పశ్చిమం: కుంచల నాగేంద్ర రెడ్డి స్థలం, ఉత్తరం: పిట్టు కోటి రెడ్డి స్థలం. | | |
| 3 | 1. శ్రీ హిష్మా రాజు లంకే (రుణగ్రహీత), 2. శ్రీ శ్రీనివాసరావు లంకే (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: డోర్ నెం: 6-24, అధేపల్లి బజార్, ఇబ్రహీంపట్నం, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 521456. రుణ ఖాతా నెం.లు AP-VWD-VJDA-A000000657. | 16-01-2025 Rs. 23,49,092/- | 28-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: షెడ్యూల్ ఎ: ఎన్‌టిఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్, కొండపల్లి మున్సిపల్ ప్రాంతం, ఇబ్రహీంపట్నం గ్రామం, ఆర్ఎస్ నం.232/1, 1498.72 చదరపు గజాల స్థలం లేదా 1253.12 చదరపు మీటర్ల స్థలం మరియు "స్వర్ణ ప్యాలెస్" అపార్ట్‌మెంట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: విటిపిఎస్ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: ఆస్తి పుప్పాల శ్రీనివాసరావుకు చెందినది, ఉత్తరం: పంచాయతీ రోడ్డు. సరిహద్దుల లోపల 1498.72 చదరపు గజాల విస్తీర్ణం లేదా 1253.12 చదరపు మీటర్ల స్థలముతో "స్వర్ణ ప్యాలెస్" అపార్ట్‌మెంట్. షెడ్యూల్ బి: 1498.72 చదరపు గజాల విస్తీర్ణంలో 27 చదరపు గజాలు లేదా 22.57 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఒక అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కలిగిన స్థలం, రెండవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నెం.305, పాత తలుపు నెం. 4-43, కొత్త తలుపు నెం. 7-183, పాత అస్సెస్‌మెంట్ నెం. 4683, నూతన అస్సెస్‌మెంట్ నెం. 915 మరియు కామన్ ఏరియాలు & పార్కింగ్‌తో సహా 960 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో పాటు అన్ని అనుబంధాలతో కూడిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కామన్ కారిడార్. | | |
| 4 | 1. శ్రీమతి మున్నం భీమేశ్వరి (రుణగ్రహీత), 2. (సహ రుణగ్రహీత). అందరి నివాసం: శ్రీ మున్నం శ్రీనివాస రెడ్డి, (... మొదటి సహ-రుణగ్రహీత), 3. శ్రీ కోట ప్రసాదరెడ్డి, (... రెండవ సహ-రుణగ్రహీత). అందరి నివాసం: 36-73/2, వైకుంటపురం రెవెన్యూ, అర్బన్, చీరాల, ఆంధ్రప్రదేశ్- 523156. రుణ ఖాతా నంబర్లు AP/GNT/GNTR/A000000521. | 25-03-2025 Rs. 30,82,795/- | 27-08-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ప్రకాశం జిల్లా, చీరాల ఉప జిల్లా, చీరాల మునిసిపాలిటీ పరిధిలోని చీరాల పట్టణం, టి.ఎస్. నెం.9/డి, సర్వే నెం. 195/1 లోని 290.6/9 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న డి.నెం. 1-36-73/2 మరియు ఆర్‌సిసి 850 చదరపు అడుగుల దాబా ఇల్లుతో పాటు స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అద్దంకి రేణుకా ప్రసాద్ మరియు ఇతరుల స్థలం - 48.06 అడుగులు. దక్షిణం: మున్సిపల్ రోడ్డు - 53.10 అడుగులు. పశ్చిమం: హేమాద్రి రామ చంద్రరావు ఇల్లు 48.06 అడుగులు, ఉత్తరం: మైలా వెంకట నరసు, సముద్ర మల్లిఖార్జున మరియు ఇతరుల ఆస్తి - 53.10 అడుగులు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 30-08-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఎయిడ్స్ రహిత సమాజానికి స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కీలకం

### ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఎయిడ్స్‌ని నివారిద్దాం
### వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టండి
### కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**విజయవాడ, ఆగస్టు29(నినాదం):** హెచ్ఐవి/ ఎయిడ్స్ పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి వ్యాధిని నివారించడంతో పాటు వ్యాధిగ్రస్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడం ద్వారా ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంతో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఎయిడ్స్ వ్యాధి నివారణ పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశల వారిగా చేపట్టిన విస్తృతకార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రజలలో భయం పోగొట్టి మనోధైర్యం కల్పించడం ద్వారా వ్యాధిగ్రస్తుల కేసుల సంఖ్యను తగ్గించడం జరిగిందన్నారు. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధిని పూర్తిగా నివారించి ఎయిడ్స్ రహిత సమాజాన్ని నెలకోల్పడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలక మన్నారు. వ్యాధి నివారణకు ప్రజలలో మరింత అవగాహన కల్పించడంతో పాటు వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యవంతమైన వారిగా తీర్చిదిద్దిన్నప్పుడు అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామన్నారు. జిల్లాలో విజయవాడ, మైలవరం, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేటలలో హెచ్ఐవి /ఎయిడ్స్ పరీక్షల కేంద్రాలతో పాటు ఐసిటిఆర్ మొబైల్ వాహనం ద్వారా ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తాన్ని, 17 బ్లడ్ బ్యాంకుల ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రి, పాత ప్రభుత్వ ఆసుపత్రులలో ఎఆర్‌టి సెంట్రల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు సేవలందించేందుకు 9 స్వచ్ఛంద సంస్థలు సేవలు అందిస్తున్నాయన్నారు. 2024-2025 సంవత్సరంలో 1,300 హెచ్ఐవి పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగిందని, వీరిలో 1,291 మందికి వైద్య సహాయం అందించడంతో పాటు 1,924 మందికి పెన్షన్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. బావితరాలు హెచ్ఐవి బారిన పడకుండా రక్షించు కోవాలంటే ప్రజలను చైతన్య వంతులను చేయడమే ప్రధాన మార్గమ న్నారు. వ్యాధి సోకిన వ్యక్తుల పట్ల వివక్షలేని వాతావరణం కల్పించ డంతో పాటు సమాజంలో సమాన హక్కులు ఉంటాయని గుర్తించేలా కృషి చేయాలన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి మరియు వైద్య అవసరాలను కల్పించి వివక్షత లేని వాతావరణాన్ని కల్పించాలన్నారు. "మీకు తెలుసా" కాంపెయిన్ ద్వారా ఎయిడ్స్ వ్యాధికి వ్యాప్తి, నివారణ మార్గాలు, వ్యాధి పరీక్షలు నిర్వహించుకోవడం, వైద్య సేవలు పొందడం, కండోమ్ వాడకం, వ్యాధి నివారణ పై చర్చాగోష్టులు నిర్వహించడం, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా చర్యలు తీసుకోవడం, టోల్ ఫ్రీ నెంబర్ 1097 ద్వారా సహకారం పొందడం, వైరల్‌లోడ్ తగ్గించడం వంటి అంశాలను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక ప్రచార పద్ధతుల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు చర్యలు తీసుకునేలా మరింత కృషి చేయాలన్నారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధి పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలు, బుక్‌లెట్లను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ విడుదల చేశారు. కార్యక్రమంలో డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, అడిషనల్ డిఎంఅండ్ హెచ్‌వో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డా.బి.బాను నాయిక్, జెడ్‌పీ సీఈవో కె. కన్నమనాయుడు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డిఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

# పిన్నెల్లి సోదరులకు హైకోర్టు షాక్

**అమరావతి, ఆగస్టు29(నినాదం):** పిన్నెల్లి సోదరులకు హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.బెయిల్ విషయంలో ఊరట దక్కలేదు. టీడీపీ నేతల జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. మాచర్లకు సమీపంలో జరిగిన జంట హత్యల కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వెంకటరామిరెడ్డి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం.. కొట్టివేసింది. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పరారీలో ఉన్నాడు. తెదేపా నేతల జంట హత్యల కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వారిద్దరూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. వారి పిటిషన్‌ను కొట్టివేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెదేపా నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్షి, మృతుల బంధువు తోట ఆంజనేయులు ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేశారు. ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట వెంకట్రామయ్య, ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పేర్కొన్నారు. జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల పాత్ర ఉందని, అందుకు ఆధారాలున్నాయని పోలీసుల తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21న హైకోర్టులో వాదనలు వినిపించారు.

# ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

### విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి
### ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో చంద్రబాబు




**విశాఖపట్నం, ఆగస్టు29(నినాదం):** ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు- కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే -టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందన్నారు. విశాఖలో ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ అని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. ఈ రంగంలో ఏపీ 50 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉందన్నారు. వ్యవసాయం నుంచి 35 శాతం జీఎస్డీపీ వచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమే అని వివరించారు. హార్టికల్చర్, లైవ్ స్టాక్, ఆక్వాకల్చర్ రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే ఉన్నాయి. రాష్ట్రంలో 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వాకల్చర్ కొనసాగుతోంది. రైస్‌బౌల్ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి గాంచింది. ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో ఉన్నాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ఇప్పటికే 85 శాతం రిజర్వాయర్లు నిండాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజీల సామర్థ్యం 17 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు చొప్పున 20 పోర్టులు నిర్మిస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ- పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు.

# స్పష్టమైన విజన్‌తోనే అభివృద్ధి

### సీఐఐ సదస్సులో లోకేశ్



**విశాఖపట్నం, ఆగస్టు29(నినాదం):** స్పష్టమైన విజన్ ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ సీఐఐ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి అన్ని వేల ఎకరాలు ఎందుకని ఆనాడు చంద్రబాబును అందరూ అడిగారు. ఇప్పుడు తెలంగాణ జీడీపీలో 11శాతం శంషాబాద్ విమానాశ్రయం నుంచే వస్తోంది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. పునరుత్పాదక ఇంధన వనరుల ఏర్పాటు- దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో పరిపాలన చూసే కేంద్రం అండగా ఉంటోంది. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. 15శాతం వృద్ధిరేటు- దిశగా వెళ్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టగలిగాం అని వివరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మా నైతికతను చులకన చేయాలనే కుట్ర

### వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమ కరుణాకర్ రెడ్డి

**రాజమండ్రి, ఆగస్టు29(నినాదం):** మా నైతికతను ప్రజల్లో పలుచన చేయాలని చూస్తున్నారు.. అది సాధ్యం కాని పని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమాన కరుణాకర్‌రెడ్డి అన్నారు.. ఏపీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్‌రెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండగా.. ములాఖత్‌లో మిథున్‌రెడ్డిని భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్. డాక్టర్ గూడూరు శ్రీనివాసరావు కలిశారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన భూమన.. దొంగనోట్ల, దొంగ ఓట్ల రాజ్యం ఒక రాజ్యమే కాదు అన్నారు.. వైసీపీ నేతలను, కార్యకర్తలను ఛంబల్ లోయ దొంగలుగా వెంటాడుతున్నారు.. వైసీపీ నేతలను జైల్లో కుక్కడం ఆనవాయితీగా మరింది. జగన్మోహన్ రెడ్డి దగ్గర పని చేసిన నిజాయితీ అధికారులను, ఆప్తులను కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేస్తుంది. ఇటువంటి అరెస్టులకు మేం భయపడబోం.. మా నైతికతను ప్రజల్లో పలుచన చేయాలని చూస్తున్నారు అంటూ మండిపడ్డారు.. ప్రజలను చైతన్యవంతులు చేస్తూ మళ్లీ మిథున్‌రెడ్డి నాయకత్వంలో పోరాటాలు చేస్తూనే ఉంటాం.. జైల్లో మిథున్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నారని తెలిపారు భూమన.. పచ్చి అబద్ధాలతో ప్రభుత్వం పన్నిన కుట్ర ఇది అని మండిపడ్డారు.. ఇక, ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి మీద నేను ఎటు-వంటి కామెంట్లు- చేయలేదన్నారు భూమన.. మరోవైపు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ.. ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా ఈ ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు.. వైసీపీ నేతలను టార్గెట్ చేసి అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు.. కాగా, ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన మిథున్‌రెడ్డి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండగా.. ఈ మధ్యే మరోసారి లిక్కర్ స్కామ్ కేసు నిందితులకు ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించిన విషయం విదితమే..

# ఏపీలో మహిళలకు భద్రత కరువైంది

### వరుదు కళ్యాణి



**నెల్లూరు, ఆగస్టు29(నినాదం):** కూటమి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కూటమికి ఓట్లు వేసినవారు బాధపడుతున్నారన్నారు. కూటమి పాలనలో లిక్కర్ అమ్మకాలు దారుణంగా పెరిగాయని.. లిక్కర్ అమ్మకాలతో మహిళలకు భద్రత కరువైంది" అని వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. "మద్యానికి బానిసలై.. మహిళలకు భద్రత లేకుండా చేస్తున్నారు. ఏపీలో మహిళలపై గంటకు మూడు, నాలుగు అఘాయిత్యాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో గంజాయి, డ్రగ్స్ పెరిగాయి. మహిళల రక్షణ కోసం వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం పోరాడుతుంది. ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయలేదు. మహిళలకు ఇచ్చిన హామీలకు చంద్రబాబు మంగళం పాడారు" అని వరుదు కళ్యాణి దుయ్యబట్టారు. ..రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంది. ఎక్కడికక్కడ బెల్టు షాపులు, పర్మిట్ రూములకు అనుమతులు ఇచ్చేశారు. గతంలో మేము 'దిశ' పేరుతో మహిళా రక్షణ చేపడితే దాదాని పూర్తిగా నీరుగార్చారు. మద్యం అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లో గంజాయి నిర్మూలన అన్నారు. నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా గంజాయి లభ్యం, డ్రగ్స్ డోర్ డెలివరీ అవుతుంది. జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలు ఇస్తానంటూ అధికారంలోకి వచ్చారు. హామీలు విస్మరించి.. సూపర్ సిక్స్ అమలు చేసేశాం అంటున్నారు. ..ఎన్నికలకు ముందు ఉచిత బస్సు అనీ, ఐదు బస్సుల్లో అవకాశం కల్పించారు. ఏపీ రాష్ట్రాన్ని ముగ్గురు సీఎంలు పరిపాలిస్తున్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్‌లు ముగ్గురు సీఎంలే. కలల రాజధాని నిర్మాణం అన్నారు.. నేడు అలల్లో తేలే రాజధాని పరిస్థితి చూస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం సంపద కాదు.. అప్పులు సృష్టిస్తోంది. ఎమ్మెల్యేలే స్వయంగా మహిళలను వేధించే పరిస్థితి చూస్తున్నాం. మహిళలపై లైంగిక దాడులు చేసిన వారిపై చర్యలు లేవు.. మహిళపై చేయి వేసిన వారి తాట తీస్తా.. తోలు తీస్తా అన్న పవన్ ఎక్కడ తీస్తున్నాడో తెలియడం లేదు. చంద్రబాబు పాలనలోనే సుగాలి ప్రీతి ఘటన జరిగింది. ఎన్నికలకు ముందు రాజకీయాల కోసం ప్రీతి ఘటనను వాడుకున్నాడు పవన్.. రాజకీయ లబ్ధి కోసం వాడుకుని తీరా వచ్చాక గాలికి వదిలేశారు. పవన్‌కు చిత్తశుద్ధి వుంటే వెంటనే సీబీఐ విచారణ జరిపించాలి" అంటూ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

# సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ

### మరో 129 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన
### జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీనరసింహం




**విజయవాడ, ఆగస్టు29(నినాదం):** ఎన్నికల నిర్వహణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో కొత్తగా 129 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం అన్నారు. స్థానిక కలెక్టరేట్ ఎవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026 (ఎస్ఐఆర్ 2026) ముందస్తు సన్నాహకంలో భాగంగా నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ నిర్వహించామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 1200 ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ కేంద్రాన్ని హేతుబద్ధీకరించి కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు, సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేయాలని ఆదేశించారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 1792 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో 295 పోలింగ్ కేంద్రాలలో 1200 మంది ఓటర్లు మించి ఉన్నారన్నారు. అదనంగా ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రంలో విలీనం చేసి కొత్తగా మరో 129 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంబంధిత ప్రతిపాదనలను రూపొందించామన్నారు. వీటితో ప్రస్తుతం ఏర్పాటు చేసిన 129 పోలింగ్ కేంద్రాలతో కలిపి జిల్లాలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1921 కి చేరిందన్నారు. జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేశామన్నారు. పోలింగ్ కేంద్రం వారీగా బూతు స్థాయి ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. పార్టీలకు అందజేసే ఓటర్ల జాబితాలో సెర్చ్ అప్షన్ సౌకర్యం కల్పించాలని, మరణించిన ఓటర్లను (డెత్ డేటా) ఎప్పటికప్పుడు అప్‌డెట్ చేయాలని ఇందుకు రిజిస్ట్రార్ ఆఫ్ డెత్ రికార్డ్స్‌నుండి డేటాను పొంది అప్‌డెట్ చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో ఏడుపాటి రామయ్య (టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపీ), కె. పరమేశ్వరరావు (ఎఎపి), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ), జె. శ్రీనివాస్ (జనసేన), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి ఎ.ఎస్.ఆర్. గోపాలరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# శింగనమలలో ఉద్రిక్తత

### బండారు శ్రావణికి బిగ్ షాక్




**అనంతపురం, ఆగస్టు29(నినాదం):** కూటమి ప్రభుత్వంలో టీడీపీలో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. శింగనమల టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి వైఖరికి వ్యతిరేకంగా పచ్చ పార్టీ నేతలు, కార్యకర్తలు నిరసనలకు దిగారు. సేవ్ టీడీపీ పేరుతో పచ్చ పార్టీ నేతలు ఆందోళనలు చేపట్టారు. దీంతో, అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బుక్కరాయసముద్రం ఎంపీడీవో కార్యాలయాన్ని టీడీపీ నేతలు ముట్టడించారు. ఈ సందర్భంగా శింగనమల టీడీపీ ఎమ్మెల్యే బండారు శ్రావణి వైఖరికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి తమకు వద్దంటూ పచ్చ పార్టీ నేతలు నినాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే తమ వర్గానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక, సేవ్ టీడీపీ పేరుతో శింగనమల టూమెన్ కమిటీ వర్గీయులు నిరసన తెలుపుతున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఎట్టకేలకు న్యాయం గెలిచింది : సుప్రీం తీర్పుపై పెద్దారెడ్డి

**అనంతపురం, ఆగస్టు29(నినాదం):** వైఎస్సార్‌సీపీ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి భారీ ఊరట లభించింది. నియోజకవర్గంలో అనుమతి పెట్టేందుకు ఆయనకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గంలోకి నిరభ్యంతరంగా వెళ్లొచ్చని సుప్రీం కోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది. తాడిపత్రిలోకి తనను అనుమతించడం లేదంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. తన సొంత నియోజకవర్గంలోకి అనుమతించకుండా టీడీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ పిటిషన్‌లో పేర్కొన్నారాయన. ఈ పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. "మీ నియోజకవర్గంలోకి వెళ్లకుండా మిమ్మల్ని ఎవరు ఆపుతారు?" అంటూ పెద్దారెడ్డిని ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాలపై స్టే విధిస్తూ.. తాడిపత్రి వెళ్లేందుకు పెద్దారెడ్డికి అవసరమైన భద్రత కల్పించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. ఒకవేళ అవసరమైతే ప్రైవేట్ సెక్యూరిటీ కూడా పెట్టుకోవచ్చని పెద్దారెడ్డికి కోర్టు సూచించింది. ఈ క్రమంలో.. పోలీసు సెక్యూరిటీ అవసరమైన ఖర్చు భరించేందుకు పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు అంగీకరించారు.

**14 నెలలుగా దూరం**

ఏపీలో కిందటి ఏడాది అసెంబ్లీ ఎన్నికల వేళ.. తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పోలింగ్ తర్వాత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిపై దాడి చేసి టీడీపీ జెండా ఎగరేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి అంటే దాదాపు 14 నెలలుగా.. ఆయన తాడిపత్రిలో అడుగుపెట్టలేకపోతున్నారు. తాడిపత్రి వెళ్లాలనుకున్న ప్రతీసారి పోలీసులు పెద్దారెడ్డిని అడ్డుకుంటూ వస్తున్నారు. జేసీ ఒత్తిళ్ల వల్లే పోలీసులు తనను అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి, ఇటు వైఎస్సార్‌సీపీ విమర్శిస్తూ వస్తోంది. ఈ క్రమంలో.. హైకోర్టులో పెద్దారెడ్డికి భారీ ఊరట లభించింది. తాడిపత్రికి వెళ్లేందుకు నిబంధనలతో కూడిన అనుమతి ఇచ్చింది. అయినప్పటికీ పోలీసులు ఆయనకు సహకరించకుండా వచ్చారు. దీంతో పెద్దారెడ్డి హైకోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు పోలీసుల నుంచి వివరణ కోరింది. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందనే పెద్దారెడ్డిని రానివ్వడం లేదని అనంత ఎస్పీ పిటిషన్ వివరణ ఇచ్చుకున్నారు. దీంతో.. గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన అనుమతిని ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. పెద్దారెడ్డి తాడిపత్రి అనుమతిని రద్దు చేస్తూ విచారణ వాయిదా వేసింది. ఈ పిటిషన్ విచారణలో ఉండగానే.. ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించి ఇప్పుడు ఊరట దక్కించుకున్నారు.



# రైతులకు దెబ్బమీద దెబ్బ !

సంపాదకీయం

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రాని కేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు.

**రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లులో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి.**

ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడిరచారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు– తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువజాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

**అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది.**

రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేందప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండిరచిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

# మూసీనదికి పెరిగిన వరద

## మంచిరేవ్ల వద్ద బ్రిడ్జిపై నుంచి ప్రవాహం

## ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేత

హైదరాబాద్ : ఎగువ నుంచి జంట జలాశయాలకు భారీగా వరద వస్తున్నది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు పూర్తిస్థాయిలో నిండటంతో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ 8 గేట్లు ఎత్తారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ.. నార్సింగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేసారు.మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. అప్రమత్తమైన అధికారులు నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు. సర్వీస్ రోడ్డు ఎంట్రీ–, ఎగ్జిట్‌ను మూసివేడంతో మంచిరేవుల–నార్సింగి మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని అధికారులు సూచించారు. ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 900 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ఎనిమిది గేట్లు– ఎత్తి 4,096 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు. ప్రస్తుతం 1789.45 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా హిమాయత్‌సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో 3 గేట్లు– ఎత్తి 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు. కాగా, ప్రస్తుతం 1762 అడుగులు నీటిమట్టం ఉన్నది.

# ప్రకృతి వైపరీత్యాలు వరద విలయాలు

## ప్రపంచాన్ని వణికిస్తున్న ఉత్పాతాలు

జవహర్‌నగర్, ఆగస్టు 29 (నినాదం):





ఉత్తర దక్షిణ భారతదేశాన్ని వరదలు వణికిస్తున్నాయి .ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు రాష్ట్రాలు అతలాకుతలం అవుతున్నాయి బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్గడ్, నుంచి జమ్మూ కాశ్మీర్ వరకు అనేక చోట్ల ప్రధాన నదులన్నీ ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇల్లు వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోతున్నాయి. భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో భారీ వర్షాలతో అతలాకుతలం అవుతోంది. రోడ్లపై నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి . వీటన్నిటికీ కారణం మానవుడు చేసుకున్న విధ్వంసక పూరక విధానాలే కారణమవుతున్నాయని, ప్రకృతి వైపరీత్యాల వల్లనే ఈ సంఘటనలు జరుగుతున్నాయని పర్యావరణ వేత్తల ఆందోళన. ... ప్రకృతి వైపరీత్యాలు: వరదలు ప్రతి సంవత్సరం భూకంపాలు అగ్నిపర్వత ఉద్బేదనలు భూపాతాలు చక్రవాకాలు తార్నాడోలు వరదలు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు ప్రపంచమంతటా పెద్ద మొత్తంలో ఆస్తి ప్రాణనష్టాలకు కారణమవుతున్నాయి. మామూలుగా పొడిగా ఉండే భూభాగం మీదకు సాధారణ పరిమితులను దాటి నీరు పొంగి ప్రవహించడాన్నే వరద అంటారు. ప్రకృతి వైపరీత్యాలను ఎక్కువగా సంభవించేది వరదలే ఇవి సాధారణంగా నదీ పరివాహ ప్రాంతాల్లోనూ సముద్ర తీర ప్రాంతాల్లోనూ సంభవిస్తాయి. రాను రాను వీటి సంఖ్య వేగంగా పెరిగిపోతుంది. అడవుల నరికివేత నగరికరణం నేలలు ఎక్కువగా నీటిని నిలిపి ఉండే సామర్థ్యాన్ని హరిస్తున్నాయి. పల్లెపు ప్రాంతాలు సముద్రతీర ప్రాంతాలు ఆనకట్టలకు దిగువన నదీ తీరాలలో నిర్మించబడ్డ జనపదాలు మొదలైన వరదలకు తేలికగా గురయ్యే ప్రాంతాలు. వరద నీరు చాలా ప్రమాదకరమైంది అత్యంత వేగంగా ప్రవహించే వరదనీటి ప్రవాహం లోతు అంగుళాలు ఉన్నప్పటికీ అవి నిలబడి ఉన్న మనుషులను తేలికగా కింద వేయగలుగుతుంది.

### ప్రకృతి వైపరీత్యానికి కారణాలు.

(1) ప్రపంచంలో ఋతుపవనం మండలం వంటి కొన్ని ప్రాంతాలలో వర్షాకాలంలో అధిక మొత్తంలో సంభవించే వర్షపాతం వల్ల తరచుగా వరదలు సంభవిస్తాయి. అదేవిధంగా హిమాలయాల వంటి మంచు కప్పబడి ఉండే ప్రాంతాలలో వేసవికాలంలో మంచు ఎక్కువగా కరగడం మూలంగా ఏర్పడే ప్రవాహేల వల్ల కూడా వరదలు సంభవించవచ్చు.

2. అవపాతం అధికంగా సంభవించి అధికంగా వచ్చి చేరే నీటితో జలాశయాలు నిండినప్పుడు వాటిని గండ్లు పడకుండా రక్షించేందుకు అధిక మొత్తంలో నీటిని విడుదల చేయడం వల్ల కూడా వరదలు సంభవించవచ్చు.

3. ఆనకట్టలు బద్దలైనప్పుడు ఆకస్మికంగా అతి తీవ్రమైన వరదలు సంభవిస్తాయి. నదులు ఎత్తులో ప్రవహించే నదులు పంట కాలువల గట్లకు గండ్లు పడినప్పుడు కూడా వరదలు సంభవిస్తాయి.

4. తారు రోడ్లు కాంక్రీట్ కట్టడాలు విస్తరించడం వల్ల మహానగరాలు పరిసరాలలోని బహిరంగ ప్రదేశాలు స్వార్థగా కనుమరుగైపోతున్నాయి. కొద్దిపాటి వర్షానికి కాంక్రీట్ ప్రాంతాలలో అతి త్వరగా వర్షం నీరు చేరి నగరం వరద కాలువల వ్యవస్థలను విచ్చిన్నమై వరదలు సంభవిస్తున్నాయి. ఈ విధంగా గత కొంతకాలంగా ప్రకృతి సిద్ధం కారణాంశాలకు తోడు మానవ ప్రభావం మూలంగా కూడా వరదలు చాలా ఎక్కువగా సంభవిస్తున్నాయి.

### వరదలు ప్రపంచ విస్తరణ.

ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలోనూ వరదలు సంభవిస్తాయి. అయితే పల్లపు ప్రాంతాలతో కూడిన నెదర్లాండ్ బంగ్లాదేశ్ మొదలైన దేశాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన అనేక ద్వీపాలు సహజంగా వరదల ప్రభావానికి ఎక్కువగా లోను అవుతున్నాయి. అదేవిధంగా తీవ్రమైన హరికేన్లు చక్రవాకాలు టైపునులు ఎక్కువగా ఎదుర్కొని అమెరికా సంయుక్త రాష్ట్రాలు, భారతదేశం, బంగ్లాదేశ్ మయన్మార్ ఇథోపియా సోమాలియా మజాంబిక్ జపాన్ ఆస్ట్రేలియా దేశాలలో ప్రతి సంవత్సరం వరదలు సంభవించే అవకాశం ఉంది.

### కొన్ని చారిత్రాత్మక వరదలు:

1: నెదర్లాండ్ 1570 ఈ దేశంలోని మూడింటి 2 ప్రాంతం సముద్రమట్టం కంటే దిగువన ఉంది .1570వ సంవత్సరంలో సంభవించిన ఆదేశ చరిత్రలోనే అతి తీవ్రమైన వరదలతో దేశ విస్తీర్ణంలో సుమారు 80 శాతం భూభాగాన్ని వరద నీరు ముంచెత్తింది. ఆ ప్రమాదంలో 3,000 మంది పౌరులు మరణించారు.

2: చైనా 1931 వ సంవత్సరంలో చైనాలోని అత్యధిక ప్రాంతం వరద ముంపుకు గురైంది. మృతుల సంఖ్య సుమారు 8 లక్షల నుండి 40 లక్షల వరకు ఇది అత్యధిక మరణాల సంభవించిన వరదగా చారిత్రిక గుర్తింపు పొందింది.

ఇవే కాకుండా ఇటీవల కాలంలో సంభవించిన కొన్ని వరదలు చైనాలో 1998లో జరిగిన వరదలు మొజంబిక దేశంలో 2000 సంవత్సరంలో జరిగిన తీవ్ర తుపానులు, గువాటే మాలలో 2003 వ సంవత్సరంలో జరిగిన అకస్మిక వరదలు, బంగ్లాదేశ్లో 2004వ సంవత్సరంలో నదులు ఉప్పొంగి ఆ దేశంలో అనేక ప్రాంతాల విజయలమయం అయిన సంఘటనలు భారతదేశంలో 2005 జూలై నెలలో ముంబై నగరంలోని ప్రాంతాలు తీవ్రమైన వరదలకు గురయ్యాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు 2005 ఆగస్టు మాసంలో అమెరికాలో సంభవించిన కత్రినా తుఫాను, ఆఫ్గనిస్తాన్ లో 2006 నవంబర్ మాసంలో అధిక వర్షపాతం మూలంగా ఆఫ్ఘనిస్తాన్ లోని చాలా ప్రాంతాలకు వరద సంభవించింది. సోమాలియాలో 2006 నవంబర్లో సోమాలియాలో సంభవించిన తీవ్రమైన వరదలలో 50 వేల మంది నిరాశ్యులయ్యారు. అలాగే భారతదేశంలో 2009 మే 26వ తేదీన పశ్చిమబెంగాల్ బంగ్లాదేశ్లో ఐలా తుఫాన్ తాకిడికి సంభవించిన తీరప్రాంత వరదల వల్ల మనదేశంలో కొన్ని వేలమంది నిరాశ్రయులయ్యారు.

### ప్రభుత్వాలు తీసుకోవలసిన వరద రక్షణ చర్యలు:

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతాలలో నాగరికత వెలుగు చూస్తున్నప్పటి నుండి ఈ ఉపద్రవం నుండి తమకు తాను రక్షించుకోవడానికి మానవుడు ప్రయత్నిస్తూనే ఉన్నాడు. అనేక శతాబ్దాలకు పూర్వమే అంటే క్రీస్తు శకం 715లో ఈజిప్ట్ దేశస్తులు భూ జలతలాన్ని కొలవడం ద్వారా వరదల సంభవించే పరిస్థితుల్లో ప్రజలు హెచ్చరించేందుకుగాను నైలు మీటర్ అనే సాధనాన్ని నిర్మించారు. నెదర్లాండ్ ఇంగ్లాండ్ జపాన్ మొదలైన అభివృద్ధి చెందిన దనికదేశాలు తమ దేశాలలో వరద తాకిడికి గురయ్య ప్రాంతాలను రక్షించేందుకు పెద్ద మొత్తాలను వెచ్చించి భారీ అవరోధాలను నిర్మించుకుంటున్నాయి. కొన్ని దేశాలు ప్రధానంగా అమెరికా సంయుక్త రాష్ట్రాలు తమ దేశంలోని వరద మైదానంలే వరద నిరోధకాలుగా ఉపయోగించుకుంటున్నాయి. సరస్సులు నదులు ఇతర జలాశయాల తీరాలే ఈ వరదమై దానాలు అమెరికాలోని వరదల ప్రభావానికి తరచుగా గురవుతూ ఈ ప్రాంతాలను ఖాళీగా వదిలిపెడతారు. పంటలు పండించరు వరద నష్టాన్ని అరికడతారు. సముద్ర తీరం వద్ద నది తీరాల వెంబడి ఉండే చిత్తడి నేలలు వరద నీటిని పీల్చుకొని కొంతకాలం నిలిపి ఉంచి నెమ్మది నెమ్మదిగా విడుదల చేయడం ద్వారా వరదలును నిరోధిస్తారు. ఈ ప్రాంతాలలో వృక్షాలను పెంచితే అవి త్వరగా సమీప ప్రాంతాలకు విస్తరించకుండా నిరోధిస్తాయి. వరద మేటలువేయడం వంటి ప్రమా దకర సంఘటన పెరిగిపోతున్నాయి. ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదల (గ్లోబల్ వార్మింగ్) బహుశా ఇందుకు ప్రధాన కారణం కావచ్చు. ప్రస్తుతం వీటి బారిన పడుతున్న ప్రజల సంఖ్య సుమారు 130 మిలియన్లు. 2025వ సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా 8 బిలియన్లకు పైగా పెరుగుతుందని అంచనా. తగిన రక్షణ చర్యలను తక్షణం చేపట్టినట్లయితే ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశం లాంటి దేశాలలో అధిక సంఖ్యలో నివసించే ప్రజానీకం వరద తాకిడికి గురై తీర ప్రాంతాలలో అధిక సంఖ్యలో నిర్మించుకున్న జనపదాలలో వరదల మూలంగా సంభవించే నష్టం పెరిగిపోతుంది . ఈ ప్రాంతాలలో పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తారు. కాబట్టి పేదరికం అనే విలయ వలయాన్ని చేదించటం మరింత దుస్సాధ్యం అవుతుంది.



పందిరి శ్రీనివాసులు,ఎంప జాగ్రఫీ
( ఉస్మానియా యూనివర్సిటీ)

# కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

## 1నుంచి ఆందోలన చేస్తామన్న రేషన్ డీలర్లు

హైదరాబాద్ :

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు– గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు–, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ స్లపై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండిరగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. చివరకు సెప్టెంబర్ నాల్గొవ తేదీన రాష్ట్రంలోని రేషన్ డీలర్లతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు, కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంగరి నాగరాజు, మల్లికార్జున్ గౌడ్, వైకుంఠం, అజిజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి

## ఎన్నికకు దూరంగా ఉండాలనేయోచనలో పార్టీ?

హైదరాబాద్ :



ఉప రా ష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్‌డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండిరటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పార్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రా నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌ఉకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరపున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరపున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ– చే యగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబోతున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రం ఇటీ–వల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు– తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఆ తన సన్నిహితలు వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.



## వ్యవహారిక భాషా ఉద్యమానికి...

# మేరు శిఖరం గిడుగు

### హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**ప్రజాస్వామిక స్వేచ్ఛ ప్రజానికానికి ఎటు వంటిదో భాషా స్వేచ్ఛ కూడా అటువంటిదేనని భావించిన గిడుగు : తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు**

**మొట్టమొదట ముండా ఉపకుటుంబ భాషను శాస్త్రీయంగా పరిశీలించినవారు గిడుగు రామమూర్తి : ఆచార్య పమ్మి పవన్ కుమార్**

**వ్యావహారిక భాషా వాదాన్ని సరైన పద్ధతుల్లో ఉపయోగించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి : ఆచార్య డి.విజయలక్ష్మి**

**సవర జాతియొక్క జీవన విధానాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించిన మహనీయుడు: ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు**



**హైదరాబాద్ (నినాదం):** గిడుగు రామమూర్తి తన జీవితమంతా తెలుగు వ్యావహారిక భాషావికాసం కోసం, సవరల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడడం కోసమే కృషి చేశారని తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. గిడుగు రామ్మూర్తి పంతులు గారి 163 వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని తెలుగు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమం కొనసాగుతున్న కాలంలో ప్రజాస్వామిక స్వేచ్ఛ ప్రజానికానికి ఎటువంటిదో భాషా స్వేచ్ఛ కూడా అటువంటిదేనని భావించి గిడుగు రామమూర్తి పంతులు ఉద్యమించారని ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు. అని అన్నారు. సవరల కోసం ప్రత్యేకమైన వ్యాకరణాన్ని రూపొందించి, స్థానిక తెగల భాషా అధ్యయనానికి గిడుగు రామమూర్తి పంతులు శ్రీకారం చుట్టారని ఆచార్య పమ్మి పవన్ కుమార్ వ్యాఖ్యానించారు. నిఘంటువులు, వ్యాకరణ రూపకల్పనకు, ఆంథ్రోపాలజీ అధ్యయనానికి ఆనాడే గొప్ప పునాదులు వేశారని ఆయన కొనియాడారు. గిడుగు రామమూర్తి పంతులు గారి వ్యావహారిక భాషా వాదాన్ని సరైన పద్ధతుల్లో ఉపయోగించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఆచార్య డి.విజయలక్ష్మి అన్నారు. సవర జాతియొక్క జీవన విధానాన్ని అత్యంత సూక్ష్మంగా పరిశీలించి, వారి జీవితాలపై ఉత్తమ కథలను రచించారని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు.







ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపక వర్గం ఆచార్య గోనానాయక్, ఆచార్య వారిజారాణి, ఆచార్య త్రివేణి, ఆచార్య భూక్యా తిరుపతి, డా.భుజంగరెడ్డి, డా.పి.విజయ్ కుమార్, డా.బాశెట్టి లత, డా.డి.విజయకుమారి, పరిశోధక విద్యార్థులు, ఎం.ఏ.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని గిడుగు రామమూర్తి పంతులు గారికి నివాళులు అర్పించారు.







# బీట్ రూట్ జ్యూస్

## రోజూ ఎంత మోతాదులో తాగాలి..?

బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. బీట్‌రూట్‌ను కొందరు వేపుడు చేస్తారు. కొందరు కూరగా చేసుకుని తింటే కొందరు సలాడ్ రూపంలో తింటారు. బీట్‌రూట్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. బీట్‌రూట్‌ను నేరుగా తినడం ఇష్టం లేకపోతే దాన్ని జ్యూస్‌గా చేసుకుని రోజూ తాగవచ్చు. రోజూ కనీసం 100 ఎంఎల్ మోతాదులో బీట్‌రూట్ జ్యూస్‌ను తాగితే చాలు, అనేక లాభాలు కలుగుతాయి. బీట్ రూట్ జ్యూస్‌ను సాధారణంగా ఉదయం సేవిస్తే మంచిది. దీంతో అనేక లాభాలను పొంద వచ్చు. శరీరానికి పోషకాలు లభిస్తాయి. ఆరోగ్యంగా ఉంటా రు. వ్యాధుల నుంచి బయట పడతారు.

**గుండె ఆరోగ్యానికి..** బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి నైట్రేట్స్ లభించి మన శరీరంలో అవి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బీట్ రూట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే నైట్రేట్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి మన శరీరంలోని కణాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో కణాలకు ఆక్సిజన్ సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. శారీరక శ్రమ చేసేవారికి, వ్యాయామం చేసే వారికి బీట్ రూట్ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరానికి మళ్లీ చురుకుదనం వస్తుంది. మళ్లీ ఎలాంటి అలసట లేకుండా పని చేయగలుగుతారు.

**షుగర్ సమస్యకు..** బీట్ రూట్‌లో బీటాలెయిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి బయట పడేస్తాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్ రూట్ చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ జ్యూస్‌ను తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ అదుపులో ఉంటుంది. బీట్ రూట్‌లో అధికంగా ఉండే బీటాలెయిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. వాపులకు గురికాకుండా చూస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు.

**ఏ సమయంలో తాగాలి..?** బీట్ రూట్‌లో ఉండే బీటాలెయిన్ అనే సమ్మేళనం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్ రూట్ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ చేసేవారు తమ పనులకు ఒక గంట ముందు ఈ జ్యూస్‌ను తాగితే మేలు జరుగుతుంది. బీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజుకు 200 ఎంఎల్ వరకు తాగవచ్చు. కానీ బీట్ రూట్ జ్యూస్‌ను అధికంగా సేవిస్తే విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి.






## అమెరికా నుంచీ భారీగా

# చమురు కొనుగోళ్లు..?

ఆకర్షణీయమైన ధరల కారణంగా ఈ నెలలో భారత్ సంస్థలు అమెరికా నుంచి పెద్ద ఎత్తున చమురు కొనుగోళ్లు చేపట్టినట్లు తెలుస్తోంది. వాణిజ్య యుద్ధం వేళ ఆ లోటును తగ్గించుకొనేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అమెరికాలోని డబ్ల్యూటీఐ క్రూడ్‌ను 5 మిలియన్ డాలర్ల మేరకు కొనుగోలు చేసేందుకు ఆర్డర్ పెట్టింది. దీని డెలివరీలు అక్టోబరు, నవంబరులో రానున్నాయి. ఇప్పటికే భారత్ పెట్రోలియం లిమిటెడ్ కూడా డబ్ల్యూటీఐ చమురును 20 లక్షల బ్యారెళ్లను కొనగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో 2లక్షల పీపాలకు ఆర్డర్ పెట్టింది. భారత రిఫైనరీలు సహా ఆసియా దేశాల్లోని కంపెనీలు డబ్ల్యూటీఐ చమురును తక్కువ ధరలకు కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించినట్లు ఈ ఆర్డర్లు పెట్టారు. తమ నుంచి ఎక్కువ చమురు కొనుగోలు చేయాలని చాలా రోజులుగా భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. ట్రంప్ టారిఫ్‌లు విధించడంతో ఈ ఒత్తిడి మరింత పెరిగింది.

### ట్రంప్‌వి ఏకపక్ష చర్యలు: పీయూష్ గోయల్

ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయా పరిశ్రమలకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు వివిధ దేశాలతో చర్చలు జరుపుతోంది. భారత్ బిల్డ్‌కాన్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అమెరికా ఏకపక్షంగా చర్యలు తీసుకొందని విమర్శించారు. ఈ క్రమంలో ఒమన్‌తో స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందాలపై చర్చలు చివరి దశకు చేరాయని వెల్లడించారు. ఇక భారత్‌తో ఒప్పందం కుదుర్చుకొనే అంశాన్ని ఖతార్ కూడా పరిశీలిస్తోందని తెలిపారు. ''ప్రస్తుత పరిస్థితుల్లో మీరు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కోకుండా చూసేందుకు భారత్ కట్టుబడి ఉంది'' అని పేర్కొన్నారు. వివిధ పరిశ్రమల భాగస్వాములు టారిఫ్‌లతో ఎంతమేర ప్రభావితమయ్యారో గుర్తించి ప్రభుత్వానికి వివరించాలని గోయల్ వెల్లడించారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో అవకాశాలను గుర్తించడానికి వాణిజ్య శాఖ వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతోందన్నారు. దేశీయంగా వినిమయాన్ని పెంచేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జీఎస్టీ సంస్కరణలను ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. మార్పుల ప్రభావం చాలా త్వరగా కనిపిస్తోందని.. ఇవి దేశీయంగా తయారీ రంగానికి సాయపడతాయని వెల్లడించింది. ప్రస్తుతం ఐరన్ ఓర్, స్టీల్ ఇండస్ట్రీ 60 మిలియన్ టన్నుల ఉక్కు ఎగుమతికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఈ రంగంలో మనం వివిధ దేశాలకు సరఫరా చేయవచ్చని చెప్పారు.

## జియో ఫ్రేమ్స్.. జియో పీసీ..

# హాట్‌స్టార్‌లో వాయిస్ ప్రింట్!

రిలయన్స్ వార్షిక సాధారణ సమావేశంలో ఎప్పటిలానే కీలక ప్రకటనలు వెలువడ్డాయి. టీవీని కంప్యూటర్‌గా మార్చుకునే జియో పీసీ.. జియో ఫ్రేమ్స్ పేరిట స్మార్ట్ గ్లాసెస్‌ను తీసుకొస్తున్నట్లు ముకేశ్ అంబానీ తనయుడు ఆకాశ్ అంబానీ వెల్లడించారు. దీంతో పాటు జియో హాట్‌స్టార్‌కు ఏఐ సొబగులు అద్దుతూ మరికొన్ని కొత్త ఫీచర్లను జోడిస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్, వాల్ట్ డిస్నీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ రెండో అతిపెద్ద వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా అవతరించిందని ఆకాశ్ అంబానీ తెలిపారు. ఇతర దేశాలకూ విస్తరిస్తామని చెప్పా రు. అలాగే, జియోస్టార్‌లో రియా పేరుతో కొత్త ఏఐ అసిస్టెంట్‌ను జోడిస్తున్నట్లు తెలిపారు. ఇది కంటెంట్‌ను వెతకడానికి దోహదపడుతుందని చెప్పారు. మీకు కావాల్సిన ఎపిసోడ్స్‌ను స్క్రోల్ చేయకుండా వాయిస్ కమాండ్స్‌తో సెర్చ్ చేయొచ్చని తెలిపారు. దీంతో పాటు 'వాయిస్ ప్రింట్' అనే మరో ఏఐ టూల్‌ను కూడా జోడిస్తున్నట్లు తెలిపారు. వాయిస్ క్లోనింగ్, లిప్‌సింక్ టెక్నాలజీ ద్వారా నచ్చిన భారతీయ భాషలో నటులు, ప్లేయర్లు మాటలు వినొచ్చని ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు. దీంతో పాటు మ్యాక్స్‌వ్యూ 3.0ను కూడా ఈ సందర్భంగా ప్రదర్శించారు. జియో పీసీకి సంబంధించి కూడా ఏజీఎంలో ప్రకటన వెలువడింది. టీవీని సులువుగా పర్సనల్ కంప్యూటర్‌గా మార్చుకోవచ్చని జియో ప్రతినిధి తెలిపారు. కేవలం కీబోర్డును జియో సెటాప్‌నకు కనెక్ట్ చేసుకుని మీ టీవీని వర్చువల్ కంప్యూటర్‌గా మార్చుకోవచ్చు.



ఎంతవాడితే అంతకే చెల్లించాలని ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు. మీ అవసరాలకు అనుగుణంగా ఎక్కడి నుంచైనా ఈ క్లౌడ్ పీసీని యాక్సెస్ చేయొచ్చని తెలిపారు. ఈ పీసీ ఎప్పుడూ అప్–టు–డేట్‌గా ఉంటుందని తెలిపారు. కావాలంటే మెమొరీ, స్టోరేజీ, కంప్యూటింగ్ పవర్‌ను అవసరాలకు అనుగుణంగా పెంచుకోవచ్చన్నారు. ఏజీఎం వేదికగా జియో ఫ్రేమ్స్ పేరిట స్మార్ట్ కళ్లజోడును ఆకాశ్ అంబానీ ప్రకటించారు. దీని సాయంతో కాల్స్ చేసుకోవచ్చు. ఫొటోలు తీసుకోవచ్చు. ఎలాంటి ఇయర్‌ఫోన్స్ లేకుండానే మ్యూజిక్‌ను ఆనందించొచ్చు. ఇందులో బిల్ట్ ఇన్‌గా జియో వాయిస్ ఏఐ ఉంటుంది. ఈ స్మార్ట్‌గ్లాస్ అన్ని భారతీయ భాషలకు సపోర్ట్ చేస్తుంది. అయితే, జియో ఫ్రేమ్స్ ధర, ఇతర వివరాలు వెల్లడించలేదు. రేబన్ ఇప్పటికే ఈ తరహా స్మార్ట్‌గ్లాసెస్‌ను దేశీయ మార్కెట్‌లోకి రూ.29,900కు లాంచ్ చేసింది. దీని ధర ఎంత నిర్ణయిస్తారో చూడాలి. జియో వెబ్‌సైట్‌లో ఇంట్రెస్ట్ రిజిస్ట్రేషన్ ఆప్షన్ అందుబాటులోకి తెచ్చారు.

## 64 పైసలు తగ్గి ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి రూపాయి విలువ



భారత రూపాయి విలువ శుక్రవారం (ఆగస్టు 29న) అమెరికన్ డాలర్‌తో పోల్చితే రూ.88కి చేరుకుని ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. అమెరికా భారతదేశంపై విధించిన భారీ సుంకాలు ఈ పతనానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. ట్రేడింగ్ సమయంలో రూపాయి విలువ 64 పైసలు తగ్గి, ఒక డాలర్‌కు రూ.88.29 స్థాయికి చేరింది. ఇది ఇప్పటివరకు అత్యంత తక్కువ స్థాయి. అయితే, మధ్యాహ్నం 2:10 గంటల సమయానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డాలర్లను విక్రయించడం ద్వారా రూపాయికి కొంత మద్దతు లభించింది. దీంతో రూపాయి విలువ రూ.88.12 వద్ద ట్రేడైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రూపాయి ఒక డాలర్‌కు రూ.87.95 వద్ద ఆల్–టైమ్ కనిష్ఠ స్థాయిని తాకింది. 2025లో ఇప్పటివరకు రూపాయి విలువ 3% తగ్గింది. దీంతో ఆసియాలో అత్యంత బలహీనమైన కరెన్సీగా రూపాయి మారింది. శుక్రవారం నాడు చైనీస్ యువాన్‌తో రూపాయిని పోలిస్తే రికార్డు కనిష్ఠ స్థాయికి చేరింది. అమెరికా భారత వస్తువులపై విధించిన భారీ సుంకాలు భారత ఆర్థికవృద్ధి, విదేశీ వాణిజ్యాన్ని దెబ్బతీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వారం అమెరికా భారత వస్తువులపై అదనంగా 25% సుంకం విధించింది, దీంతో మొత్తం సుంకం 50%కి చేరింది. ఆర్థికవేత్తల అభిప్రాయం ప్రకారం, ఈ టారిఫ్‌లు ఒక సంవత్సరం కొనసాగితే భారత్ జీడీపీ వృద్ధి 0.6% నుంచి 0.8% వరకు తగ్గే అవకాశం ఉంది. భారత్ అమెరికాకు చేసే ఎగుమతులు మొత్తం జీడీపీలో 2.2%. టారిఫ్‌ల కారణంగా దుస్తులు, జ్యువెలరీ వంటి కార్మిక ఆధారిత రంగాలు ఎక్కువగా నష్టపోతాయి. దీనివల్ల ఉద్యోగాలు తగ్గిపోయి, ఆర్థిక నష్టాలు పెరగవచ్చు. టారిఫ్‌ల వల్ల ఎగుమతులు తగ్గితే, భారత ట్రేడ్ బ్యాలెన్స్‌పై మరింత ఒత్తిడి పడుతుందని నిపుణులు అంటున్నారు. రూపాయి విలువ తగ్గడం వల్ల దిగుమతి చేసుకునే వస్తువులు ఖరీదవుతాయి. విదేశీ ప్రయాణం, విదేశాల్లో చదువు కూడా ఖరీదవుతుంది. ఉదాహరణకి ఒకప్పుడు డాలర్ విలువ రూ.50 ఉండగా ఇప్పుడు అది రూ.88కి చేరింది. అంటే ఫీజులు, నివాస ఖర్చులు, ఆహారం వంటి అన్ని విషయాల్లో కూడా ఖర్చు పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

## నెలకు రూ.10 వేలు సంపాదించే

# సెక్యూరిటీ గార్డుకు రూ. 3.14 కోట్ల నోటీసు





నెలకు రూ.10 వేలు జీతం సంపాదించే ఓ ప్రైవేటు కంపెనీ సెక్యూరిటీ గార్డుకు కోట్ల రూపాయల పన్ను నోటీసు జారీ అయిం ది. కాన్పూర్‌కు చెందిన చెందిన ఓమ్‌జీ శుక్లా అనే సెక్యూరిటీ గార్డుకు ఢిల్లీ సెంట్రల్ జీఎస్టీ శాఖ ఏకంగా రూ.3.14 కోట్ల నోటీసు పంపింది. నోటీసు ప్రకారం ఆయన పేరుపై రూ.17.47 కోట్ల టర్నోవర్‌తో వస్త్ర వ్యాపారం నడుస్తోందని రికార్డుల్లో నమోదు చేశారు. సుమారు రెండు వారాల క్రితం ఢిల్లీ సీజీఎస్టీ కార్యాలయం నుంచి ఒక పేజీ నోటీసు వచ్చినట్లు శుక్లా మీడియాకు తెలిపారు. ఆ తర్వాత ఆగస్టు 21న పోస్టుమాన్ మరోసారి 32 పేజీల సమగ్ర నోటీసును అందజేశాడు. అందులో ఆయన పేరు, చిరునామా, పాన్ నంబర్ ఉండటమే కాకుండా, ప్రధాన వస్త్ర వ్యాపారిగా చూపిస్తూ ఏడు రోజుల్లో పన్ను శాఖ ఎదుట హాజరుకావాలని ఆదేశించారు. ''నెలకు రూ.10 వేలు సంపాదించే నాకు రూ.3.14 కోట్ల పన్ను నోటీసు వచ్చింది. ఎవరో నా పాన్‌కార్డ్ వినియోగించి నా పేరుతో కంపెనీలు రిజిస్టర్ చేశారు. రూ.17 కోట్ల వ్యాపారం చేసి పన్ను చెల్లించలేదు. తొలుత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా.. వారు సీజీఎస్టీ అధికారులను సంప్రదించాలని చెప్పారు'' అని తెలిపారు.

తనపై పెరుగుతున్న ఒత్తిడిని తట్టుకోలేక శుక్లా కాన్పూర్‌లోని సీజీఎస్టీ కార్యాలయానికి కమిషనర్ రోషన్‌లాల్‌ను కలిశారు. ఆయనకు పరిస్థితిని వివరించారు. తనపై వచ్చిన ఆరోపణలతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని ఆయన శుక్లాను కోరారు. ''ఈ విషయంపై స్వతంత్ర విచారణ జరగాలి. ఇప్పుడు నేను బాధితుడిని.. రేపు ఇంకొకరికి ఇటువంటి పరిస్థితి రావొచ్చు. ఎవరూ ఇలాంటి మోసానికి గురికాకూడదు. నేరస్థులకు కఠిన శిక్ష పడాలి'' అని శుక్లా డిమాండ్ చేశారు. ఇది శాఖ తప్పిదమా, నా డాక్యుమెంట్లను దుర్వినియోగం చేసిన వారి తప్పా? అని ప్రశ్నించారు.

## జియో ఫ్రేమ్స్.. జియో పీసీ..

# హాట్‌స్టార్‌లో వాయిస్ ప్రింట్!



రిలయన్స్ ఇండస్ట్రీస్ టెలి కమ్యూనికేషన్ సంస్థ జియో పబ్లిక్ ఇష్యూకు కు రానుంది. 2026 తొలి అర్ధభాగంలో తమ ఐపీఓకు వస్తున్నట్లు రిలయన్స్ సీఎండీ ముకేశ్ అంబానీ వార్షిక సమావేశంలో ప్రకటించారు. పెట్టుబడిదారులకు ఇది అత్యంత విలువైన అవకాశమని అభివర్ణించారు. జియో ఎప్పుడూ ఐదు హామీలకు కట్టుబడి ఉంటుందని ముకేశ్ అంబానీ అభివర్ణించారు. జియో ప్రతి భారతీయుడిని మొబైల్, హోమ్ బ్రాడ్‌బ్యాండ్‌తో కలుపుతుందని, ప్రతి గృహాన్ని డిజిటల్ సేవలు (స్మార్ట్ హోమ్, జియో టీవీ ప్లస్, జియో టీవీ ఓఎస్) సౌకర్యవంతంగా చేస్తుందన్నారు. ప్రతి వ్యాపార వేదికను సరళంగా, సురక్షితంగా డిజి టైజ్ దిశగా తీసుకెళ్తుందని చెప్పారు. భారత్ లో కృత్రిమ మేధ విప్లవాన్ని చాటి చెబుతుందన్నారు. భారత్ బయట కూడా జియో విస్తరిస్తుందని ముకేశ్ ప్రకటించారు. ప్రస్తుతం ఉన్నదాని కంటే సంస్థ భవిష్యత్తు మరింత దేదీప్యమానంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం దీనికి ఉన్న 500 మిలియన్ల కస్టమర్ల సంఖ్య అమెరికా, యూకే, ఫ్రాన్స్ జనాభాకంటే అధికమని జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు. 2019లో వాటాదారుల సమావేశంలో ముకేశ్ అంబానీ మా ట్లాడుతూ ఐదేళ్లలో తమ టెలికామ్, రిటైల్ వ్యాపారాలను లిస్టింగ్ చేస్తామని చెప్పారు. ఆ తర్వాత నుంచి ఎటువంటి అప్‌డేట్ లేదు. దీంతో స్పష్టత కోసం ఇన్వెస్టర్లు ఎదురు చూస్తున్నారు. ఈ నేప థ్యంలో తాజాగా ఏజీఎంలో ముకేశ్ ప్రకటన వారిలో ఉత్సాహం నింపింది. బ్రోకరేజీ సంస్థ సిటీ జియో విలువను 120 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. ఇది ఐపీఓకు వస్తే భారత్ చరిత్రలో అతిపెద్ద ఇష్యూల్లో ఒకటిగా నిలుస్తుందని పేర్కొంది.

## మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య రక్షణే మా ప్రథమ కర్తవ్యం

### జెఎంసి కమిషనర్ వసంత



**జవహర్‌నగర్, ఆగస్టు 29 (నినాదం):** కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ సానిటరీ వర్కర్స్ ఆరోగ్య రక్షణ, వారి సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యం అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్ .వసంత పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ కి వర్షాకాల సీజన్ దృష్ట్యా యూనిఫారాలు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్స్ ఆరోగ్యాన్ని, వారి సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ వర్కర్స్ ఆరోగ్యాలను మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని వారి సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లలిత, మున్సిపల్ డి ఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్ప, కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో శ్యామ్ సుందర్‌కు పీహెచ్‌డీ



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 29 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మంచి శ్యామ్ సుందర్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్, థియాజోలిడినోన్స్ యొక్క సంశ్లేషణ, లక్షణ, థియాజోలిడినోన్ భాగం యొక్క జీవసంబంధమైన, డాకింగ్ అధ్యయనాలపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. పర్యావరణ అనుకూల రసాయన శాస్త్రం, ఔషధ రసాయన శాస్త్రం.. రెండింటిలోనూ ఈ అధ్యయనం ద్వారా గణనీయమైన కృషి చేశారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. తేలికపాటి, గది ఉష్ణోగ్రత పరిస్థితులలో పునర్వినియోగపరచదగిన సిలికా మద్దతు గల ఫాస్ఫోమాలిబ్డిక్ యాసిడ్ ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి డాక్టర్ శ్యామ్ సుందర్ బెంజోక్సాజోల్స్, బెంజోథియాజోల్స్ ను సంశ్లేషణ చేయడానికి సమర్థవంతమైన పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలియజేశారు. ఈ వినూత్న ప్రక్రియ సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే వేగవంతమైన ప్రతిచర్య సమయాలు, అధిక దిగుబడి, పర్యావరణ అనుకూల ప్రయోజనాలను అందిస్తోందన్నారు. ఈ అధ్యయనం తరువాతి దశలో, డాక్టర్ శ్యామ్ నూతన థియాజోలిడిన్-2,4-డయోన్ ఉత్పన్నాల శ్రేణిని రూపొందించి, సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. వాటిలో చాలా గ్రామ్-పాజిటివ్ వ్యాధికారకాలకు వ్యతిరేకంగా శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్ చర్యను చూపించాయని, తదుపరి తరం యాంటీ బాక్టీరియల్ ఏజెంట్ల అభివృద్ధికి కొత్త అవకాశాలను ఇస్తున్నాయని వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్రీడలతో ఉత్తమ భవిష్యత్‌కు సాకారం

### సీఆర్పీఎఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ డి.అపర్ణ



**జవహర్‌నగర్ ఆగస్టు 29 (నినాదం):** క్రీడలతోనే ఉత్తమ భవిష్యత్తు, ఉజ్వల భవిత సాకారం అవుతుందని విద్యార్థులు చిన్నప్పటినుండే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సిఆర్పిఎఫ్ పాఠశాల ప్రిన్సిపల్ డి .అపర్ణ పిలుపునిచ్చారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సిఆర్పిఎఫ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక కాగా శుక్రవారం క్యాంపస్ ఆవరణలో ప్రిన్సిపల్ అపర్ణ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణంలో చదువును అందిస్తున్నామని, సిఆర్పిఎఫ్ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఐదు మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక అవ్వడంలో తీర్చిదిద్దిన ఘనత ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖరకే దక్కిందని ఆయన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరిశంకర్, ఆశాజీ కుమార్, కిషోర్ కుమార్, భాస్కర్ రెడ్డి, ఈశ్వరరావు, వెంకట్రాజు, గోపాలకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

### కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా వసతుల నిర్వహణ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 29 (నినాదం):** దశాబ్దాల కాలంగా కాలుష్యంతో సహజీవనం చేసి అంతు చిక్కని వ్యాధులు, అనారోగ్యాలతో ఇటు ఆర్థికంగా అటు ఆరోగ్యపరమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు, కార్మికులకు సాంత్వన చేకూరుస్తూ 300 కోట్ల రూపాయలతో పటాన్ చెరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని.. అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం ఆస్పత్రి అధికారులతో కలిసి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు ఆధునిక వసతులతో.. అత్యాధునిక వైద్య చికిత్సలతో.. లక్ష చదరపు అడుగుల్లో.. జి ప్లస్ టు అంతస్తుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడం జరిగిందని తెలిపారు. హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించేందుకు సలహాలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ నియంత్రణలో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధులను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణులైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. దీంతోపాటు ప్రధానంగా పారిశ్రామికవాడల్లో జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఇందులో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్‌గా వినాయక నిమజ్జనం

### శామీర్‌పేట్ చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలన

### అధికారులకు సిబ్బందికి సూచనలు చేసిన కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి, ప్రతినిధి, ఆగస్టు29,(నినాదం):** వినాయ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ చెరువులో నిర్వహిస్తున్న ఏర్పాట్లను అడిషినల్ డిసిపి పురుషోత్తంతో కలిసి కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్ గా వినాయ నిమజ్జనాన్ని జరుపుకోవాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బి వారు నిర్మిస్తున్నరోడ్డును పరిశీలించి, వినాయక వాహానాల రాకపోకలకు సరిపడే విధంగా రోడ్డు నిర్మించాలని సూచించారు. చెరువులో నీటి శాతం పెరిగినందున నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్ పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. చెరువు దగ్గరరెండు పాయింట్లలో క్రేన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, లైటింగ్, శానిటేషన్, వైద్య సదుపాయం, త్రాగునీరు, టాయిలెట్లు అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కంటె ఎక్కువ వినాయక విగ్రహాలు నిమజ్జనం అవుతాయని అందుకనుగుణంగ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు, ట్రాఫిక్ బందోబస్తు, ఫైర్ శాఖల వారు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా ఆనందోత్సహాలతో జరుపుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని కలెక్టర్ అన్నారు. చెరువు పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, అర్ అండ్ బి అధికారి శ్రీనివాస్ మూర్తి, శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మధుసూదన్, విద్యుత్తు శాఖా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు పదవికాలంలో ప్రజలకు చేసిన మేలు విలువైనది

### కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి, ఆగస్టు29,(నినాదం):** మన విధి నిర్వహాణలో మనం చేయగలిగినంత మంచి, సహాయం ప్రజలకు చేయాలని అందులో భాగంగానే జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు తన పదవి విరమణ రోజు కూడా తన వంతుగా సైక్లింగ్ లో బాలికలు రాణించాలనే సదుద్దేశ్యంతో వారికి సైకిళ్లు ఇప్పించాలని ఫైల్ పెట్టి అనుమతి పొందినారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశ మందిరంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు ను శాలువ, పూల బొకెతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ 35 సంవత్సరాల సుదీరా ప్రయాణం చేసి తన కేరీర్ ను విజయవంతం చేసుకొని మిగిలిన ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు దాదాపు 14 జిల్లాలలో తన సేవలను అందించారన్నారు. ప్రతి ఉద్యోగి తన సర్వీసు కాలంలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరితో గౌరవంగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కించేందుకు తనవంతు సహాకారాన్ని అందించాలన్నారు. మనం వెనక్కి తిరిగి చూసుకుంటే మనం సంపాదించుకున్న పేరు, మంచితనం కనపడాలని కలెక్టర్ అన్నారు. పదవి విరమణ అనంతరం గోపాల్ రావు తన కుటుంబానికి, తన వ్యక్తిగతంగా సమయం కేటాయించి ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కలెక్టర్ కోరుకున్నారు. ముందుగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతిని పురస్కరించుకొని ఆయన ఫోటొకు జిల్లా కలెక్టర్ పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ,డిఎం అండ్ హెచ్ఓ ఉమాగౌరీ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి,సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎఓరాంమోహాన్, ఎల్డిఎం శివప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతల చేయూత



**కోదాడ,ఆగస్టు 29(నినాదం):** అనంతగిరి మండలంలోని బొజ్జగూడెం తండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వస్తువుల రూపంలో దాతలు చేయూతన అందించారు. కోదాడ పట్టణానికి చెందిన కుర్రి సీతారాములు జ్ఞాపకార్థం కుమారులు నాగరాజు ,శ్రీనివాస్ పాఠశాలలోని చదువుతున్న 50 మంది విద్యార్థులకు బ్యాగులు, అనంతగిరి మాజీ వైసీపీ ధారావత్ రామ సహకారంతో విద్యార్థులకు ఐడి కార్డులు, ఎన్నారై ప్రవీణ్ సహకారంతో విద్యార్థులకు షూస్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలు అనేకమంది విద్యార్థులను ఉన్నత స్థానాలలో నిలబట్టేందుకు కృషి చేశాయన్నారు. తాము అనుకున్న లక్ష్యానికి చేరిన విద్యార్థులు తప్పనిసరిగా వారి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో భాగస్వాములు కావాలని కోరారు. బొజ్జగూడెం తండా ప్రభుత్వ పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలను అభినందించారు. దాతలను సమన్వయ పరిచిన పాఠశాల ఉపాధ్యాయుడు రంగారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం, బొజ్జగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్, వీరబాబు, సత్యవతి పాల్గొన్నారు.

## ఘనంగా 36వ ప్రాంతీయ స్థాయి యువ పార్లమెంట్ పోటీలు

### పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ వేదిక



**అల్వాల్, ఆగస్ట్ 29( నినాదం):** 36వ ప్రాంతీయ స్థాయి యువ పార్లమెంటు పోటీ లకు తిరుమలగిరి లోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం వేదిక సికింద్రాబాద్ తిరుమలగిరి లోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం లో వేదికగా నిర్వహిస్తున్న 36 వ ప్రాంతీయ స్థాయి యువ పార్లమెంటు పోటీలకు హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ఎనిమిది కేంద్రీయ విద్యాలయాల నుండి 480 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుకట్‌పల్లి మాజీ ఎం ఎల్ఏ డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ విచ్చేశారు. ప్రిన్సిపల్ కే చంద్రశేఖర్ ముఖ్యఅతిథికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి చర్చా నైపుణ్యాలు పార్లమెంటరీ ప్రవర్తనను ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో పికెట్ కెవి, గచిబౌలి కెవి,గోల్కొండా 2 కెవి, 1 శ్రీంజయనగర్ 1 కెవి, ఒంగోల్ కెవి, నెల్లూరు కెవి, కంచన్‌బాగ్ కెవి లనుండి 480 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ఎస్ఎంటి రూపొందించబడింది అని అన్నారు. ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ ఈ పోటీ యువత యొక్క స్వరాన్ని విజయవంతంగా ప్రతిబింబిస్తుంది, విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వం, దేశభక్తిని ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలను హైదరాబాద్ కెవిఎస్ ఆర్ఓ అసిస్టెంట్ కమిషనర్ పి. అనురాధ, బొలరం కెవి ప్రిన్సిపాల్ వీనా రోట్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా అభ్యంతరాలను నేటివరకు స్వీకరిస్తాం

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్




**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 29 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితానుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితాలో అభ్యంతరాలు వున్నా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. వచ్చే నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని తాండాలలో పోలింగ్ బూత్ లు దాదాపు 5 కిలో మీటర్ల పరిధిలో వున్నాయని, కొత్తూరు తదితర ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి దగ్గరనే పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సత్తు వెంకట రమణారెడ్డి, నిట్టు జగదీశ్వర్, బీజేపీ అధ్యక్షులు రాంభూపాల్ గౌడ్, ఎన్.మల్లారెడ్డి, బోసుపల్లి ప్రతాప్, సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, బి. సామ్యేల్, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు, టీడీపీ నాయకులు జె. రవీందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ముందు చూపు లేకనే యూరియా కొరత

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




**మిర్యాలగూడ ఆగస్టు 29(నినాదం):** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ముందు చూపు లేకనే యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేక ఇండ్లు కోల్పోయి నిరాశరాయులైయారన్నారు. విష జ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం బత్తాయి పంటకు ధర కల్పించకపోవడం, రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతో బత్తాయి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు. బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరుశురాములు, నాయకులు అప్పారావు, నగేష్, పి .అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**వికారాబాద్, ఆగస్టు 29 (నినాదం):** వికారాబాద్ జిల్లా పరిధిలోని కోట్ పల్లి వాగులో జరిగిన ఘటన విషాదకరంగా మారింది. ఈనెల 27వ వాగులో పడిపోయిన చాకలి సంగమేశ్వర్ మృతదేహం కోసం దారూర్ సీఐ రఘురాములు పర్యవేక్షణలో, జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్, ప్రోగ్రెసివ్ తెలంగాణ ఫౌండేషన్, కోట్ పల్లి బోటింగ్ లైఫ్ గార్డ్స్ సహకారంతో గాలింపు కొనసాగింది. ఎట్టకేలకు శుక్రవారం గల్లంతైన సంగమేశ్వర్ మృతదేహం వాగులో కొంత దూరంలో లభ్యమైంది. వెంటనే శవాన్ని వెలికితీసి మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎస్ ఐ శైలజ పర్యవేక్షణలో పోస్టుమార్టం నిర్వహించారు మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. రెండు రోజులుగా ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

## వినాయక వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఏసీపి బాలగంగిరెడ్డి



**అల్వాల్, ఆగస్టు 29 (నినాదం):** వినాయక వేడుకలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా వినాయక మంటపాల నిర్వాహకులు ప్రజలు భక్తులు సహకరించాలని ఏసీబీ బాలగంగిరెడ్డి అన్నారు. ఏసీపిమాట్లాడుతూ ప్రతి గణేష్ మంటప నిర్వాహకులు పోలీసుల నిబంధన లు కచ్చితంగా పాటించాలన్నారు. నిమగ్నం రోజు వరకు పోలీసులకు సహకరించాలని అన్నారు. వినాయక వేడుకలను భక్తిశ్రద్ధలతో ఆత్మాత్మిక శోభ వెల్లువిరిసెల నిర్వహించుకోవాలన్నారు. అల్వాల్ సర్కిల్లో 630 మంటపాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు సుమారు 500 వరకు వినాయక విగ్రహాలను చెరువులో నిమగ్నం చేసినట్లు ఆయన తెలిపారు. వినాయక నిమగ్నం కోసం మూడ క్రేన్లు అందుబాటులో ఉన్నాయన్నారు.


## సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలో ఆర్వో ప్లాంట్

### ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభం



**జవహర్‌నగర్, ఆగస్టు 29 (నినాదం):** కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులను కల్పించడం ఎంతో సంతోషకరమని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ జిల్లా కాప్రా మండల పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బిపిసిఎల్) సి ఎస్ ఆర్ నిధులతో స్కూల్ ఫర్నిచర్ ఆర్వో ప్లాంట్ ను సమకూర్చారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ జవహర్ నగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నరసింహ, అజముద్దీన్, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, బిజెపి నాయకులు విక్రం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, మహేందర్ యాదవ్, రంగుల శంకర్, సంతోష్ గుప్తా, జవహర్ నగర్ అధ్యక్షుడు కమలాకర్, మహిత స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణతో దర్శనమిచ్చిన సిద్ధి గణపతి



**జిన్నారం/పటాన్‌చెరు, ఆగస్టు 29 (నినాదం):** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రుద్రారం గ్రామ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం పంచామృత అభిషేకము, విశేష పితవర్ణంలో ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్న సిద్ధి గణపతి ప్రతిరోజు మహా యాగ హోమం పాల్గొన్న దేవస్థాన ఈవో లావణ్య,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు విశేష అభిషేకాలు అలంకరణతో పల్లకి సేవ వివిధ సాంస్కృతి సాంప్రదాయ భక్తిశ్రద్ధలతో భజన సంకీర్తనలతో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని ఆలయ ఈవో లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ ఏవో లావణ్య ఆలే కమిటీ సభ్యులు భక్తులు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విఘుశ్వరుడికి పూజలు



**అల్వాల్, ఆగస్టు 29 (నినాదం):** మచ్చ బొల్లారంలోని లోని రెడ్డి బస్తీలో విఘ్నేశ్వర యూత్ అససియేషన్‌లో వినాయకునికి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపతిని పూజించాలి



**మహేశ్వరం, ఆగస్టు 29 (నినాదం):** భక్తి శ్రద్ధలతో బొజ్జ గణపతిని పూజించాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి పెద్ద గణేష్ మండపం దాత జటావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాన్ని సందర్శించి ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో ప్రత్యేక పూజలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సాంప్రదాయ సామాజిక సాంఘిక ఆర్థిక అభివృద్ధి చెందుతున్న భక్తులు గణపతి నవరాత్రుల ఉత్సాహం ఆనందంగా చిన్న పెద్ద తేడా లేకుండా అత్యంత వైభవంగా బొజ్జ గణపతి వేడుకలు ఉత్సాహంతో జరుపుకోవాలని తెలియజేశారు. మన సంస్కృతి జాగ్రత్తల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బాధ్యత అన్నారు. మనమంతా కలిసి మెలిసి ఆనంద ఉత్సాహాలతో పండుగలను జరుపుకోవాలి అన్నారు. ఏదైనా సంఘటన జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు పిల్లలు పెద్దలు భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి



**జమ్మికుంట, ఆగస్టు 29 (నినాదం):** వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఇంటి నిర్మాణానికి సంబంధించి సంబంధించి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. బాధితుడు ఏసీబీని సంప్రదించగా, వల పన్నిన అధికారులు నాగరాజును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ కరీంనగర్ డీఎస్పీ విజయ్‌కుమార్ వెల్లడించారు. కార్యదర్శిని ఏసీబీ అధికారులు అరెస్టు చేయడంతో చల్లూరు గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ముందు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను హుజురాబాద్ ఇన్చార్జి ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి శుక్రవారం పరిశీలించారు. జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ లతో కలిసి ఎసిపి నాయిని చెరువు ప్రాంతంలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రిస్క్యూ టీం ను అందుబాటులో ఉంచుకోవాలని చెరువులో నీటిమట్టం ఎక్కువగా ఉన్నందున క్రేన్ సహాయంతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. చెరువుకట్టపై నిమజ్జన వాహనాలు రావడానికి వీలుగా పకడ్బందీ ఏర్పాటు చేయాలని ముఖ్యంగా విద్యుత్ ఏర్పాట్లను సక్రమంగా చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిమజ్జనం జరిగే విధంగా నిర్వాహకులు సహకరించాలని కోరారు. మద్యం సేవించి నిమజ్జనం ర్యాలీలో పాల్గొనకూడదని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం):** కరీంనగర్ పట్టణంలోని పారమిత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ద్యానచంద్ జన్మదినోత్సవ సందర్భంగా పారమిత పాఠశాలలడైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, సమన్వయ కర్తలు, పిఇటి.లు మేజర్ ద్యానచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర, జాతీయ క్రీడాకారులచే క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెల్గించారు. ఈ సందర్భంగా పాఠశాలలోఏర్పాటు చేసిన వివిధ క్రీడా కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ క్రీడా విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు, రాష్ట్ర,జాతీయ క్రీడాకారులకు మిత్రులకు జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనూకర్ రావు, వినోద్ రావు,రాకేష్, టి.యస్వి.రమణ వియుయం.ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, గోపీకృష్ణ, శ్రీకర్, శర్మిష్ట, కవిత ప్రసాద్ సమన్వయ కర్తలు,ఉపాధ్యాయులు పిఇటిలు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నేత పాతకాల అనిల్

### మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పాతకాల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల అనిల్ .ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పాతక్కాల శ్రీనివాస్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలపై స్పందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతకాల సతీష్ మైస రమేష్ పాతకాల అనిల్ బాణాల సుధాకర్ కిషన్ అంజి కమలాకర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## 'డాన్' శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా సినీ హీరో నాగార్జున జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం):** టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక ప్రత్యేక ఒరవడి సృష్టించుకుని నిర్మాతల హీరోగా గుర్తింపు తెచ్చుకున్న యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలో నాగార్జున అభిమాని డాన్ శీను ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తెలుగు సినిమా హీరో అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో నాగార్జున అభిమాని డాన్ రమేష్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా ఇండస్ట్రీలో నూతన దర్శకులను ప్రోత్సహిస్తున్న మంచి మనసున్న వ్యక్తి అక్కినేని నాగార్జున అని తెలిపారు. రానున్న రోజుల్లో నాగార్జున ఎన్నో మంచి సినిమాలు చేస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. 66 సంవత్సరాల వయసులో కూడా నేటితరం హీరోలతో పని చేస్తూ అంతే ఉత్సాహంతో సినిమా ఇండస్ట్రీలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నాగార్జున అని పేర్కొన్నారు. ఒకవైపు సినిమా రంగంలో రాణిస్తూ మరొకవైపు మా టీవీ ద్వారా బిగ్ బాస్ లాంటి షోలు చేస్తూ తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని కాకుండా హిందీ తమిళ భాషల్లో నటిస్తూ తెలుగువారి సత్తా చాటుతున్న గొప్ప నటుడు అక్కినేని నాగార్జున శ్రీను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంజి, భాస్కర్ తాటిపల్లి సునీల్ కుమార్, ఎల్క పెల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్, పొనగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోను సన్మానించిన బీఆర్ఎస్ నేతలు



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం) :** వీణవంక తహసిల్దార్ గా ఇటీవల బదిలీపై వచ్చిన అనుపమ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన ఎంపీటీసీ ల ఫోరం మాజీ అధ్యక్షు డు ఎక్కటి సంజీవ రెడ్డి. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ గంగాధర మండలం నుండి బదిలీపై వచ్చిన తహసి ల్దారును మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించడం జరిగిందని తెలిపారు. రైతులకు సంబంధించిన సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపినట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమే

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం) :** విద్యార్థులు చదువుతూ పాటపలు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాటాడుతూ, విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే ఉపయోగమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని కలుగజేస్తాయని తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆర్మీలో సేవ చేసిన అనంతరం అయన ప్రత్యేక శ్రద్ధతో హాకీలో గోల్డ్ మెడల్ సాధించారని గుర్తు చేశారు. శ్రద్ధ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలలో అనుభవజ్ఞులైన కోచ్ ల సహకారంతో భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలకు ప్రత్యేకంగా నిధులు వెచ్చించి ఎన్నో సదుపాయాలు, సౌకర్యాలు కల్పించామని అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల అత్యుత్తమ కోచింగ్ అందిస్తోందని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, టీఎస్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ రావు, హర్మేధర్ సింగ్ ,గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నగర శాఖ అధ్యక్షులు రమేష్ భరద్వాజ్ ,కార్యదర్శి వెలిచాల సుమంతరావు, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కోట రామస్వామి ,శంకరయ్య, శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వేణు గోపాల్, శ్రీనివాస్ , హాకి అసోసియేషన్ సెక్రెటరీ తారిక్ అలీ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తాం

**శ్రీ సత్య సాయి పాఠశాలలో కండే దీపిక రాకేష్‌ల జన్మదిన వేడుకలు**

**60 వేల విలువైన జనరేటర్ ఫ్రిడ్జ్ వితరణ**

**పాఠశాల అభివృద్ధి కి దాతలు సహకరించాలి**

**ఆర్యవైశ్య పట్టణ మాజీ అధ్యక్షుడు బచ్చు శివకుమార్**



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం) :**జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్య సాయి దివ్యాంగుల పాఠశాలకు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ పట్టణ మాజీ అధ్యక్షుడు బచ్చు శివకుమార్ దంపతులు సుమారు 60 వేల విలువైన రిఫ్రిజిరేటర్ జనరేటర్ రెండు సీలింగ్ ఫ్యాన్ లను బహూకరించారు. శుక్రవారం బచ్చు శివకుమార్ కుమార్తె ప్రస్తుతం యు ఎస్ ఏ లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం శివకుమార్ కుమార్తె దీపిక పుట్టినరోజు సందర్భంగా సత్యసాయి వికలాంగుల పాఠశాల నిర్వాహకులు సూత్రం బుచ్చి రాములు కు 60 వేల రూపాయల విలువ చేసే రిఫ్రిజిరేటర్ జనరేటర్ రెండు సీలింగ్ ఫ్యాన్లు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న పోషించడం కష్టతరమవుతున్న ఈ రోజుల్లో అంగవైకల్యం తో ఉన్న పిల్లలకు తమ బాధ్యతగా వారికి విద్యాబుద్ధులు నేర్పుతూ వారిలో మానసిక ధైర్యాన్ని నింపుతూ శ్రీ సత్య సాయి వికలాంగుల పాఠశాల ను నిర్వహిస్తున్న సూత్రం బుచ్చి రాములు ను అభినందించారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి తమ కూతురు దీపిక రాకేష్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు ఏదైనా చేయాలని అనుకోగా పిల్లలకు ఫ్రిడ్జ్ అవసరం ఉందని అలాగే కరెంటు సమస్యలు తలెత్తినప్పుడు చీకటిలో ఉండాల్సి వస్తుందని దానిని దృష్టిలో పెట్టుకొని వారికి ఒక ఫ్రిడ్జ్ జనరేటర్ రెండు ఫ్యాన్ లను అందించడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో దివ్యాంగుల పాఠశాల అభివృద్ధికి జమ్మికుంట పట్టణ వ్యాపారు లు దాతలు తమ తోడ్పాటును అందించి వారికి సహాయంగా ఉండాలని ఆ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ్లె నాగేష్, యాంసాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### విజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో

## ఘనంగా కుంకుమ పూజ



**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం):**కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోనివిజ్ఞాన రాజా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజ్ఞాన రాజా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులు కన్నుల పండుగగా నిర్వహించడానికి తగిన కార్యచరణతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సమస్త భక్తులకు కనువిందు చేసే విధంగా వినాయక మంటప నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , అలాగే నవరాత్రి సందర్భంగా వివిధ కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునే విధంగా రూపొం దించడం జరిగిందన్నారు. శుక్రవారం కుంకుమ పూజ , శనివారం రోజున మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం , సోమవారం రోజున హెూమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ వినాయకుని ఆశీస్సులు పొందగలరని నిర్వాహకులు కోరారు.

### ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై

## చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్ ఏబీవీపీ నగర కార్యదర్శి బీమగోని చరణ్**



**హుస్నాబాద్ ఆగస్టు 29 నినాదం :** అఖిల భారతీయ విద్యా ర్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం లో ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ నిబంధన లను తుంగలో తొక్కే విధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం ప్రకటించిన సెలవు రోజులలో పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యల కొరకు హుస్నాబాద్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏబీవీపీ నగర కార్యదర్శి బీమగోని చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పండుగ సెలవులు మరియు ప్రకృతి వైపరీత్యాల క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రకటించిన సెలవు దినాల్లో అదేవిధంగా ఆదివారం రోజు లలో కూడా పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వా నిబంధ నలను విరుద్ధంగా పాఠశాలలను నడుపుతూ విద్యార్థులను మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తూ విద్యార్థులపై అధిక భారాన్ని మోపుతూ పాఠశాలల యాజమాన్యం యొక్క స్వార్థం కొర కు వారికి కావాల్సిన ర్యాంకుల కొరకు విద్యార్థులను ఒత్తి డికి గురిచేస్తూ వారి విద్యార్థులను కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితమైయే విధంగా సమాజానికి విద్యార్థు లను దూరం చేస్తూ అదనపు క్లాసుల పేరుతో అదేవిధంగా సెలవు రోజుల్లో పాఠశాలల నిర్వహిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకొని నోటీసులు జారీ చేసి విద్యార్థులను మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం లేనియెడల రానున్న రోజుల్లో ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు రాహుల్,మరియు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా


## తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**తెలుగు పితామహుడు గిడుగు చిత్రపటానికి ఘన నివాళులు**



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం) :**జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పి.జి. కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ అధ్యక్షతన తెలుగు అధ్యాపకురాలు డా.ఎం. శ్యామల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ గిడుగు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొద్దిమంది వరకే పరిమితమైన చదువును అందరికీ అందుబాటులోనికి తెచ్చిన వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు గారని, భాషలెన్ని నేర్చుకున్నా భావోద్వేగాలను వ్యక్తం చేయడానికి మధురమైన తెలుగు భాషకు సాటేది లేదని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్ ఓ కుమార్ మాట్లాడుతూ తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోనికి తీసుకు వచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న మాధుర్యాన్ని తెలియజేసిన మహనీయులు గిడుగు అని అన్నారు. తెలుగు అధ్యాపకురాలు డా. ఎం. శ్యామల మాట్లాడుతూ తెలుగు భాషా ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు తెలుగు మాధ్యమం అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం జారీచేసే జి ఓ.లు, ఉత్తర్వులు, వెబ్ సైట్లు, సమాచారం అన్ని తెలుగులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో–ఆర్డినేటర్ డా.కె. రాజేంద్రం, స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డా.కె గణేష్, ఉమాకిరణ్, డా. కె. మాధవి, రాజ కుమార్, ఎంబడి రవి, శ్రీనివాస్ రెడ్డి, రవిందర్, మమత, రవిప్రకాష్, శ్రీనివాస్, సుశ్మ, శ్రీనివాస్, రమేష్, సాయికుమార్, శివకృష్ణ అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్‌లో మహాగణపతికి మహా నైవేద్యం



**కరీంనగర్, ఆగస్టు 29(నినాదం):** గణనాధుని పూజ వలన సకల శుభాలతో పాటు ఆయు రారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అల్ఫో ర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజా నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో విఘ్నే శ్వరుని నవరాత్రి ఉత్సవాలు భాగంగా వేడుక గా ఏర్పాటు చేసినటువంటి మహా నైవేద్య మహెూత్సవ కార్యక్రమానికి ఆత్మీయ అతిథి గా హాజరై స్వామివారికి పూజా కార్యక్ర మాలు నిర్వహించి ప్రారంభించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గణనాధునికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాలలో స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో వివిధ రకాల పూజలను చాలా గొప్పగా వేడుకగా, కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ చేయడం ఒక గొప్ప సాంప్రదాయంగా వస్తున్నదని గుర్తు చేశారు.స్వామివారిని అన్నివేళల్లో కొలిచిన వారికి అన్ని వేళల్లో శుభాలతో పాటు విజయాలు కూడా సిద్ధిస్తాయని వారు చెప్పా రు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెదలాలని ప్రేమ ఆప్యాయతలను పంచాలని సూచించా రు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయు లు సుమారు 120 రకాల నైవేద్యాలను స్వా మివారికి మహా నైవేద్యంగా సమర్పించా రు. స్వామి వారికి ప్రీతికర మైనటువంటి మోదకాలు, ఉండ్రాళ్ళు, పాయసం, చక్కెర పొంగలి, పులిహెూర, జిలేబి, బాదుషా, శనిగలు, గరిజెలు, మక్క గారెలు, పూరి, చపాతి, చకినాలు, అప్పాలు, వివిధ రకాల పండ్లు, పండ్ల రసాలు, చాక్లెట్లు తదితర ప్రసా దాలను స్వామి వారికి సమర్పించడం జరిగిం దని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రత్నకుమారి సేవలు అభినందనీయం

**జిల్లా వైద్యాధికారి వెంకటరమణ**



**జమ్మికుంట, ఆగస్టు 30 (నినాదం) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన వారికి వైద్య సేవలు అందించడంతోపాటు రోగుల పట్ల రత్నకుమారి చూపిన సేవా నిరతి అభినందనీయమని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుండి వచ్చిన రత్నకుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ అరుసుగా 16 సంవత్సరాల కాలం పాటు పల్లె ప్రజలకు సేవలు అందించి అంచలంచెలుగా పదోన్నతి పొందుతూ 317 జీవో ద్వారా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయింది. విధుల్లో చేరినప్పటి నుండి పదవి విరమణ పొందే ఎంతవరకు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఆమె అందించిన సేవలు వెలకట్టలేమని కొనియాడారు. అనంతరం ఆమెను శాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు ,పి ఓ ఎం సి హెచ్ సనా జవేరియా, వైద్యాధికారులు డాక్టర్ వరుణ ,తులసీదాస్, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ ,మోహన్ రెడ్డి తోపాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నేరెళ్ల సతీష్ రెడ్డి



**మల్యాల ,ఆగస్టు 29( నినాదం):** చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ (ఇంచార్జి )గా మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల సతీష్ రెడ్డిని నియమించారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల, నియోజకవర్గ, మండలాల ,వారీగా నియమకం చేపట్టడంలో భాగంగా మల్యాల మండల కోఆర్డినేటర్లుగా తాటిపల్లి గ్రామానికి చెందిన సూర సాయిరెడ్డి ,ముత్యంపేట గ్రామానికి చెందిన నల్ల సాయికిరణ్ ను అదే విధంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలకు కోఆర్డినేటర్లను నియమించినట్లు సతీష్ రెడ్డి వివరించారు. కోఆర్డినేటర్ల నియామ కానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే సత్యం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలతో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన విలువలు నేర్చుకోవాలి

**మోడల్ స్కూల్ హెచ్ఎం హర్జిత్ కౌర్**





**హుస్నాబాద్ చిగురుమామిడి ఆగస్టు 29 (నినాదం) :** చిగురుమామిడి మండలం ముల్కనూరు టిజి మోడల్ స్కూల్లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హర్జిత్ కౌర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడల ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటమే కాక, క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం రాములు మాట్లాడుతూ క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించి, చదువుతో పాటు క్రీడలలోనూ సమాన ఉత్సాహం కనబరచాలని సూచించారు. ఫిజికల్ డైరెక్టర్ రమ్య యాదవ్ ఆధ్వర్యంలో వివిధ ఆటలపోటీలు నిర్వహించబడ్డాయి. బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కబడ్డీ, వాలీబాల్, పరుగు పందెం, లాంగ్ జంప్ వంటి ఆటలు విద్యార్థుల ఉత్సాహాన్ని మరింత పెంచాయి. ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ భవనాన్ని అనుకున్న సమయంలో పూర్తిచేయాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 29( నినాదం) :** నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం అయన పాత కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనంలో పూర్తిగా రెవెన్యూ విభాగం, జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ల ఛాంబర్లు, మంత్రి ఛాంబర్, ఉండేలా ఏర్పాటు చేయాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా జిల్లాలోని అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను పాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ ను ఫాల్ సీలింగ్,ఎల్ ఈ డి స్క్రీన్లు, అన్ని సౌకర్యాలతో నిర్మించాలని చెప్పారు. కొత్త కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ అంచనాలను ఎట్టి పరిస్థితులలో మార్చకూడదని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ఇవ్వాలని, కార్యాలయ భవనం మొత్తాన్ని జూన్ 2 నాటికి పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశిం చారు. భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి నిలపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కోరారు. నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ నిర్మాణం ఆయా జిల్లాలలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలభవనాల కన్నా బాగుండాలని అన్నారు. ఈ కార్యాలయం మొత్తం పూర్తి అయితే బయట ఉన్న డిఈఓ ,డిఎంహెచ్ఓ కార్యాలయాలను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ దర్గా గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్ల నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. రెండు గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్లకు సంబంధించి ఇప్పటివరకు 5 కిలోమీటర్ల రోడ్డు పూర్తయిందని ఆర్ అండ్ బి అధికారులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఘాట్ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్ అండ్ బి సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి , నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కాంట్రాక్టర్ రామ్ ప్రసాద్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## కుటుంబ ప్రయోజన పథకాల విధాలను గుర్తించాలి
### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ ఆగస్టు 29 (నినాదం):** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం లబ్ధిదారులను గుర్తించాలి మున్సిపల్ కమిషనర్ జి .శ్రీనివాస్ . తెలిపారు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోనీ మెప్మా సెక్షన్ లో సమర్పించాలని, దరఖాస్తుతో పాటుగా మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం,వ్యక్తిగత గుర్తింపు పత్రం,చిరునామా రుజువు,దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని,అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం,చిరునామా రుజువు,వయస్సు,కుటుంబ సభ్యుని ధ్రువపత్రం,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు,ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలి .నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3,500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని చెప్పారు.

## టీఎస్‌జేయూలో పలువురి చేరికలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎస్ యూజేఐ)లో సభ్యత్వం తీసుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు సంఘంలో చేరగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి పావుశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా సభ్యత్వం అందజేశారు. సభ్యత్వం తీసుకున్న వారిలో సీనియర్ జర్నలిస్ట్ తడక సుధాకర్ గౌడ్,క్యాతం మహేందర్,రాచర్ల సుధాకర్,సోద కుమారస్వామి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిలిచేది టి.ఎస్.జే.యూ అని హక్కుల సాధనా కోసం జర్నలిస్ట్ లు సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపక రవి,బొచ్చు భూపాల్,బొల్లెపెల్లి జగన్,ప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్,మారపల్లి చంద్ర మౌళి,దేవేందర్,దితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి హజరైన ఆయన మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండల కేంద్రాలలో కూడా క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, విద్యాశాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎల్ జైపాల్, క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి

## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**మహబూబాబాద్, ఆగస్ట్ 29(నినాదం) :** ఆదికర్మ యోగి అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలుఅందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, సంబంధిత విభాగాల అధికారులతో కలసి ఆయన ఈ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో (18) మండలాలు (92) గ్రామపంచాయతీల పరిధిలో గిరిజన అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకంలో భాగంగా ఆధార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికెట్, పీఎం జనరల్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి , యోజన రేషన్ కార్డు, సికిల్ సెల్ టెస్టులు రాయడం, చేయడం, వందరోజుల పని దినాలు, ముద్ర యోజన కింద లోన్స్, ఫారెస్ట్ రైట్ యాక్ట్, పైన విడుదలవారీగా అవగాహన కల్పించడం జరిగిందని, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, ఉపాధి అవకాశాలు, ట్రైబల్, ఫారెస్ట్, డి ఆర్ డి ఏ, హెల్త్, మిషన్ భగీరథ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ద్వారా ప్లానింగ్, ఇంప్లిమెంటేషన్, మానిటరింగ్, చేస్తూ అన్ని విభాగాలు సమన్వయంతో మద్దతు ఇస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు, ప్రభుత్వాలు తెలిపిన ప్రకారం రాష్ట్రస్థాయి నుండి జిల్లా, బ్లాక్, గ్రామ స్థాయి వరకు పక్కాగా పథకం అమలు ప్రభుత్వ పథకాలను గిరిజన ప్రజల అభ్యున్నతికై అభివృద్ధికి ఏడు విభాగాలతో మాస్టర్ ట్రేనర్స్, బ్లాక్ ట్రేనర్స్, విలేజ్ మాస్టర్ ట్రైనర్స్ లతో ( 92 ) హ్యాబిటేషన్లలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశీ రామ్ నాయక్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిస్టిక్ సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# 24 గంటలు గడవకముందే.. మర్డర్ కేసు చేదించిన పోలీసులు



**నల్లగొండ ఆగస్టు 29 (నినాదం):** పడుకునే స్థలం కోసం గొడవ పడి బండ రాతితో కొట్టడంతో రమేష్ మృతి చెందినట్లు డిఎస్పి శివరామిరెడ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంబంధం లేకుండా రోజువారి పడుకునే స్థలంలో చింతకింది రమేష్ పడుకున్నందుకే హతమార్చిన కర్ణాటకకు చెందిన షేక్ సిరాజ్‌గా గుర్తింపు. షేక్ సిరాజ్ కర్ణాటక రాష్ట్రం కు చెందిన వ్యక్తి లారీ క్లీనర్.సిరాజ్ లారీ డ్రైవర్తో గొడవ పడగా లారీ డ్రైవర్ నల్లగొండలో దింపి వెళ్లిపోయిన వైనం.గత నెల నుంచి ఎటు వెళ్లకుండా నల్గొండలోనే ఐదురూపాల భోజనం తింటూ అదే ప్లేస్ లో పడుకొని కాలం వెళ్లదీస్తున్నాడు.అతను నిద్రిస్తున్న స్థలంలో చింతకింది రమేష్(మృతుడు) పడుకుండడం చూసి కోపద్రిక్తుడైన సిరాజ్.గొడవకు దిగి చేత్తో కొట్టి గొంతు పట్టుకొని చంపుతానని రమేష్ ను బెదిరించాడు ఇద్దరి మధ్య వాగ్వాదం.అక్కడి నుంచి వెళ్లిపోయిన సిరాజ్ గంట తర్వాత నిద్రిస్తున్న రమేష్ పై బండరాళ్లతో మృతుడి తలపై బలంగా కొట్టి రాయిని దొరకకుండా కాలేజీ గోడ వెనకాల విసిరేసిన వైనం.సీసీ ఫొటోజీ ఆధారంగా చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు సిరాజ్ ను అదుపులో తీసుకున్న వన్ టౌన్ పోలీసులు. నల్లగొండ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సై వెంకట్ నారాయణ ఏఎస్ఐ వెంకట్ యాదవ్ సిబ్బంది రబ్బాని షకీల్, శ్రీకాంత్ శంకర్ జానకి రాములు మరియు సైదులు ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన వారిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## గణేష్ మండపంలో చీరల పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం న్యూ తండాలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని స్టేజి వద్ద రిటైర్డ్ హెడ్మాస్టర్ లావుడియా శారద రాము నాయక్ పల్లవి రాజు నాయక్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నునావత్ చాందీ బాయి, లావుడియా తారాబాయి, జ్యోతి బాయి, చాందీ బాయి, సరోజన, విజయ ఉల్ బంద్ , లలిత, అరుణ, తార్కి బాయి, సంపూర్ణ , సరిత, కల్పన, సుజాత, సరిత, రమ, తదితరులు పాల్గొన్నారు. కాగా వినాయక చవితి సందర్భంగా వినాయకుడు విగ్రహ దాత లావుడియా సరోజన, కుమారి రాజు నాయక్, నునావత్ చాందీ బాయి కస్నా నాయక్, తారాబాయి ,లావుడియా జ్యోతి బాలు నాయక్ శారద రాము నాయక్, చాందిదాసు నాయక్, సరోజన, విజయ రఘురాం, లలిత, ఫుల్ బంద్, అరుణ రాజన్న, అసిలాల్, రాజన్న, రతన్ సింగ్, కార్తీక్, సురేందర్, రాహుల్, గోపాల్ నాయక్, ఉదయ్ సింగ్, జెల్ సింగ్, రాజు నాయక్, రాందాస్, తదితర యూత్ నాయకులు న్యూ తండలో విఘ్నేశ్వరుని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**నర్సంపేట, ఆగష్టు 29(నినాదం):** నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో దిడ్డి రాజు, వక్కల సంతోష్ కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను చూసి ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా రన్నారు. పార్టీలో చేరుతున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే మాధవరెడ్డి తెలిపారు. పార్టీలో చేరిన సంతోష్, రాజు లకు కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ ఉప సర్పంచ్ వడ్లురి రమేష్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోదూరు రాయసాబ్ పాల్గొన్నారు.

# అధ్యయన కేంద్రాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచాలి

## జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 29 (నినాదం):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని సార్వత్రిక విశ్వవిద్యాలయాల జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ తెలిపారు. బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ఘంట చక్రపాణి ఆదేశాల మేరకు అసిస్టెంట్ రిజిస్టర్ రెడ్యానాయక్ , కళాశాల ప్రిన్సిపల్ డా. వి .వెంకటేషులు తో కలిసి శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల లో గల సార్వత్రిక లెర్నర్ సెంటర్ కౌన్సిలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని కోయ ,చెంచు, ట్రాన్స్ జెండర్, దివ్యాంగులకు ఉచిత అడ్మిషన్లను కల్పిస్తున్నామని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలోని మహిళల్లో సరికొత్త ఆవిష్కరణ నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా వారిలో ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రతి లెర్నర్ సెంటర్లో 500 అడ్మిషన్లు పూర్తి చేయాలని అన్నారు. పరిశోధనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు విడుదల చేసిందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు, కోఆర్డినేటర్ ఎస్ఎస్ఆర్ శాస్త్రి జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, కౌన్సిలర్లు శ్రీమతి కవిత ,వడ్డానం శ్రీనివాస్ ,లింగయ్య, బుక్క ఉపేందర్ పాల్గొన్నారు.

# దేశం గర్వించే స్థాయిలో క్రీడల్లో రాణించాలి

## ధ్యాన్ చంద్ క్రీడాస్ఫూర్తి దేశానికే గర్వకారణం
### ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ తిరుపతి రెడ్డి


జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ యం.డి బాబా షీల్డ్ లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యం.డి బాబా, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అన్నారు. ఐనవోలు మండలం ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం 2036 ఒలింపిక్స్ కి ప్రాతినిధ్యం వహించాలని ప్రతి ఒక్కరు కోరుకోవాలని తెలిపారు. ఏకశిలా పాఠశాల నుంచి విద్యార్థులు ఒలంపిక్స్ లో పాల్గొనేలా తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల నుండి రాష్ట్ర,

## సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా



**చింతపల్లి, ఆగస్టు 29( నినాదం):** మండల సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎరువుల కొరతను నిరసిస్తూ శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియాను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. గ్రామాలలో ప్రస్తుతం వరి, పత్తి సాగు చేసిన రైతన్నకు యూరియా దొరకకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి యూనియన్ రైతులకు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజలరావు, కొలుకులపల్లి కొండల్, వెంకటయ్య, శ్రీశైలం, శేఖరాచారి, నరసింహ, రామకృష్ణ, ఇస్లావత్ పాప, ముద్దం దశరథ, వింజమూరు నరసింహ, ముదిగొండ లక్ష్మయ్య, జోగు శ్రీరాములు, సన్నాయిల ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 29 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు భారతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని ఎస్వీ డిగ్రీ కళాశాల ఇండోర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల అధికారి రామ్ చందర్ రావు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు, టీఎన్జీవో సెక్రటరీ దున్న శ్యామ్, ఆఫీసర్ డా. గోపి తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని క్రీడలలో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ఎన్ఎస్డి 2025 ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నాగు నాయక్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో జరుపుకోవాలి
### ఎస్పీ నరసింహా



**కోదాడ,ఆగస్టు 29(నినాదం):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ హితవు పలికారు... బుధవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లు మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత కు నిర్వహించిన కౌన్సిలింగ్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శక నిబంధనలను సూచనలను చేశారు.... కోదాడ సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లు గంజాయి సేవించేవారు అక్రమ రవాణాదారులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ప్రతి ఒక్కరు తమ పాత అలవాట్లను మానుకొని సత్ప్రవర్తనతో ఆదర్శంగా జీవించాలని సూచించారు.తాత్కాలిక సుఖం కోసం చెడు అలవాట్లకు లోనై కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతూ తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు... తెలిసి తెలియక చేసిన తప్పులను సరిదిద్దేందుకు తామిచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. రెండోసారి నేరం చేస్తే అనివార్యంగా పీడియాక్టివ్ కేసును బనయించాల్సి వస్తుందని హెచ్చరించారు.... సమాజ శాంతి భద్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు... మాదకద్రవ్యాలకు అలవాటై భార్యా పిల్లలను వదిలివేస్తే వారి బతుకులు ఎలా ఉంటాయో అవగతం చేసుకొని మంచి పౌరులుగా మారాలని ఉదాహరణలతో వివరించారు.... ఇటీవల సైబర్ నేరాలు పెరుగుతున్నాయని ఆధార్ కార్డు నెంబర్ గాని బ్యాంక్ ఎకౌంట్ నెంబర్ గాని ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి చెప్పవద్దన్నారు.... తెల్లారే కల్లా లక్షలు రూపాయలు సంపాదించుకోవచ్చని ఆన్లైన్ లో వ్యాపారం చేసి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలను ఆయన వివరిస్తూ వాటికి దూరంగా ఉండాలన్నారు... లక్కీ డ్రా అలాంటి మోసాలపై అప్రమత్తగా ఉండాలన్నారు.. ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీసేనని... అపరిచిత వ్యక్తులు తారసపడితే ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు.. సమాజ శాంతి భద్రతలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.. వినాయక చవితి దసరా దీపావళితోపాటు పాటు అన్ని మతాలకు చెందిన పండుగలను వివాదాలకు తావు లేకుండా పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు.. అవగాహన సదస్సు కు అధ్యక్షత వహించిన కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, భవిష్యత్తులో నేరాలు చేయమని మంచి ప్రవర్తన కలిగి ఉంటామనిప్రతిజ్ఞ చేయించారు. అవగాహన సదస్సులో సిఐలు చరమందరాజు ,ప్రతాప లింగం, శివ శంకర్ నాయక్, ఎస్ఐలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ విచార్ మంచ్ మానుకోట జిల్లా అధ్యక్షుడిగా శ్రీపాల్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ ఆగష్టు 29(నినాదం):** రాహుల్ గాంధీ విచార్ మంచ్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ,పార్టీ విధానాలను,గాంధీ ఐడియాలజీని, రాహుల్ గాంధీ ఆలోచనని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా రాహుల్ గాంధీ ఏర్పాటు చేసిన సంస్థకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డిని మహబూబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..జాతీయ అధ్యక్షులు జితేశ్వరి ఆనంద్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చిగురు శకుంతల నియామక పత్రాన్ని కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ వాదాన్ని ప్రజల్లో తీసుకెళ్లగలిగే నాయకుడు వీసారపు శ్రీపాల్ రెడ్డికి నియామక పత్రాన్ని పంపించారు..డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ చేతుల మీదగా అందుకోవడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల ఉపేందర్ ఇంకా తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# నాడు విద్యార్థి.. నేడు ఎమ్మెల్యేగా శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు**

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి**

**కోటి 40 లక్షలతో నూతన హైస్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**





**సుల్తానాబాద్, ఆగస్ట్ 29(నినాదం):** నాడు నేను చదివిన బడి... నేడు ఎమ్మెల్యేగా హైస్కూల్ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేయడం గర్వంగా ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సం తోషం వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నూతనం గా రూ.1 కోటి 40 లక్షల నిధులతో 9 గదుల నిర్మా ణానికి గాను శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి శంకు స్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాను సుల్తానాబాద్ లోని ఈ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజ్ పూర్వ విద్యార్థి కావడంగర్వంగా ఉం దన్నారు. ఇదే హైస్కూల్ నాటి విద్యార్థిగా ఇప్పు డు ఇదే హైస్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయ డం సంతోషంగా ఉందన్నారు. హైస్కూల్ స్టూడెంట్స్ పై అంతస్తులోఇప్పుడున్న గదుల వల్ల శబ్ద కాలుష్యం, అసౌకర్యం ఉన్నందున కొత్త తరగతి గదుల భవన సము దాయాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. హైస్కూల్ లో విద్యార్థుల సంఖ్య పెంచా ల్సిన అవసరం ఉందని చెప్పారు. క్వాలిఫైడ్, ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ స్కూల్లలోనే పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో మంచి రిజల్ట్ వస్తున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలతో హైస్కూల్ ను తీర్చిదిద్దుతానని ఆయ న హామీ ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచే బాధ్యత మాత్రం స్థానిక ప్రజాప్రతి నిధులు, టీచర్ల పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హెచ్ఎంరత్నాకర్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంఈఓరాజయ్య, మున్సిపల్ కమిషనర్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ప ట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు పన్నాల రాములు, ఎం రవీందర్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలిం గం, తిరుపతి, పల్లా సురేష్, పడాల అజయ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు రాజయ్య, రఫీక్ మార్కెట్ డైరె క్టర్ నన్ను, తౌర్రి కొండ ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**గణపతి హోమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**





**మంథని ఆగస్టు 29 (నినాదం) :** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటి పరిశ్ర మల శాఖ మంత్రి దుద్ది ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలో రావుల చెరువు కట్ట గణపతి హోమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు యావ త్ తెలంగాణ ప్రజలు గణనా థుని ఆశీస్సుల తో సుఖసంతో షాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలి పా రు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనే క సంక్షేమ కార్యక్రమాలు చేస్తు న్న తరుణంలో ఆర్థిక వ్యవ స్థ పరంగా ఎన్ని ఇబ్బం దులు ఉన్న ప్పటికీ ముఖ్య మంత్రి రేవం త్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా చేస్తున్నా రన్నారు. భారీ వరదల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదేవి ధంగా క్యాంప్ కార్యాలయంలో సీఎం అఫ్ ఆర్ ఎఫ్ కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు

**వైకుంఠ రథాన్ని ప్రారంభించిన మంత్రి.**

మంథని మున్సిపాలిటీలో సిడిపి. రూ. 48 లక్షల నిధులతో వైకుంఠ రథం ఫ్రీజర్ను మంత్రిని గాంధీ చౌక్ లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. చివరి మజిలీలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. అనంతరం పలు వీధులలో గణనాధులను ఆయన దర్శించుకున్నారు.

## ఘనంగా కుంకుమ పూజ



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 29(నినాదం):** మంచిర్యాల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ వాటర్ ట్యాంక్ ఏరియాలో శ్రీ శివ సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కుంకుమ పూజ మహిళలు అందరూ భక్తిశ్రద్ధలలో పూజలు చేశారు.

## మన వార్డులో మన శ్రావణ్ పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు 29 (నినాదం) :** జిల్లాలోని కేంద్రంలోని 26 వార్డులో కుక్క శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మన వార్డులో మన శ్రావణ్ అనే పోస్టర్ వార్డు సభ్యులతో కలిసి ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా కుక్క శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, నా వార్డు ప్రజలతో క్షేత్రస్థాయిలో గడపగడపకు వెళ్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ నాకు వీలైనంత సహాయం సహకారం అందిస్తానని తెలుపారు. గత 30 సంవత్సరాలలో తన 26 వార్డులో ఏ అభివృద్ధికి నోచుకోలేదని డ్రైనేజీ అస్తవ్యస్తమయందని, చిన్న చినుకుకే మెమీన్ పుర డ్రైనేజ్ నీరు ఇంట్లోకి వస్తుందని, గత ఐదు సంవత్సరాల నుండి వార్డు ప్రజలు నరకం చూస్తున్నారని మరియు కమాన్ వాడ ఉదయ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని అన్నారు. డ్రైనేజీల మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తమైందని అన్నారు. తాను గెలిచాక వార్డులోని సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తానని వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. దీనికోసం నా ఉద్యోగం సైతం వదులుకొని రానున్న కౌన్సిలర్ ఎన్నికల్లో బరిలో ఉంటానని అన్నారు. చదువుకున్న యువత ముందుకు వస్తే వార్డ్ అభివృద్ధి చెందుతుంది చేసి చూపిస్తానని, తనకు ఒక్క సారి అవకాశం ఇవ్వమని వార్డ్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 26 వార్డ్ ప్రజలు కుక్క నంబయ్య,కుక్క అశోక్, బొంకూరి నరేందర్, కమలాకర్,శంకర్, రాజు,కుక్క విజయ్,శ్రావణ్,ప్రేమ్, రాజు,ఆల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్‌లు రాలేదనే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎమ్మెల్యేకు అక్కసు

**చదువుకున్న సన్నాసిలా మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే**

**రైతులు ఎదుగబోతున్నారనే కుట్రతోనే ఎమ్మెల్యే కుట్రలు చేస్తుండు**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని ఆగస్టు 29 (నినాదం) :** ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్‌లు వచ్చినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్‌లు రాలేదనే మంథని ఎమ్మెల్యే ప్రాజెక్టుపై అక్కసు వెల్లబోసుకుంటు న్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని గోదావరినది వరద ప్రవాహాన్ని, మునిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామ సమీపంలోని పార్వతీ బ్యారేజీ దిగువ ఉన్న ప్రాంతాలను పరిశీలించామని, బ్యారేజీ గేట్లు మొత్తం ఎత్తి ఉన్నా గోదావరినది పోటు కమ్మి పొలాలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల పొలాలే మునిగిపోయాయని అన్నారు. బ్యారేజీలు వృదా అని, బ్యారేజీల నీళ్ల వల్లే పంట పొలాలు మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని మాట్లాడే వారు ఈనాడు బ్యారేజీ గేట్లు ఎత్తి ఉన్నా, ఒక్క చుక్క నీరు ఆపకుండా ఎలా మునిగిపోయాయో సమాధానం చెప్పాలన్నారు. చదువున్న సన్నాసిలా మంథని ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని, ఇంత గొప్ప ప్రాజెక్టును నిర్వీర్యంచేసి ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేశారని ఆయన మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పారదర్శకంగా కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంటే మంథని ఎమ్మెల్యే కళ్లు మండిపోతున్నాయని దుయ్యబట్టారు. ఒకప్పుడు ఖానాపూర్ శివారులోని బండలమడుగుతో తనకు నాలుగు ఎకరాల భూమి ఉండేదని, గోదావరి పోటు కమ్మి అందుపెట్టితే ఆ అందుల్లో తన తండ్రి నువ్వులు పండించాడని, అందుభూమిలో పంటలు పండించిన చరిత్ర ఇక్కడి రైతులకు ఉందని చెప్పారు. ఆనాడు ఈ ప్రాంతా రైతాంగానికి ఏ కష్టం రాకుండా మాజీసీఎం కేసీఆర్ ప్రాజెక్టు కట్టడంతో పాటు కరెంటు, నీళ్లు, ఎరువులు అందించి మూడు పంటలు పండించే దిశగా ప్రయాణించేలా చేశాడని గుర్తు చేశాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో నాలుగు ఆఫీస్‌లు పెట్టిస్తే రియల్ ఎస్టేట్ దందా సాగిస్తూ ముఖ్యమంత్రి అడుగులకు మడుగులు ఒత్తకుండా బరాజ్‌ల గేట్లు దించి రైతులకు సాగునీరు అందించేలా మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలని హితవు పలికారు. బీఆర్ఎస్ పేరు, కేసీఆర్ పేరు నియోజకవర్గంలో చిరకాలం ఉంటుందనే కక్ష్యతోనే మంథని ఎమ్మెల్యే కుట్రలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజలు, రైతులు సంతోషంగా ఉంటారనేది నేటి పరిస్థితులే సాక్ష్యమని ఆయన అన్నారు.

## నారన్న కుటుంబానికి నాయకుల సహాయం



**ధర్మారం ఆగస్టు 29 (నినాదం) :** మండలంలోని మల్లాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ వరలక్ష్మి భర్త , బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కళాకారుడు గంధం నారాయణ ఇటీవల కరెంట్ షాక్ తో మరణించగా ఆయన మరణాన్ని జీర్ణించుకోలేని నాయకులు తాజా మాజీ సర్పంచులు కొంతమంది కలిసి తమ వంతు సహాయంగా 24 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఈరోజు వారి కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు కార్యకర్తలు సానుభూతిపరులు ప్రజలు పాల్గొన్నారు.

# ఓరియంట్ సిమెంట్ ఎన్నికల్లో సత్యపాల్ రావు విజయం

**మంత్రి వివేక్‌కు.. బిగ్‌షాక్**



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 29(నినాదం) :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్(ఆదానీ) సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల ఉత్కంఠకు తెరపడింది. శుక్రవారం నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓరియంట్ సిమెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (తరాజు) గుర్తు అభ్యర్థి సత్యపాల్ రావు ప్రత్యర్థి అభ్యర్థి విక్రమ్ రావుపై 33 ఓట్లతో గెలుపొందాడు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కంపెనీ ఆవరణలో ఆదిలాబాద్ కార్మిక శాఖ అధికారులు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కంపెనీలో 266 మంది కార్మిక ఓటర్లు ఉండగా రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. 265 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం పోలీస్ భారీ బందోబస్తు నడుమ కౌంటింగ్ నిర్వహించారు. సత్యపాల్ రావు 33 ఓట్లతో గెలుపొందారు.

**హోరాహోరీలో ఘన విజయం..**

గుర్తింపు సంఘం ఎన్నికలు ఎమ్మెల్యే, మంత్రి నువ్వా నేనా అన్నట్టు ఎన్నికలు జరిగాయి. నెల రోజులుగా జరిగిన ఉత్కంఠకు తెరపడింది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అభ్యర్థిగా సోదరుడు సత్యపాల్ రావు, మంత్రి వివేక్, ఎమ్మెల్యేలు వినోద్, బొజ్జల అభ్యర్థి విక్రమ్ రావు బరిలో నిలిచారు. సత్యపాల్ రావు విజయంతో జై పీఎస్ఆర్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేస్తు సంబరాలు జరుపుకున్నారు. లి మంత్రి ప్రచారంలో పాల్గొన్న తప్పని ఓటమి.. గుర్తింపు సంఘం ఎన్నికల్లో విక్రమ్ రావు తరపున మంత్రి వివేక్ వెంకటస్వామి గేట్ మీటింగ్లో పాల్గొన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీలు సైతం ఇచ్చారు. అయినప్పటికీ కార్మికులు సత్యపాలకు జై కొట్టారు. దీంతో మంత్రి అనుచరుల్లో ఒక్క సారిగా ఆలోచనలో పడ్డారు. మంత్రి ప్రచారంలో పాల్గొన్న తమ అభ్యర్థి ఓటమి పాలు కావడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. సత్యపాల్ రావు గెలుపుతో జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది.

# 104 ఉద్యోగుల వేతనాలు ప్రభుత్వమే చెల్లించాలి




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 29(నినాదం):** 104 ఉద్యోగుల వేతనాలు ప్రభుత్వమే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అనంతరం అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంచిర్యాల జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో 104 ఉద్యోగులు 35 మంది అవుట్సోర్సింగ్ ఏజెన్సి ద్వారా విధులు నిర్వహిస్తున్నారని వీరికి సదరు మహాలక్ష్మి ఏజెన్సి నిర్వహకులు 2025 ఏప్రిల్ నుండి నేటి వరకు వేతనాలు చెల్లించలేదన్నారు. వేతనాలు ప్రతినెల సక్రమంగా రాకపోడంతో కుటుంబ పోషణకు, పిల్లల చదువులకు ఇంటి అద్దెలకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 17 సంవత్సరాలుగా పనులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ని రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లూరి దేవదాస్ సిఐటియు మండల కన్వీనర్, సుధాకర్ సిఐటియు నాయకులు 104 ఉద్యోగులు శ్రీనివాస్ పురుషోత్తం సత్యం రామచందర్ కేశవ్ వెంకటేష్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి ఇంటర్ వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తుల స్వీకరణ

**గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్.డా.గోల్డీ బల్బీర్ కౌర్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 29(నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో స్పాట్ అడ్మిషన్ తీసుకుటున్నట్లు ప్రిన్సిపల్ డా.గోల్డీ బల్బీ ర్ కౌర్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లా డుతూ ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు ఖాళీ గా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు టీ.సి, బోనఫైడ్, కులం, ఆదాయం సర్టిఫికెట్ లతో పాటు ఆధార్ కార్డు తీసుకోని పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9397034734, 9866622545 నెంబర్లు సంప్రదించాలని కోరారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు : ఎంపీ వంశీకృష్ణ



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 29(నినాదం) :** బీప్రజల సంక్షేమానికి ప్రజా పాలన ద్వారా కృషి చేయడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో వరద నీటి పరిస్థితి, మాతా శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వరదల కారణంగా ప్రతి సంవత్సరం మాత శిశు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతిసారి వారి సంక్షేమం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడం బాధాకం మని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి పూర్తి అయిన తర్వాత మాతా శిశు ఆసుపత్రిని తరలించేం దుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నుండి తరలిస్తున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల యాజమా న్యాలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు స్పందిస్తూ అవసరమైన ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ఎయిర్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో అవసరమైన నిధులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ..వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 179 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంలో 30 కోట్ల రూపాయల వరకు పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందని, డిసెంబర్ 31వ తేదీన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రం లో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీ లించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమా లలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ ధ్యాన్ చంద్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**జిల్లా యువజన క్రీడ అధికారి సురేష్.. ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం**




**సుల్తానాబాద్,ఆగస్టు 29 (నినాదం) :** మేజర్ ధ్యాన్ చంద్ ఆశయ సాధనకు కృషి చే యాలి అని జిల్లా యువజన క్రీడ అధికారి సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఖో ఖో కేలో ఇండియా ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డి వైస్ ఓ సురేష్ హాజరై, ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ, హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ ఒక లెజెండరీ ఫీల్డ్ హాకీ క్రీడాకారుడ ని,అందుకే అతన్ని 'హాకీ విజార్డ్' లేదా 'హాకీ మాం త్రికుడు' అని పిలుస్తారని అన్నారు. ఆయన జ యంతి నీ పురస్కరించుకొని భారతదేశంలో జా తీయ క్రీడాదినోత్సవాన్ని జరుపుకుంటారని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, ఖో ఖో కేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,ఇక్బాల్, ప్రణయ్, సీనియర్ పా త్రికేయులు సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29(నినాదం) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.డి. లక్ష్మినరసింహం మాట్లాడుతూ తెలుగు భాషా వికాసానికి కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి సేవలను కొనియాడారు. గ్రాంథిక భాషను వ్యతిరేకించి వ్యావహారిక భాషా ఉద్యమానికి శ్రీకారం చుట్టి తెలుగు భాషను సరళీకరించిన గొప్ప మహనీయుడు గిడుగు రామమూర్తి అన్నారు. ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి సేవలను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్ మాట్లాడుతూ తెలుగు భాష ఎంతో మధురమైన భాష అని తెలుగులో గొప్ప సాహిత్యం ఉందని ప్రశంసించారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహేశ్, సంతోష్, వెంకటేశ్వర్లు, దేవెందర్, అపూర్వ పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్





**సుల్తానాబాద్, ఆగస్ట్ 29(నినాదం):** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని న వరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు ర మేష్ పరిశీలించారు. శుక్రవారంసుల్తానాబాద్ మం డల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద గణపతి నిమ జ్జనానికి ఎటు వంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. వి నాయక విగ్రహాల నిమజ్జన అనంతరం వెళ్లే దారిని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్ , సెక్షన్ఇన్చార్జి రాజు ,సాని టరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, సిబ్బంది శ్రావణ్ కుమా ర్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు వీరగోని సుజాత రమేష్ గౌడ్**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 29(నినాదం):** వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు వీర గోని సుజాత రమేష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గ ర్రెపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక మండ పంలో భక్తి శ్రద్ధలతో వీరగోని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడు తూ, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతా వ రణంలో నవరాత్రి ఉత్సవాలను జరుపు కోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ సుఖశాంతులను అందించాలని విఘ్నేశ్వరుడుని వేడుకున్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షక కిట్లు





**పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన**

**కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్ల పంపిణీలో మంత్రి పొంగులేటి**

**ఖమ్మం ప్రతినిధి/కూసుమంచి, ఆగస్టు 29 (నినాదం):** ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు శుక్రవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్ప డిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు.

పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్..స్వచ్ఛమైన ఇంధనం..

## పర్యావరణ పరిరక్షణ, తక్కువ నిర్వహణ ఖర్చులు..

## దీర్ఘ కాలిక ప్రయోజనం: టీజీ రెడ్కో చైర్మన్ శరత్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 29 ( నినాదం ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌరశక్తి వినియోగాన్ని విస్తృతం చేయాలని కృతనిశ్చయంతో ముందడుగు వేస్తోంది. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్రంలోని భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యుత్‌సరఫరా నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా పలుచర్యలు చేపడుతుందని టీజీ రెడ్‌కో చైర్మన్ ఏ శరత్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టీజీ రెడ్కో చైర్మన్ ఏ. శరత్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, విద్యుత్ శాఖాధికారులు, రెడ్కో అధికారి మనోహర్‌తో సమావే శమయ్యారు. జిల్లాలో జరుగుతున్న సౌర విద్యుత్ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో అమలు జరుగుతున్న ఇందిరా సౌరగిరి జలవికాసం పథకం వివరాలను కలెక్టర్ వివరించారు.

అలాగే కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సౌరవిద్యుత్ ప్లాంట్ పురోగతిని కూడా సమీక్షించారు. రెడ్‌కో చైర్మన్ ఏ శరత్ మాట్లాడుతూ. రాష్ట్రాన్ని సౌరశక్తి వినియోగంలో అగ్రగా మిగా నిలబెట్టడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రభు త్వ కార్యాలయాలన్నింటీ మీదా సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ భవనాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు సౌరశక్తి వినియోగం విస్తరిం చాలనే సంకల్పాన్ని వివరించారు. ప్రారంభ పెట్టుబడి తప్ప మరిన్ని ఖర్చులు లేకుండా సౌరశక్తి దీర్ఘకాలిక లాభాలు అందిస్తుందని, దీనివల్ల శబ్ద కాలుష్యం లేదా వ్యర్థాల సమస్యలు రాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

అలాగే ప్రభుత్వం అందించే సబ్సిడీలు, పన్ను రాయితీలు వంటి ప్రోత్సా హకాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌జిల్లాలో విద్యుత్‌డిమాండ్‌ను తీర్చే విధంగా సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాలపై సౌరఫలకాలు ఏర్పాటు చేసే ప్రణాళి కలు సిద్ధం చేశామని ఆయన చెప్పారు. నీటి పారుద లశాఖ, మిషన్ భగీరథ శాఖకు చెందిన ఖాళీస్థలాలలో కూడా సౌర ప్లాంట్లనుఏర్పాటు చేయాలని సంకల్పించామని, దీనికి అనుగుణంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు వెల్లడించారు. ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన భూవైశాల్యం, నెలవారీ విద్యుత్ వినియోగ వివరాలను మండల స్థాయిలో సేకరించి నివేదికలు సమర్పించనున్నట్లు కూడా తెలియజేశారు.

## యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి

# అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలి

## ప్రపంచంలో యువత సంపద దేశంలోనే ఉన్నది: ఎంపీ ఈటల




**కుత్బుల్లాపూర్, ఆగస్టు29 (నినా దం):** యువత వ్యసనాలకు దూరంగా ఉండి తమ కలలునిజం చేసుకొనుటకు కావలసినవిజ్ఞానాన్ని పొందుతూ, వృధా సమయంలో ఆసక్తి ఉన్న క్రీడలపై నైపుణ్యం సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు.

జాతీయక్రీడా దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు దుండిగల్ ఎంఎల్ఆర్ఐటి (MLRIT) కళాశాలలో, ముఖ్యతిధిగా హాజరై నూతన అత్లెటిక్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులు ప్రారంభించారు.

జాతీయ క్రీడా దినోత్సవం వేడుకల్లో పార్లమెంట్‌సభ్యులు ఈటెల రాజేందర్ ఎంఎల్ఆర్ఐటి చైర్మన్‌మర్రిలక్ష్మా రెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి, బీజేపీ జిల్లాఅధ్యక్షులు డాఎస్ మల్లారెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారీ, ఉపాధ్యక్షురాలు బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు సెన్సా ర్ బోర్డు మెంబెర్‌దాసరిశ్యామ్‌రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి, ఎం జంగారెడ్డి, యశ్వంత్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తురాయి భానుగౌడ్, డి సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, రోజా, కార్యదర్శి రాజ్ కుమార్, కోశాధికారి కొమ్ము ప్రశాంత్, శ్రీధర్‌గౌడ్, విష్ణు పాల్గొన్నారు. క్రీడల ప్రారంభమనంతరం ఎంపి ఈటల మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం అంటే భారత గడ్డ మీద పుట్టిన హాకీ ఒంటి చేత్తో గెలిపిం చిన భారతమాత ముద్దు బిడ్డ విష్వ విజేత ధ్యాన్‌చంద్ జన్మదినం సంద ర్భంగా జాతీయక్రీడాదినోత్సవంజరుపుకుంటున్నాం అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని యువ సంపద కేవలం భారతదేశానికి మాత్రమే ఉన్నదన్నారు. యువత వ్యాసనాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రతి అవకాశాన్ని అంది పుచ్చుకొని అన్ని క్రీడల్లో రానించి దేశానికి గొప్ప పేరు తీసుకొని ావాలని సూచించారు. ప్రస్తుతం దేశానికి ఒక గొప్ప నాయకులు నరేంద్ర మోడీ దేశాన్ని వృద్ధిలో 11వ స్థానం నుండి నాల్గవ స్థానానికి తీసుకువచ్చారని పేర్కొన్నారు.

త్వరలోనే భారతదేశం నాలుగోస్థానం నుండి మొదటిస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువకులు మేకిన్ ఇండియాలో భాగంగా దేశంలో నైపుణ్యంతో నూతన నిర్మాణానికి నాంది పలికి, స్వదేశీ వస్తువులు ప్రోత్సహించాలని వివరించారు.



## సిఎస్‌కు ఉద్యోగుల (జేఏసీ) శుభాకాంక్షలు



**హైదరాబాద్, ఆగస్టు 29(నినాదం ):** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు సర్వీసును 7 నెలలు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సీఎస్‌ని ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరి యట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ తదితరులు ముఖ్య కార్యదర్శిని కలిసి అభినందనలు తెలియజేశారు. అధికార వ్యవస్థకు మార్గనిర్దేశకులుగా వ్యవహరిస్తూ, పాలనాపరమైన నైపుణ్యంతో రాష్ట్ర అభివృద్ధికి సీఎస్ రామకృష్ణారావు చేస్తున్న సేవలను వారు కొనియాడారు. పదవీకాలం పొడిగింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆటల పోటీలను ప్రారంభించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, ఆగస్టు 29 (నినాదం ):** ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సనందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా కలెక్టరేట్ లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రారంభించారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి జెండా ఊపి క్రీడలను ప్రా రంభించారు. . కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి తాడుతో టగ్గాఫర్ క్రీడల్లో స్వయంగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. తదనంతరం వంద మీటర్ల రన్నింగ్, క్యారమ్స్ చెస్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీల్లో ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డివైఎస్ఓ సత్తార్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డి డబ్ల్యూఓ కృష్ణవేణి, వ్యవసాయ అధికారి రాజారత్నం, ఆకార అధికారి నాగార్జున, ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, డి బిసిడబ్ల్యూఓ మాధవ రెడ్డి, హౌసింగ్ ఇంచార్జ్ పీడి మొక్రం బాబా, హెచ్ సెక్షన్ సూపరింటెం డెంట్ నెమత్ అలీ తో పాటు టీజీవో, టీఎన్జీవో, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## డ్యూడ్ మూవీ నుంచి

# సాంగ్ విడుదల

NINADAM CINEMA



'లవ్‌టు-డే'తో తెలుగు ప్రేక్షకులనూ ఆకట్టుకున్న తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తున్న కొత్త చిత్రం 'డ్యూడ్'. టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండడం విశేషం. మమితా బైజు హీరోయిన్. కీర్తిస్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. దీపావళికి సినిమాని విడుదల చేయనున్నారు. ప్రచారంలో భాగంగా తొలి పాటను రిలీజ్ చేశారు. సానపాటి భరద్వాజ్ పాత్రుడు సాహిత్యం అందించారు. స్వీయ సంగీత దర్శకత్వంలో సాయి అభ్యంకర్ పాడారు.

# అభిమాని పట్ల చిరు ఆప్యాయత

## ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ



మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.

రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు- తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయబద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా, తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది.

ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు - నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని



వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు-, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు- సమాచారం.



## శివాజీ మూవీలో అందుకే

# విలన్‌గా నటించలేదు: సత్యరాజ్



తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం శివాజీ. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రానికి శంకర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విలన్‌గా సుమన్ నటించాడు. అయితే ఈ సినిమాలో విలన్ పాత్రకి మొదటగా సత్యరాజ్‌ని అనుకున్న విషయం తెలిసిందే. కానీ అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ నుంచి సత్య రాజ్ తప్పుకున్నాడు. దీంతో మీడియాలో రజనీకి, సత్య రాజ్‌కి గొడవ అయ్యిందని అందుకే ఈ సినిమా చేయడానికి సత్య రాజ్ ఒప్పుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే దాదాపు 18 ఏండ్ల తర్వాత ఈ వివాదంపై తాజాగా స్పందిం చాడు నటుడు సత్యరాజ్. తాను శివాజీ సినిమా ఎందుకు చేయలేదు అనే కారణాన్ని వెల్లడించాడు. శివాజీ సినిమా నేను ఒప్పుకోకపోవడానికి బలమైన కారణముంది. నా కెరీర్ అప్పుడప్పుడే మొదలైంది. అప్పుడే హీరోగా నటించడం గుర్తింపు రావడం జరుగుతుంది. ఆ సమయంలో శంకర్ నా దగ్గరికి వచ్చి విలన్ రోల్ ఆఫర్ చేశాడు. నేను అప్పుడు విలన్‌గా అంగీకరించి ఉంటే తర్వాత నాకు అన్ని విలన్ పాత్రలే దొరికేవి. అందుకే శంకర్ ఇచ్చిన ఆఫర్‌ని రిజెక్ట్ చేశాను. అయితే నేను రిజెక్ట్ చేసిన అనంతరం మీడియాలో చాలా రూమర్లు వచ్చాయి. కానీ అవేవి నిజం కాదు. అంటూ సత్యరాజ్ చెప్పుకొచ్చాడు. దాదాపు 38 ఏళ్ల తర్వాత రజనీ, సత్యరాజ్ కలిసి 'కూలీ' సినిమాలో నటించారు. ఈ సినిమాకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. ఇటీవలే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది.

## జాన్వీ మూవీ సన్నీసంస్కార్ కీ తులసి కుమారి

జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ జంటగా నటిస్తున్న చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'. జాన్వీ లేటెస్ట్ చిత్రమిది. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో శశాంక్ ఖైతాన్ తెరకెక్కిస్తున్నారు. దసర కానుకగా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది.

# అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.

# నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల



టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. 66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఈ ఫీల్డ్‌లో కొత్తగా ట్రై చేయాలంటే నేనే' అంటూ నాగార్జున డైలాగ్ ఆకట్టుకుంటోంది. నాగ్ బర్త్ డే సందర్భంగా అయనకు సినీ రాజకీయ ప్రముఖులు,అభిమానులు విషెస్ తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787